



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త




epaper.vaartha.com WWW.VAARTHA.COM రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

6-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 35 పేజీలు: 12 వెల: 6.50



ఒకవైపు వరద జలాలను ఒడిసి పట్టి, ఫ్లోరైడ్ ప్రభావిత, మెట్ట ప్రాంతాలకు త్రాగు, సాగునీరు అందించి సస్యశ్యామలం చేసే సంకల్పంతో వెలిగొండ ప్రాజెక్టు మొదటి టన్నెల్‌ను నవంబర్ 2021లో, రెండో టన్నెల్‌ను జనవరి 2024లో పూర్తి చేసి నేడు జంట టన్నెళ్ల ప్రారంభోత్సవం.. మరోవైపు అన్నదాతలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందిస్తూ రైతన్నలకు అన్నివేళలా అండగా నిలబడుతున్న మన ప్రభుత్వం..

## రైతన్నలకు ఇన్‌పుట్ సబ్సిడీ..



ఏ సీజన్లో జరిగిన పంట నష్టానికి ఆ సీజన్ ముగిసేలోగానే పరిహారం అందిస్తామన్న మాట మరోసారి నిలబెట్టుకుంటూ..

2023లో వర్షాభావం (కరువు), డిసెంబర్, 2023లో మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో సంభవించిన అధిక వర్షాల వల్ల నష్టపోయిన **11,59,126** మంది వ్యవసాయ, ఉద్యానవన రైతన్నలకు రూ.**1,294.58** కోట్ల ఇన్‌పుట్ సబ్సిడీని నేడు తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో బటన్ నొక్కి నేరుగా వారి ఖాతాల్లో జమ చేయనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..

నేడు జమ చేస్తున్న రూ. **1,294.58** కోట్లతో కలిపి ఈ 57 నెలల్లో వర్షాభావం (కరువు), తుఫాను, వరదలు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల పంటలు నష్టపోయిన **34.41** లక్షల మంది రైతన్నలకు అందించిన మొత్తం ఇన్‌పుట్ సబ్సిడీ అక్షరాల రూ. **3,262** కోట్లు..

### విపత్తుల వల్ల నష్టపోయిన రైతన్నలకు ఈ 57 నెలల్లో అందించిన ఇన్‌పుట్ సబ్సిడీ...

| పంట నష్ట కాలం | పరిహారం అందించిన తేది | రైతుల సంఖ్య | ఇన్‌పుట్ సబ్సిడీ (రూ. కోట్లలో) |
|---|---|---|---|
| 2019-20 (భారీ వర్షాలు) | 26 ఏప్రిల్, 2020 | 1.57 లక్షలు | 123.70 |
| ఏప్రిల్ - సెప్టెంబర్, 2020 (భారీ వర్షాలు) | 27 అక్టోబర్, 2020 | 1.74 లక్షలు | 146.24 |
| అక్టోబర్, 2020 (భారీ వర్షాలు) | 17 నవంబర్, 2020 | 1.97 లక్షలు | 132.63 |
| నవంబర్, 2020 (నివర్ తుఫాన్) | 29 డిసెంబర్, 2020 | 8.34 లక్షలు | 646.00 |
| సెప్టెంబర్, 2021 (గులాబ్ తుఫాన్) | 16 నవంబర్, 2021 | 0.35 లక్షలు | 22.10 |
| నవంబర్, 2021 (భారీ వర్షాలు) | 15 ఫిబ్రవరి, 2022 | 5.97 లక్షలు | 542.13 |
| 2018 లో తిత్లీ తుఫాన్ వల్ల నష్టపోయిన ఉద్యానవన పంటలకు అదనపు పరిహారం | 22 జూన్, 2022 | 0.91 లక్షలు | 182.62 |
| ఖరీఫ్, 2022 (భారీ వర్షాలు) | 28 నవంబర్, 2022 | 0.46 లక్షలు | 39.40 |
| డిసెంబర్, 2022 (మాండోస్ తుఫాన్) | 28 ఫిబ్రవరి, 2023 | 0.91 లక్షలు | 76.99 |
| మార్చి-మే, 2023 (అకాల వర్షాలు) | 01 జూన్, 2023 | 0.48 లక్షలు | 44.19 |
| ఖరీఫ్, 2023 (హార్టీ కల్చర్) | 09 సెప్టెంబర్, 2023 | 0.11 లక్షలు | 11.02 |
| ఖరీఫ్ 2023లో వర్షాభావం (కరువు), డిసెంబర్, 2023లో మిచాంగ్ తుఫాన్ | 06 మార్చి, 2024 | 11.59 లక్షలు | 1,294.58 |
| మొత్తం సాయం | | 34.41 లక్షలు | 3,261.60 |

ప్రకృతి విపత్తుల వల్ల నష్టపోయిన రైతన్నలకు సత్వర ఉపశమనం కల్పిస్తూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఏ సీజన్ లో జరిగిన పంట నష్టానికి అదే సీజన్ ముగిసేలోగానే నష్ట పరిహారం పంపిణీ..

వ్యవసాయ సంబంధిత సలహాలు, సూచనలు, ఫిర్యాదులకై టోల్ ఫ్రీ నంబర్ **155251** ను సంప్రదించండి

## పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు..

ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లోని ఫ్లోరైడ్ ప్రభావిత, మెట్ట ప్రాంతాలైన 30 మండలాల్లో **15.25** లక్షల జనాభాకు త్రాగు నీరు, **4.47** లక్షల ఎకరాలకు సాగు నీరు అందించే పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు రెండు టన్నెళ్లను పూర్తి చేసి నేడు ప్రకాశం జిల్లా దోర్నాల మండలం ఎగువ చెర్లోపల్లిలో ప్రారంభించనున్న గౌరవ ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి..



### ప్రాజెక్టు విశిష్టతలు..

- ప్రాజెక్టు అంచనా వ్యయం : రూ. 10,010.54 కోట్లు..
- నీటి లభ్యత : శ్రీశైలం రిజర్వాయర్ కు ఎగువన 841 మీటర్ల నీటిమట్టం (సిల్ లెవెల్) నుండి కొల్లం వాగు ద్వారా కృష్ణా జలాల తరలింపు..
- సాగు నీరు : 4,47,300 ఎకరాలు
- త్రాగు నీరు : 15.25 లక్షల మందికి..
- లబ్ధి పొందే జిల్లాలు : ప్రకాశం, వైఎస్సార్, SPS నెల్లూరు జిల్లాల్లోని 30 మండలాలు
- మొదటి దశ (కెనాల్ డిస్ట్రిబ్యూటరీ): ప్రకాశం జిల్లా పరిధిలో 1,19,000 ఎకరాలకు సాగు నీరు, 4 లక్షల మందికి త్రాగు నీరు..
- రెండవ దశ (కెనాల్ డిస్ట్రిబ్యూటరీ) : ప్రకాశం, SPS నెల్లూరు, వైఎస్సార్ జిల్లాల్లో 3,28,300 ఎకరాలకు సాగు నీరు, 11.25 లక్షల మందికి త్రాగు నీరు..
- నల్లమల సాగర్ రిజర్వాయర్ సామర్థ్యం : 53.85 టీఎంసీలు

### టన్నెల్స్ పనుల పురోగతి (కి.మీలలో)

| పనులు | 2004-2014 | 2014-2019 | 2019-2024 | మొత్తం |
|---|---|---|---|---|
| టన్నెల్ -1 | 11.586 | 4.331 | 2.883 | 18.800 |
| టన్నెల్ -2 | 8.747 | 2.355 | 7.685 | 18.787 |
| | 20.333 | 6.686 | 10.568 | 37.587 |

### వెలిగొండ ప్రాజెక్టు పూర్తి కావడంతో లబ్ధి పొందే అనుబంధ పథకాలు..

- రూ. 33.82 కోట్లతో నిర్మించనున్న వెలగలపాయ ఎత్తిపోతల పథకం ద్వారా అర్ధవీడు మండలంలోని 9 గ్రామాల్లో 4,500 ఎకరాలకు సాగు నీరు...
- పాపినేనిపల్లి వద్ద రూ.17.34 కోట్లతో నిర్మించనున్న ఎత్తిపోతల పథకం ద్వారా అర్ధవీడు మండలంలోని 7 గ్రామాల్లో 8,500 ఎకరాలకు సాగు నీరు..
- రాళ్లపాడు రిజర్వాయర్ క్రింద 16,000 ఎకరాల ఆయకట్టును స్థిరీకరించేందుకు వెలిగొండ ప్రాజెక్టు తూర్పు ప్రధాన కాలువ ద్వారా 1.6 టీఎంసీల సాగు నీరు..
- పశ్చిమ ప్రకాశంలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో 1,657 గ్రామాలకు వాటర్ గ్రిడ్ పథకం ద్వారా నల్లమల సాగర్ రిజర్వాయర్ నుండి 2.25 టీఎంసీల త్రాగు నీరు..
- ప్రకాశం జిల్లా దొనకొండ వద్ద 24,358 ఎకరాల విస్తీర్ణంలో ఏపీఐఐసి నిర్మించనున్న మెగా ఇండస్ట్రియల్ హబ్ కు నల్లమల సాగర్ రిజర్వాయర్ నుండి 2.58 టీఎంసీల నీటి సరఫరా..
- ప్రకాశం జిల్లా పామూరు, పెద్దచెర్లోపల్లి మండలాల పరిధిలో 14 వేల ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న నేషనల్ ఇన్వెస్ట్ మెంట్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ జోన్ (NIMZ) కు వెలిగొండ ప్రాజెక్టు తూర్పు ప్రధాన కాలువ ద్వారా 1.27 టీఎంసీల నీటి సరఫరా..

వెలిగొండ జంట టన్నెళ్లు పూర్తయిన నేపథ్యంలో ఆర్ అండ్ ఆర్ ను కూడా త్వరలో పూర్తి చేసి ఇక వచ్చే సీజన్ లో నల్లమల సాగర్‌లో నీళ్లు నింపడం జరుగుతుంది..

దివంగత ముఖ్యమంత్రి శ్రీ.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం 2004 లో ప్రారంభించిన ఈ వెలిగొండ ప్రాజెక్టు, నల్లమల సాగర్‌తో సహా జంట టన్నెళ్ల పనులను జగనన్న ప్రభుత్వం పూర్తి చేయడం గమనార్హం..

శ్రీ. కాకాణి గోవర్ధన్ రెడ్డి, వ్యవసాయ, సహకార, మార్కెటింగ్ & ఫుడ్ ప్రాసెసింగ్ శాఖామాత్యులు

శ్రీ. అంబటి రాంబాబు, జలవనరుల శాఖామాత్యులు

గమనిక: రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ. వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు జంట టన్నెళ్లను ప్రకాశం జిల్లా ఎగువ చెర్లోపల్లి వద్ద 6 మార్చి, 2024న ఉదయం 10 గం.లకు ప్రారంభిస్తారు. అనంతరం తాడేపల్లి సీఎం క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం 3 గం.లకు ఇన్‌పుట్ సబ్సిడీని బటన్ నొక్కి రైతన్నల ఖాతాల్లో నేరుగా జమ చేస్తారు. ఈ కార్యక్రమాలను అన్ని ప్రముఖ న్యూస్ ఛానళ్లలో లైవ్ లో వీక్షించవచ్చు..

జారీ చేసినవారు: కమిషనర్, సమాచార, పౌర సంబంధాల శాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



మంగళవారం విశాఖలో ఏరియల్ సర్వే నిర్వహిస్తున్న సిఎం జగన్

# మళ్లీ సిఎంగా ప్రమాణం విశాఖలోనే..

>> అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం చేశారు. విజన్ విశాఖ సదస్సుకు సుమారు రెండు వేల మంది పైగా పారిశ్రామిక వేత్తలు పాల్గొన్నారు. అనంతరం పారిశ్రామిక వేత్తలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్రం లో పెట్టుబడులు పెట్టడానికి గల అవకాశాలు వివరించారు. ఈ సందర్భంగా ఆయన విజన్ విశాఖ బుక్‌లెట్‌ను ఆవిష్కరించారు. ఈ వీడియోలో సీఎం జగన్ అంతరంగాన్ని ప్రతిఫలింపజేసింది. విశాఖ నగరంలో అయిదేళ్లలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు, నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టులను పొందుపరిచారు. ఇన్ఫోసిస్, ఆదాని డేటా సెంటర్ పెట్టుబడులు , జాతీయ రహదార్లు, విశాఖ పోర్టు కనెక్టివిటీ వివరించారు. పూర్తిస్థాయి రాజధానిగా వచ్చిన తర్వాత వాహనాల రాకపోకలు ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయడానికి ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, మెట్రో రైలు ప్రాజెక్టు వంటివి పొందుపరిచారు. ఎగ్జిక్యూటివ్ క్యాపిటల్‌గా మారిన తర్వాత విశాఖలో నిర్మించబోయే ప్రభుత్వ భవనాలు, డిజైన్లు ఈ బుక్‌లెట్‌లో ఉన్నాయి. రాష్ట్ర స్థాయి సచివాలయం డిజైన్ ఎలా ఉండనున్నదో వివ రించారు. దీపపు వెలుగు ఆకారంలో సచివా లయం నమూనాను డిజైన్ చేశారు. ఈ కార్య క్రమంలో ఉప ముఖ్యమంత్రి [illegible] పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నెం. 11/TO/2023-2024, తేది:29.02.2024
పెద్దాపురం R&B డివిజన్‌లో రూ. 39.85 లక్షల వ్యయంతో 7 పనుల కొరకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్ ఫారం క్రింద ఆన్‌లైన్ టెండర్లు కోరబడుతున్నవి . టెండర్ల స్వీకరణకు చివరి తేది.11.03.2024 సా॥ 4.00గం॥ వరకు. తదుపరి వివరాలు ఇ-మార్కెట్ ప్లేస్ www.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. ఫోన్ నం. 9440818526.
సం/-ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు,(R&B) డివిజన్,పెద్దాపురం.
DIPR.No.13351 /CL/Advt/1/1/2022-23 తేది:05.03.2024

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ ఇంజనీరింగ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.202/డి.బి/2023-24. తేది:02.03.2024
పి.ఆర్.ఐ డివిజన్,రాజమహేంద్రవరం పరిధిలో 1 పని చేయుట,అంచనా విలువ: రూ.10.00 లక్షలకు పార్ట్ టెండర్లు కోరబడుచున్నవి. డాక్యుమెంట్లు తేది. 08.03.2024 సా.4.30గం. నుండి ఇ-మార్కెట్ ప్లేస్ http://tender.apeprocurement.gov.in లో చూడవచ్చును. ఫోన్: 0883-2442331
సం/-.కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్,రాజమహేంద్రవరం .
DIPR.No.13356 /CL/Advt/1/1/2022-23 తేది:05.03.2024

శ్రీ రాణీ భావి గంగమ్మ దేవాలయం
రేకులకుంట (గ్రా), బి.మఠం (మం), కడప జిల్లా.
e-Procurement Tender
NIT NO. P/COE/34/2024, Dt: 17.01.2024
దేవాలయ పున: నిర్మాణము కొరకు e-Procurement ద్వారా టెండర్లు కోరడమైనది. వివరములకు https://tender.apeprocurement.gov.in వెబ్‌సైట్‌ను చూడగలరు.
ఇట్లు : ధర్మకర్త

# దేశం మరింత పురోభివృద్ధి

>> మహిళా సాధికారత, శిశుసంక్షేమం, దివ్యాంగుల సంక్షేమానికి రాస్ పెద్దపీట వేస్తూ వచ్చిందన్నారు. సంక్షేమకార్యక్రమాలు, అభివృద్ధి పథకాల్లో ప్రత్యేకించి మహిళలు వ్యవసాయ సంఘాల్ని భాగస్వాముల్ని చేస్తూ సామరస్యాన్ని పెంపొం దించేందుకు రాస్ కృషి ఎనలేనిదన్నారు. భారతదేశ అభివృద్ధికి ఆటంకంగా నిలుస్తున్న పేదరికం, నిరక్షరాస్యత, సామాజిక వివక్ష, లింగ వివక్ష లాంటి అనేక సమస్యలకు పరిష్కారం అందించేందుకు రాస్ అమలుచేసిన సేవలను ఆయన ప్రశంసించారు. అంతేగాక గుత్తాముని రత్నంనాయుడు రాస్‌ను అంతర్జాతీయ స్థాయికి తీసుకువచ్చారన్నారు. ఆయన లేనిలోటును ఎస్. వెంకటరత్నం అం దిపుచ్చుకుని, సేవా మార్గంలో రాస్‌ను మరింత అభివృద్ధివైపు నడిపిస్తున్నా రన్నారు. ప్రత్యేకించి మహిళా సాధికారత కోసం రాస్ చేస్తున్న సేవలను అభినందించి ,ప్రజాస్వామ్యంలో అన్ని వర్గాల సాధికారత చాలా అవసరమన్నారు. జనాభాలో సగంమంది మహిళలేనన్న వెంకయ్య నాయుడు మహిళా సాధికారత సాధ్యంకావాలంటే సాంఘిక,ఆర్థిక అధికారాల పంపిణీ జరగాలన్నారు. సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం అత్యంత అవసరమని ఆయన పేర్కొన్నారు. ప్రపంచ జిడిపిలో మహిళల వాటా 37శాతం కాగా, మహిళలకు గౌరవాన్ని అందించే బారత్‌లాంటి దేశాల్లో 18 శాతం మాత్రమే ఉండటం పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

గ్రామాల్లో మహిళలు 50శాతం పైగా నిరక్షరాస్యతలోనే ఉన్నారన్నారు. మహి ళకు అన్ని రకాల సమాన హక్కులు రావాల న్నారు. స్వేచ్ఛ, స్వతంత్రం తోబాటు ఆర్థిక సుసంపద కూడా మహిళలకు ముఖ్యమన్నారు. అంతకుముందు అంతర్జాతీయ మహిళదినోత్సవం పురస్కరించుకుని రాస్ సమావేశంలో మహిళల స్వయం ఉపాధికోసం రుణాలను అందించారు. కార్యక్రమంలో రాస్ కార్యదర్శి వెంకట రత్నం,పిడి నాగరాజు,రాస్ సంస్థ అధికారులు, ఉద్యోగులు,మహిళా సంఘాలు పాల్గొన్నారు.

# శాసించే స్థాయికి బిసిలు మున్ముందుకు

>> **హామీలు ఏమయ్యాయి?** సిఎం జగన్‌రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్నపుడు ఏలూరులో బీసీ గర్జన పేరుతో సభ నిర్వహించి చాలా హామీలిచ్చారని, బీసీల సంక్షేమానికి ఏటా రూ.15వేల కోట్లు చొప్పున ఐదేళ్లలో రూ.75వేల కోట్లు కేటాయిస్తామని చెప్పారన్నారు. దాన్ని నెరవేర్చలేకపోయారనానరు. ఆర్భాటంగా 56 బీసీ కార్పొరేషన్లు ఏర్పాటు చేశారని, అవి వైకాపా నేతల రాజకీయ పునరావాసానికి పరిమితమయ్యాయని అన్నారు. లక్ష్యసాధనలో ఒక్క అడుగుకూడ ముందుకు వేయలేదన్నారు. బిసి కమిషన్ ఏర్పాటు చేస్తామని చెప్పారని దాని ఊసేలేదన్నారు.

**బీసీలు ఆర్థిక పరిపుష్టి సాధించేలా చేస్తాం:** రామ్ మనోహర్ లోహియా సిద్ధాంతాలకు ఆకర్షితుడైన వాడిగా చెబుతున్నానని, బీసీలకు సమగ్రాభివృద్ధి, సాధికారత అవసరం అని అన్నారు దేవాలయాల ఆచార వ్యవహారాల్లోనూ కులవృత్తులు చేసే వారిని అనుసంధానం చేస్తామని, వడ్డెర కులస్థులకు క్వారీల్లో హక్కులు కల్పిస్తామన్నారు.. ప్రతి కిలోమీటరుకు జెట్టీలు నిర్మించి మత్స్యకారుల వలసలు నిరోధిస్తామన్నారు. మత్స్యకార పిల్లలకు ప్రత్యేక ఆశ్రమ పాఠశాలలు నిర్మిస్తామన్నారు.. మత్స్యకారులను ఆర్థికంగా దెబ్బకొట్టాలని వైకాపా తీసుకొచ్చిన జీఓ 217ను చించేస్తామన్నారు.. బీసీల యువత కుల వృత్తులపై ఆధారపడి బతికే పరిస్థితి లేనందున, వారికి ప్రత్యామ్నాయంగా ఉపాధి అకాశాలు కల్పించే దిశగా ప్రణాళికలు రూపొందిస్తున్నామని పవన్ తెలిపారు.

# ఎండలు మండుతున్నాయ్

**విజయవాడ.మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో మార్చి ఆరంభంలోనే ఎండలు మండుతున్నాయి.ఉక్కపోత అధికంగా ఉంది.ఉదయం నుంచే ఎండ తీవ్రత అధికంగా ఉంటుంది.ఎండ,ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు.జనం వీధుల్లోకి రావడానికి భయపడుతున్నారు.ప్రధానంగా వృద్దులు,పాఠశాలల విద్యార్థులు,తోపుడు బండి తదితర చిన్న వ్యాపారులు,ఇతరులు ఎండలు తీవ్రతతో ఇబ్బంది పడుతున్నారు. నిజానికి గత నెలాంతం నుంచే ఎండలు తీవ్రత ఎక్కువగానే ఉన్నా,రాత్రి సమయంలో కొంత శీతల వాతావరణం ఉండటం జనం తట్టుకున్నారు.సాదారణంగా మార్చి మూడవ వారంలో(మార్చి21వతేది) నుంచి ఎండ తీవ్రత ఆరంభమవుతుంది.అటువంటిది ఈ ఏడాది ఎండలు మార్చినెల ముందు నుంచే తమ ప్రభావం చూపిస్తున్నాయి.ఎండ తీవ్రత ఈ ఏడాది ఇదే రీతిలో మే నెలాఖరు వరకు కొనసాగే అవకాశం ఉంటుందంటున్నారు.దాదాపు 8 ఏళ్ళ కితం మార్చి రెండవ వారంలో రికార్డు స్థాయిలో రాష్ట్రంలో ఎండ తీవ్రత సగటున 40 డిగ్రీలు నమోదైంది.అదే ఏడాది మార్చి మూడ వారం నాటికి 44 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది.వాతావరణ శాఖ అధికారులు ఈ విషయాన్ని గుర్తు చేస్తూ ఈ ఏడాది మార్చి మొదటి వారంలోనే సగటున ఉష్ణోగ్రత 33డిగ్రీలు ఉందని,ఒక్కటి రెండు చోట్ల 36 డిగ్రీలు వరకు ఉందంటున్నారు. మంగళవారమైతే రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో సగటున 33 నుంచి 24 డిగ్రీల వరకు పగటి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి,ఈ పరిస్థితుల్లో ఇంటర్ తదితర పరీక్షల విద్యార్థులు ఉక్కపోతకు, ఎండవేడిమికి ఇబ్బంది పడ్డారు.2016లో మాదిరిగానే ఈ నెల్లోను మార్చి రెండవ వారం నాటికి సగటు సాధారణ ఉష్ణోగ్రత స్థాయిని దాటి 40 డిగ్రీలకు పైగా నమోదయ్యే అవకాశం ఉందంటున్నారు.ఈ తీవ్రమైన ఎండలకు ఎండలకు ఎల్:నినొ కారణమని భారత వాతావరణ శాఖ చెబుతుంది.



మంగళవారం నాగార్జున యూనివర్శిటీలో జరిగిన జయహో బిసి సభలో డిక్లరేషన్ విడుదల చేస్తున్న నేతలు

# బిసిల రుణం తీర్చుకునేందుకే 'డిక్లరేషన్'

>>తున్నామని అన్నారు.. పింఛన్ విధానాన్ని రూ.35తో ఎన్టీఆర్ పెంచారని, దాన్ని రూ.70కి నేను పెంచానని అన్నారు..తర్వాత రూ.200 ఉన్న పెన్షన్‌ను రూ.2వేలకు పెంచింది టిడిపియే అని అన్నారు.. ఇపుడు రూ.4వేలు ఉన్న పెన్షన్‌ను రూ.4వేలకు పెంచుతామని చెప్పారు.. సంక్షేమ కార్యక్రమాలు ఇస్తూనే సంపద సృష్టించే మార్గాన్ని చూపించాలన్న ఉద్దేశ్యంతో సబ్‌ప్లాన్ ద్వారా రూ.1.50 కోట్లు ఐదేళ్లలో ఖర్చుచేసే బాధ్యత మాది అని అన్నారు. దొంగ లెక్కలు చూపించి నిధులను దారిమళ్లించి బిసిలకు అన్యాయం చేసిన పార్టీ వైకాపా అన్నారు.. స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు 25శాతం నుంచి 34శాతానికి పెంచామని, కానీ జగన్‌రెడ్డి 34శాతాన్ని 24శాతానికి తగ్గించటంతో 16,500 పదువులు బీసీలు కోల్పోయారన్నారు. నాయకత్వం అనేది రాత్రికి రాత్రే రాదని, అనునిద్యతం కష్టపడితే తప్ప సాధ్యం కాదన్నారు. ఆర్థికంగా , సామాజికంగా రాజకీయంగా వెనుకబడి ఉండటం వల్ల పేదరికంలోనే మగ్గుతున్నారని అన్నారు. .అందువల్ల రాజకీయాలో వెనుకబడిన వర్గాలు రిజర్వేషన్లు పెట్టి నాయకులను తయారుచేసినపార్టీ టిడిపి అన్నారు. చట్ట సభలో వెనుకబడిన వర్గాలకు 33శాతం రిజర్వేషన్లు పెట్టేంతవరకు మీ తరపున మేం పోరాడతామని అన్నారు.. ఎవరికైనా రాజకీయంగా ప్రాముఖ్యత ఇవ్వలేకపోతే, స్థానాని కేటాయించకపోతే నామినేటెడ్ పోస్టుల్లో పెట్టే బాధ్యత మాది అనిఅన్నారు. ఇద్దరు పిల్లలు కంటే ఎక్కువ ఉటే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీచేయటానికి ఇంతకుముందు అర్హత లేదని, ఎంతమంది పిల్లలున్నా ఎన్నికల్లో పోటీచేసేందుకు అవకాశం కల్పిస్తామన్నారు. పాత చట్టాన్ని రద్దుచేస్తామని చంద్రబాబు హామీనిచ్చారు.

**చట్టబద్ధంగా కులగణన:** బీసీల రక్షణ కోసం ప్రత్యేకమైన చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని, ఈ ప్రభుత్వం 300 మందిని పొట్టన బెట్టుకుందన్నారు.. వేల మందిపై అక్రమ కేసులు పెట్టారన్నారు.. ఇది రాజకీయంగా ఎదుగుతున్న బిసిలను అణచివేసే ధోరణి అని అన్నారు.. అందుకే ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు.

**బీమా ద్వారా రూ.10లక్షల పరిహారం:** గతంలో అమలు చేసిన విద్యా పథకాలన్నింటినీ పునరుద్ధరిస్తామని చంద్రబాబు తెలిపారు.. అన్ని రెసిడెన్షియల్ స్కూల్‌ను జూనియర్ కాలేజీలుగా అప్‌గ్రేడ్ చేస్తామన్నారు.. షరతులు లేకుండా విదేశీ విద్యను ప్రపంచంలో ఎక్కడ చదువుకోవాలన్నా అవకాశం కల్పిస్తామన్నారు.. పీజీ విద్యార్థులకు కూడఫీజు రీయింబర్స్‌మెంట్ పునరుద్ధరిస్తామని తెలిపారు. స్టడీ సర్కిల్,విద్యోన్నత పథకాలను తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు. చ ంద్రన్న బీమా కిందమట్టి ఖర్చులకే కాకుండా గతంలో రూ.5లక్షలు మీఇంటికి పంపించే వాళ్లమని, ఈసారి నుంచి ఎవరు చనిపోయినా రూ.10లక్షలు ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. పెళ్లికానుకను పున: ప్రారంభిస్తామని తెలిపారు.. ఘనంగా పెళ్లి చేసేందుకు రూ.1లక్ష అందిస్తామని, లంచం తీసుకుని కులధృవీకరణ ఇచ్చే విధానాన్ని రద్దుచేసి ఎలాంటి ఇబ్బందులు లేకుండా శాశ్వత కుల ధృవీకరణ ఇచ్చే వ్యవస్థకు శ్రీకారంచుడతామన్నారు. పెండింగ్‌లో ఉన్న బిసి భవనాలు, కమ్యూనిటీ భవనాలు మొదటి సంవత్సరంలోనే పూర్తిచేసే బాధ్యత తెలుగుదేశం-జనసేన పార్టీదే అన్నారు.10సూత్రాలతో వెనుకబడిన వర్గాల వారి కోసం బీసీ డిక్లరేషన్‌ను తీసుకువచ్చామని, మీదశా,దిశా మార్చటానికి ఇదొక అవకాశం అన్నారు. 40ఏళ్లుగా నన్ను ఆదరించారని, మీ రుణం తీర్చుకోవటానికి జయహో బీసీ కింద బీసీ డిక్లరేసన్‌ను ప్రకటించామని చంద్రబాబు తెలిపారు. బీసీలంటే నీ పల్లకి మోసే బోయీలనుకున్నావా? జగన్ అని ప్రశ్నించారు బీసీలు బ్యాక్‌వర్డ్ క్లాస్ కాదని, బ్యాక్ బోన్ సొసైటీ అని నిరూపించటానికి ఈ జయహో బీసీ పెట్టామన్నారు. తాను , పవన్ కళ్యాణ్ సమాజం కోసం కలిశామని, నాకు సిఎం పదవి కావాలని ఈ కలయిక పెట్టుకోలేదని అన్నారు.. అధికారం కోసం పవన్ కలవలేదన్నారు.. ఎపి హితం కోసం. రాష్ట్రాన్ని బాగుచేయటం కోసం కలిశామన్నారు.. భావితరాల భవిష్యత్ కోసం పోరాడేందుకు మేం ధర్మపోరాటం చేస్తున్నామని చంద్రబాబు అన్నారు. వైకాపా ఓటమి తప్పదని, ఇంకో రెండు మూడు మీటింగులు జరిగితే వైకాపా అడ్రస్ గల్లంతు అవుతుందని, ఆపార్టీకి డిపాజిట్లు కూడా రావని అన్నారు.

**మంగళగిరి వాసులకు ఈ హామీలిస్తున్నాం:** మంగళగిరిలో ఉండే ప్రతిఒక్కరికీ పూర్తి హక్కులు కల్పిస్తూ ఇంటి పట్టాలు అందిస్తామన్నారు.. పేదలకు 20వేల టిడ్కో ఇల్లు నిర్మిస్తామని, మంగళగిరి చేనేతకు ప్రపంచస్థాయి గుర్తింపు వచ్చేలా ఆదాయం పెంచే కార ్యక్రమాన్ని లోకేష్ చేశారని, టాటా సంస్థ భాగస్వామ్యంతో వీవర్స్ శాల పెట్టి ఆదాయం రెట్టింపు చేశారన్నారు. స్వర్ణకారులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామన్నారు. తాడేపల్లి పరిధిలో యూ-1 ఎత్తేస్తామన్నారు.. తద్వారా మీ భూములు మీరు యథేచ్ఛగా అమ్ముకోవచ్చని అన్నారు.. రాష్ట్ర ప్రజల భవిష్యత్ కోసం పవన్ నేను పోరాడుతున్నామని, సూపర్6 కింద అన్నివర్గాలను ఆదుకుంటామని అన్నారు.

# "నాకు ఒక కల ఉంది" పేరిట సీఎం జగన్ సరికొత్త నినాదం

## విస్తృతంగా జనంలోకి తీసుకుని వెళ్తున్న పార్టీ క్యాడర్

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో వచ్చే ఎన్నికల్లో గెలిచి తీరుతామనే దీమాతో అధికార వైకాంగ్రెస్ పార్టీ వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది.ఎక్కడిక్కడ జనాన్ని ఆకట్టుకునే దిశలో నూతన నినాదాలతో ప్రజల మధ్యకు వెళ్తుంది.ఇప్పటికే వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారాన్ని సిద్ధం పేరుతో సభలను నిర్వహిస్తోంది. ప్రాంతాల వారిగా భారీ సభలను నిర్వహిస్తుంది.సీఎం జగన్ కేంద్రీకృతంగా ఈ ప్రచార సభలు జరుగుతున్నాయి.ఆ క్రమంలోనే ప్రభుత్వ కార్యక్రమాలపై సీఎం జగన్ ప్రజలను ఉద్దేశించి ఇస్తున్న సందేశాలను లేఖలు రూపంలో ఇంటింటికి అందిస్తున్నారు.సందర్భోచిత నినాదాలతో పేక్లీలు,వినైల్స్ ,కటౌట్‌లు,బోర్డులు పెడుతున్నారు.పల్నాడులో ఈ నెల 10న సిద్ధం ఆఖరి సభ జరుగుతుంది.సిద్ధం సభలు విజయవంతమవుతున్నట్లు అనుహ్యాంగా జనం తరలివస్తున్నట్లు అధికార పక్షం చెబుతుంది.ఈ క్రమంలో తాజాగా ఏపీ రాష్ట్ర వ్యాప్తంగా వైకాంగ్రెస్ పార్టీ నూతన నినాదం " నాకు ఒక కల ఉంది " పేరిట ప్రచారాన్ని ప్రచారాన్ని ప్రారంభించింది.కార్యకర్తలు " నాకు ఒక కల ఉంది పేరిట జగన్ ఆయా సంక్షేమ పథకాల సందర్భంలో లబ్దిదారులతో ఉన్న ఛాయా చిత్రాలను పోస్టర్లు,హోర్డింగులు,బ్యానర్లుగా ప్రచారం చేస్తుంది." అవ్వాతాతల కల.నా కల". యువత కల నా కల" అక్కచెల్లెమ్మల కల ,నా కల" రైతు కల,నా కల" ఇలా వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి ప్రజలను ఆకట్టుకునే రీతిలో ఏపీ సీఎం జగన్ ఆదేశాల మేరకు వైకాంగ్రెస్ పార్టీ శ్రేణులు విస్తృత ప్రచారాన్ని సాగిస్తున్నాయి.దాదాపు రాష్ట్రమంతటా ప్రతి గ్రామంలో.పట్టణాల్లో వార్డుల్లో,నగరాల్లో డివిజన్‌లో వైకాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఓటర్లను కలిసే ప్రయత్నం చేస్తున్నారు.సిద్ధం సభల పరంపరలో పల్నాడులో చివరిగా జరిగే సభకు దాదాపు 15లక్షల మంది వస్తారని వైకాంగ్రెస్ పార్టీ పూర్తి ఆత్మవిశ్వాసంతో ఉంది.ఈ నూతన ప్రచార కార్యక్రమంతో పాటు వైకాంగ్రెస్ పార్టీ ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే ప్రారంభించనున్నదంటున్నారు.ఇక ప్రతి పోలింగ్ బూత్ కమిటీ పరిధిలో విస్తృత స్థాయిలో వైకాంగ్రెస్ కార్యకర్తలు ఇంటింటి పర్యటిస్తూ అర్హత ఉండి సంక్షేమ పథకాలు రాని వారిని గుర్తించి,వారితో అప్పటికప్పుడు అర్జీలను ఆన్‌లైన్‌లో నమోదు చేయిస్తున్నారు.ఎవ్వరికైనా సంక్షేమ కార్యక్రమాలు వస్తూ ఆగిపోతే,వాటిని తిరిగి దారిలో పెట్టే ప్రయత్నం చేస్తున్నారు.

# శ్రీశైల మల్లన్న చెంత భక్త జనసంద్రం

>> అవసరమైన వైద్యశిబిరాలు,ఉచిత మంచీనీరు,తదితర సౌకర్యాలను ఏర్పాటు చేసింది.మండుటేండను సైతం లెక్కచేయకుండా వెంకటాపురం నుండి నట్టడవి మొట్ల మార్గన మల్లన్నను మనస్సులో స్మరించుకుంటూ కైలాసద్వారం వద్దకు చేరుకుంటున్నారు.అక్కడికి చేరుకున్న భక్తులకు సేద తీరేందుకు చలువ పందిళ్లు, మంచినీటి సౌకర్యం,వైద్య శిబిరాలు,అత్యవసర సమయాలకు అంబులేన్స్‌లు తదితర వంటివి ఏర్పాట్లు గావించారు. శివ మాలలో వచ్చిన స్వాములు శివదీక్ష శిబిరాలకు చేరుకోని ఇరుముడిని సమర్పిస్తున్నారు.శివస్వాములకు తగిన సమయంలో దర్శనం కల్పిస్తుండడంతో వారు పునితులౌవుతున్నారు.ఈక్రమంలోనే మరికొందరు భక్తులు పాతళగంగకు చేరుకోని పుణ్యస్నానాలు అచరించి తమ మ్రొక్కులను తీర్చుకుంటున్నారు. దర్శనం క్యూలైన్లన్ని భక్త సంద్రంతో కిటకిటలాడుతున్నాయి. ఈక్రమంలోనే సూదూర ప్రాంతాల నుండి వచ్చిన వాహనాలకు పార్కింగ్ స్థలాలు,పుర వీధుల్లో పారిశుధ్యం,శౌచలయాలు,నిరంతర మంచినీటి సరఫరా,చలువ పందిళ్లు,భక్తుల సౌకర్యార్థం క్షేత్రంలో ఉచితంగా భక్తులు తిరిగేందుకు 10 బస్సులు,తదితర వంటి వాటిపై ప్రత్యేక దృష్టిని సారించి ఏర్పాట్లు చేసారు. భక్తులను అలరించేందుకు ప్రతి రోజు పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తోంది. ప్రతి భక్తుడికి అవసరమైనన్ని లడ్డు ప్రసాదాలను దేవస్థానం అందుబాటులో ఉం చుతుంది. ఈక్రమంలోనే జిల్లా అధికార యంత్రాంగం,దేవస్థానం సిబ్బందిని దేవస్థానం కార్యనిర్వహణాదికారి డి.పెద్దిరాజు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తు విధుల్లో అప్రమత్తం చేస్తున్నారు.

## వారం - వర్జ్యం

**తేది: 06-03-2024,బుధవారం,**
**శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,**
**మాఘ మాసం, ఉత్తరాయనం**
**శిశిర ఋతువు, బహుళ పక్షం**
దశమి ఉ 6:32, ఏకాదశి తె 4:13,
పూర్వాషాఢ మ 2:51,
వ,రా. 10:15-11:44 ,
దు:మ 12:03-12:50,
శుభ సమయం ఉ 9:15-9:40,
రాహుకాలం మ. 12:00-1:30 వరకు.

## వార్తాఫలం

**మేషం:** సకాలంలో అనుకున్న కార్యక్రమాలు పూర్తి చేస్తారు. రాజకీయ అనుకూల్యత ప్రాప్తిస్తుంది.

**వృషభ:** కొత్త ప్రయత్నాలు ఫలిస్తాయి. మంచి అవకాశాలు అందుకుంటారు.

**మిథునం:** బరువు బాధ్యతలను సక్రమంగా నిర్వహిస్తారు.కోపం వద్దు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

**కర్కాటకం:** దూర ప్రయాణాలు లాభిస్తాయి. నూతన ఒప్పందాలు ముడి పడతాయి.

**సింహం:** దైవానుగ్రహం మీకు ఉంటుంది. కొన్ని సంఘటనలు దాన్ని ధ్రువ పరుస్తాయి.

**కన్య:** ఆస్తి వివాదాలు పరిష్కరించుకుంటారు. ఆర్థికాభివృద్ధి సాధిస్తారు.

**తుల :** క్రయవిక్రయాలలో ప్రోత్సాహంపొందుతారు.ఆహ్వానాలు లభిస్తాయి .

**వృశ్చికం:** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. సహాయం అందుతుంది .

**ధనుస్సు:** ఉద్యోగాల స్థాన మార్పులు ఉంటాయి. రాజకీయాల్లో ప్రవేశం అనుకూలం.

**మకరం :** మిత్రుల సహాయంతో నూతన కార్యక్రమాలకు శ్రీకారం చుడతారు.

**కుంభం:** ఆర్థిక పరిస్థితి కొంత వరకు మెరుగుపడుతుంది.గృహ సమస్యల నుండి బయటపడతారు.

**మీనం :** వృత్తి, వ్యాపారాలలో స్వల్ప లాభాలుపొందుతారు.కొత్త స్నేహాలు చిగురిస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కో, హైదరాబాద్

### SINGAM KUIL GREEN TUESDAY
DrawDate on:05/03/24

DAY - SINGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 463638
2nd Prize Rs.7000/- 50250
3rd Prize Rs.3500/-
05331 13643 18257 31839 52657
74325 74819 81076 81191 98512
4th Prize Rs.200/-
0342 1311 1821 2116 4740 5105 5979
6036 7293 9879
5th Prize Rs.100/-
1268 1608 3197 3939 5817 5976 6309
6394 7495 9796
6th Prize Rs.50/-
0013 1323 3085 4866 6142 7962 9016
0045 1327 3238 4875 6275 7997 9042
0202 1446 3557 4933 6355 8013 9104
0304 1563 3776 4971 6478 8041 9116
0401 1576 3880 5281 6550 8086 9194
0408 2032 3901 5309 6869 8203 9264
0451 2108 3972 5309 7120 8204 9317
0549 2615 4134 5475 7196 8379 9360
0552 2690 4265 5489 7384 8391 9805
0684 2863 4290 5703 7500 8466 9969
0885 2887 4358 5744 7604 8551
0925 2891 4443 5786 7727 8566
1100 2895 4449 5979 7803 8663
1149 3054 4490 5996 7842 8714
1315 3077 4705 6032 7948 8818

DAY - KUIL SERIES Dr No:229
1st Prize Rs.100000/- 675802
2nd Prize Rs.7000/- 50818
3rd Prize Rs.3500/-
01801 07288 27303 29691 42887
45511 69767 71168 74673 92471
4th Prize Rs.200/-
0180 1435 2112 2507 3369 4775 7062
7315 8069 8667
5th Prize Rs.100/-
0014 2657 2829 3321 3683 3803 4292
4885 6184 7003
6th Prize Rs.50/-
0091 1438 2548 4454 5729 7087 8497
0162 1465 2560 4459 5869 7137 8665
0169 1512 2598 4505 5893 7154 8668
0342 1579 3135 4679 5910 7156 8679
0410 1580 3164 4723 6095 7407 8687
0543 1622 3196 4849 6367 7452 8730
0643 1696 3224 4879 6398 7471 8911
0645 1866 3437 4924 6606 7534 8989
0671 1998 3461 5334 6626 7661 9056
0842 2217 3580 5397 6643 7782 9193
0913 2255 3644 5498 6734 8172
0920 2440 3764 5503 6737 8181
0965 2457 4117 5573 6756 8287
1111 2478 4127 5637 6896 8294
1251 2516 4346 5700 7032 8480

### ROSA DEAR SUPER TUESDAY
DrawDate on:05/03/24

DAY - ROSA SERIES Dr No:229
1st Prize Rs.100000/- 229390
2nd Prize Rs.7000/- 76416
3rd Prize Rs.3500/-
10638 26467 48647 54145 60557
61880 71575 80950 88509 93118
4th Prize Rs.200/-
0408 2241 2465 2986 3075 3940 4078
4148 5098 5874
5th Prize Rs.100/-
0552 0594 1617 2526 6454 6672 6696
8724 9273 9789
6th Prize Rs.50/-
0085 1663 3197 4847 6635 7536 9182
0153 1700 3375 5326 6722 7585 9230
0165 1863 3708 5383 6746 7715 9414
0255 1899 3734 5406 6799 7771 9573
0335 1932 3902 5433 6800 7852 9606
0433 1949 3920 5464 6927 7948 9619
0603 2217 3947 5649 6931 8017 9640
0673 2361 4055 5839 7071 8369 9656
0689 2439 4229 5900 7109 8390 9792
0693 2599 4434 6045 7195 8431 9801
0910 2656 4482 6081 7305 8433
0939 2904 4593 6247 7360 8458
0988 2910 4645 6413 7406 8506
1075 2975 4715 6441 7465 8528
1344 3035 4751 6481 7509 8899

DAY - DEAR SERIES Dr No:229
1st Prize Rs.100000/- 327272
2nd Prize Rs.7000/- 51638
3rd Prize Rs.3500/-
04436 06885 11528 22455 34882
42142 45863 46550 70806 75417
4th Prize Rs.200/-
0141 1119 2095 2637 2801 4107 7138
7383 7614 8043
5th Prize Rs.100/-
1748 2827 4462 5129 5713 6688 7202
8804 9170 9266
6th Prize Rs.50/-
0002 1777 3658 4931 6615 7553 8718
0067 1875 3889 4957 6679 7568 8868
0097 2166 3975 4972 6892 7619 8916
0264 2401 4146 5063 6934 7634 8954
0383 2450 4306 5111 7055 8016 9357
0563 2551 4325 5437 7167 8056 9623
0837 2717 4430 5475 7220 8191 9695
1069 2815 4452 5491 7243 8229 9769
1110 3033 4475 5564 7267 8420 9853
1175 3089 4552 5574 7268 8444 9900
1193 3156 4718 5628 7288 8502
1258 3302 4800 5683 7289 8509
1258 3379 4825 5698 7376 8516
1390 3397 4890 5858 7509 8542
1391 3494 4895 6403 7549 8543

### THANGAM VAIRAM CHANCE TUESDAY
DrawDate on:05/03/24

DAY - THANGAM SERIES Dr No:229
1st Prize Rs.100000/- 415122
2nd Prize Rs.7000/- 08549
3rd Prize Rs.3500/-
11530 13460 22066 22544 28981
36831 48625 74296 85341 86043
4th Prize Rs.200/-
0100 0146 1601 2267 3234 5068 5909
5980 6556 9859
5th Prize Rs.100/-
0306 1124 2697 2810 4662 7207 7848
9139 9543 9681
6th Prize Rs.50/-
0036 1944 3943 5124 6269 8018 9521
0243 1992 4100 5191 6335 8097 9542
0337 2089 4210 5241 6538 8359 9555
0644 2106 4325 5299 6696 8385 9564
0673 2141 4383 5370 6766 8493 9584
0704 2297 4391 5475 6878 8506 9622
0829 2551 4710 5567 6991 8517 9642
0854 2593 4713 5594 7158 8842 9751
0882 2730 4758 5667 7223 8900 9808
1067 3017 4781 5710 7228 8952 9934
1115 3027 4798 5720 7271 8965
1352 3035 4870 5768 7432 8993
1483 3205 5003 6103 7507 9140
1754 3716 5060 6144 7602 9455
1907 3854 5083 6211 7686 9459

DAY - VAIRAM SERIES Dr No:88
1st Prize Rs.50000/- 532743
2nd Prize Rs.7000/- 79983
3rd Prize Rs.3500/-
03854 20839 23666 34542 44250
56108 58302 62246 67111 94324
4th Prize Rs.200/-
0701 0706 2646 3205 3231 4023 4844
5278 5393 5603
5th Prize Rs.100/-
1275 2104 2898 3065 3333 3397 3656
6545 6828 7002
6th Prize Rs.50/-
0091 1735 3137 5590 7205 8417 9301
0230 1783 3211 5634 7437 8466 9331
0409 1825 3229 5734 7456 8504 9354
0528 2032 3414 5923 7467 8536 9388
0979 2124 3796 6043 7562 8629 9440
0996 2148 4322 6083 7782 8674 9475
1122 2153 4371 6180 7798 8701 9626
1313 2247 4777 6266 7855 8704 9881
1335 2283 5008 6280 8021 8879 9906
1414 2474 5098 6572 8053 8935 9956
1430 2485 5155 6752 8087 8937
1463 2497 5178 6816 8148 9125
1508 2630 5195 6827 8150 9170
1513 2706 5408 6961 8353 9194
1588 3039 5480 7172 8378 9233

### NALLANERAM MANI CHANCE TUESDAY
DrawDate on:05/03/24

DAY - NALLANERAM SERIES Dr No:229
1st Prize Rs.50000/- 254331
2nd Prize Rs.7000/- 83222
3rd Prize Rs.3500/-
12741 37063 42375 44896 53806
65914 66418 84305 89855 93573
4th Prize Rs.200/-
0730 1406 1924 3476 4102 4242 7001
7190 7243 8974
5th Prize Rs.100/-
1329 1806 2978 4937 5337 6991 7202
7621 8115 9274
6th Prize Rs.50/-
0190 2045 3265 5335 6187 7442 9313
0236 2099 3421 5395 6494 7492 9413
0254 2124 3489 5454 6495 7674 9586
0257 2150 3549 5464 6573 7721 9714
0545 2244 3631 5476 6612 7736 9727
0677 2265 3841 5499 6779 8073 9820
0958 2431 4057 5520 6797 8112 9835
0976 2673 4232 5580 6896 8298 9844
1022 2708 4464 5683 6907 8318 9849
1139 2752 4537 5773 6927 8351 9863
1583 2767 4850 5922 6937 8484
1676 3093 4925 5961 6994 8672
1861 3171 5004 6077 7150 8771
1904 3218 5079 6117 7297 9271
1979 3261 5244 6138 7358 9298

DAY - MANI SERIES Dr No:88
1st Prize Rs.50000/- 824930
2nd Prize Rs.7000/- 18349
3rd Prize Rs.3500/-
12736 17373 26830 36935 37145
53582 73080 80163 81296 87085
4th Prize Rs.200/-
0135 0240 1714 3336 3371 4824 5166
5326 5631 9180
5th Prize Rs.100/-
0669 2353 2643 2650 4520 4876 5285
5464 5695 9245
6th Prize Rs.50/-
0028 1121 2875 4316 5946 7368 8768
0032 1290 3613 4453 5962 7370 8899
0094 1483 3186 4586 6081 7480 8945
0158 1518 3246 4603 6225 7522 9081
0180 1614 3268 4760 6466 7619 9408
0269 1644 3481 4820 6498 7754 9522
0298 1763 3554 4884 6634 7869 9578
0350 1907 3691 5157 6636 7967 9628
0364 2088 3733 5172 6677 8114 9751
0445 2180 4065 5356 6742 8128 9996
0478 2211 4099 5401 6871 8412
0518 2453 4190 5558 6886 8524
0540 2464 4209 5603 7050 8526
0860 2512 4227 5690 7068 8714
1024 2635 4278 5715 7348 8735

### KUMARAN VISHNU MOON TUESDAY
DrawDate on:05/03/24

DAY - KUMARAN SERIES Dr No:229
1st Prize Rs.50000/- 734408
2nd Prize Rs.7000/- 42877
3rd Prize Rs.3500/-
08663 26036 38328 46442 54312
55138 56571 68688 73290 91268
4th Prize Rs.200/-
0686 1494 2434 2632 4709 6526 8635
9486 9533 9898
5th Prize Rs.100/-
0440 1154 1411 4816 4946 6429 6806
7128 8479 9376
6th Prize Rs.50/-
0034 1148 2776 4355 6351 7868 9095
0035 1244 2907 4359 6444 7976 9330
0220 1370 3261 4870 6477 7982 9377
0226 1446 3400 4909 6622 8109 9426
0275 1448 3626 5107 6767 8372 9440
0431 1632 3635 5136 6797 8448 9664
0568 1643 3775 5267 6951 8484 9724
0594 1804 3776 5269 6960 8636 9813
0661 1819 3941 5301 7081 8661 9814
0774 1944 4000 5328 7148 8664 9838
0781 2106 4159 5386 7333 8704
0818 2393 4162 5459 7344 8911
1029 2481 4226 5929 7431 9036
1068 2600 4272 6070 7444 9066
1089 2766 4343 6294 7696 9083

DAY - VISHNU SERIES Dr No:229
1st Prize Rs.50000/- 734172
2nd Prize Rs.7000/- 82444
3rd Prize Rs.3500/-
20577 20986 22172 38973 44234
45140 50899 64119 84519 86553
4th Prize Rs.200/-
0195 1263 2244 3275 5824 6968 7389
8060 8489 8591
5th Prize Rs.100/-
0545 2306 2895 3452 3881 5005 5045
5293 5844 8863
6th Prize Rs.50/-
0175 1969 3398 4628 5796 7040 9359
0274 2134 3648 4663 5798 7250 9468
0384 2279 3650 4676 5887 7293 9539
0506 2485 3653 4684 5912 7297 9625
0665 2550 3664 4708 6003 7398 9632
0669 2643 3703 4802 6121 7412 9727
0746 2741 3748 4833 6276 7440 9836
0829 2747 3870 4984 6461 7460 9911
0985 2932 3873 5043 6513 7651 9912
0991 3064 3996 5099 6698 7875 9938
1015 3072 4185 5111 6733 8052
1408 3092 4203 5292 6750 8281
1492 3106 4382 5508 6878 8438
1683 3271 4475 5674 6936 8634
1833 3301 4573 5743 6989 9010

### SWARNALAXMI LION CORAL TUESDAY
DrawDate on:05/03/24

SWARNALAXMI SERIES Dr No:229
1st Prize Rs.50000/- 192499
2nd Prize Rs.7000/- 79225
3rd Prize Rs.3500/-
13804 24933 35515 46124 57519
68663 79582 81236 81842 92850
4th Prize Rs.200/-
3189 3952 4745 4893 5183 5353 6236
7777 8016 9385
5th Prize Rs.100/-
3070 3441 3492 3808 6049 6160 6926
7715 8773 8799
6th Prize Rs.50/-
0107 1632 3285 4688 5839 7171 8972
0201 1686 3294 4909 5876 7523 9267
0263 1970 3404 5049 5970 7566 9285
0383 2004 3516 5051 5973 7634 9293
0608 2099 3608 5093 6052 7669 9309
0656 2107 3619 5137 6345 7714 9376
0681 2408 3660 5191 6400 7807 9511
0752 2550 3689 5223 6673 7810 9723
0834 2690 3937 5284 6816 8011 9857
0960 2729 4110 5366 6948 8012 9864
1056 2806 4151 5541 7059 8522
1167 2869 4248 5652 7100 8644
1183 2980 4350 5675 7121 8704
1319 3160 4387 5706 7151 8710
1456 3270 4682 5811 7164 8738

DAY - LION SERIES Dr No:88
1st Prize Rs.50000/- 967105
2nd Prize Rs.7000/- 45359
3rd Prize Rs.3500/-
12865 23361 34215 34839 45630
56979 67473 78806 89435 91196
4th Prize Rs.200/-
1582 1661 2599 3180 3731 4718 5122
6775 7377 9107
5th Prize Rs.100/-
0154 0738 1488 1698 3393 5712 5726
5781 7458 9260
6th Prize Rs.50/-
0018 1061 2318 3860 5778 7340 8912
0023 1171 2330 3874 6044 7438 8968
0145 1299 2360 3943 6148 7465 8993
0256 1316 2590 4008 6175 7507 9152
0394 1502 2772 4087 6205 7797 9323
0522 1530 2840 4202 6339 8116 9495
0531 1570 2980 4665 6600 8186 9653
0553 1743 3124 4696 6847 8189 9866
0587 1887 3215 4777 6945 8195 9902
0618 2019 3272 4811 6987 8253 9914
0707 2031 3469 4878 7041 8270
0790 2033 3573 5304 7075 8414
0894 2106 3621 5497 7090 8539
0973 2219 3661 5608 7238 8619
1006 2232 3748 5741 7327 8641



ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

రాజమహేంద్రవరం : fb.com/vaartha

Published from Rajahmundry, Kadapa, Tadepalligudem, Vijayawada, Hyderabad, Visakhapatnam, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Srikakulam

6-3-2024 బుధవారం సంపుటి: 30 సంచిక: 35 పేజీలు: 12 వెల: 6.50

ఇక ప్రతియేటా జూన్20 'రెవెన్యూడే'గా నిర్వహణ 6లో

ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి: ముంబయి హైకోర్టు 7లో

భారత్‌తో వివాదం వేళ..
## మాల్దీవులకు చైనా 'ఉచిత' సైనిక సాయం

**మాలె, మార్చి 5:** భారత్, మాల్దీవుల మధ్య దౌత్యపరమైన వివాదం నెలకొనడంతో ఈ ద్వీపదేశానికి మరింత దగ్గరయ్యేందుకు చైనా ప్రయత్నాలు మరింత ముమ్మరం చేస్తోంది. ఈ క్రమంలోనే మాల్దీవులకు ఉచితంగా సైనిక సహకారం అందించేందుకు డ్రాగన్ ముందుకొచ్చింది. దీనిపై ఇరు దేశాలు తాజాగా ఒప్పందం చేసుకున్నాయి. తమ దీవుల నుంచి భారత బలగాలు వెళ్లిపోవాలని అధ్యక్షుడు మహమ్మద్ ముయిజ్జు డెడ్‌లైన్ విధించిన కొన్ని వారాలకే ఈ ఒప్పందం జరగడం విశేషం. మాల్దీవుల రక్షణ మంత్రి మహమ్మద్ ఘసన్‌తో చైనా మేజర్ జనరల్ జాంగ్ బావోకున్ మాలెలో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక రక్షణ సహకారాన్ని బలోపేతం చేసుకునే అంశంపై చర్చలు జరిపారు. అనంతరం మాల్దీవులకు సైనిక సహకారం అందించే ఒప్పందంపై సంతకాలు చేశారు. ఈ ఒప్పందం వివరాలను రెండు దేశాలు బయటకు వెల్లడించనప్పటికీ, ఈసైనిక సహకారాన్ని డ్రాగన్ ఉచితంగా అందించనున్నట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. చైనాకు అనుకూల వ్యక్తిగా పేరున్న మహమ్మద్ ముయిజ్జు అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి మాల్దీవులు, భారత్ మధ్య దూరం పెరిగింది. తమ దేశంలోని మూడు వైమానిక స్థావరాల్లో ఒకదానిలో విధులు నిర్వర్తిస్తోన్న బలగాలు మార్చి 10లోగా, మిగతా రెండు స్థావరాల్లోని దళాలు మే 10 నాటికి ఉపసంహరించుకోవాలని డెడ్‌లైన్ విధించారు. ఈ క్రమంలోనే సైనిక దళాలను వెనక్కి పిలిపిస్తున్న భారత్, వారి స్థానంలో సమర్థులైన సాంకేతిక సిబ్బందిని ఆ దీవుల్లో భర్తీ చేయనుంది. ఈ పరిణామాల వేళ, చైనా ఉచితంగా సైనిక సహకారం అందించడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇటీవల చైనా పరిశోధన నౌక మాలె తీరంలో లంగరు వేసిన విషయం విదితమే. ఇది జరిగిన రోజుల వ్యవధిలోనే ఆ దేశ సైనిక ప్రతినిధుల బృందం మాల్దీవుల్లో పర్యటించడం విశేషం.





మంగళవారం విశాఖలో 'విజన్ విశాఖ' సదస్సులో మాట్లాడుతున్న సీఎం జగన్

మళ్లీ సిఎంగా ప్రమాణం
# విశాఖలోనే..

ఎన్నికల తర్వాత ఇక్కడి నుంచే పాలన

హైదరాబాద్ కంటే మిన్నగా వైజాగ్ అభివృద్ధి

అమరావతికి వ్యతిరేకం కాదు: సిఎం జగన్ కీలక ప్రకటన

**విశాఖపట్నం, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖ రాజధానిపై సీఎం జగన్మోహన్ రెడ్డి మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. సార్వత్రిక ఎన్నికల అనంతరం విశాఖలోనే ప్రమాణ స్వీకారం చేసి, ఇక్కడి నుంచే పాలన సాగిస్తానని ప్రకటించారు.ఎన్నికలలో ప్రజల ఆశీస్సులతో మళ్లీ గెలిచి విశాఖ నుంచే పరిపాలన కొనసాగిస్తానన్నారు. విశాఖ అభివృద్ధికి కట్టుబడి ఉన్నానని, అమరావతిని శాసన రాజధానిగా, విశాఖను పాలన రాజధానిగా కొనసాగిస్తానన్నారు. విశాఖ చాలా అభివృద్ధి చెందాల్సి ఉందన్నారు. ఈ నగరాన్ని అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని ఆయన చెప్పారు. తాను అమరావతి రాజధానికి , అభివృద్ధికి వ్యతిరేకం కాదని ఆయన స్పష్టంచేశారు. మంగళవారం విజన్ విశాఖ పేరిట పారిశ్రామికవేత్తలతో ఒక హోటల్‌లో నిర్వహించిన సదస్సులో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన విశాఖలో వనరులను పారిశ్రామికవేత్తలకు వివరించారు. దేశంలోని మిగతా నగరాలతో పోల్చుకుంటే విశాఖ చాలా త్వరగా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్రానికి విశాఖ బ్యాక్ బోన్‌గా ఉండబోతోందన్నారు. ఒకవైపు అభివృద్ధితోపాటు వ్యవసాయరంగాన్ని కూడా ఉరకలు పెట్టిస్తున్నామన్నారు. ప్రసుత్తం వ్యవసాయం ఏపీలో 70శాతం వృద్ధి సాధించిందన్నారు. చాలా రంగాల్లో దేశంలోని కొన్ని రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రం మెరుగైన స్థానంలో ఉందన్నారు. ఉత్పత్తి రంగంలో దేశంలోనే టాప్‌లో ఉన్నామని సీఎం చెప్పారు. ప్రస్తుతం అమరావతిలో కనీస సదుపాయాలు లేవన్నారు. అమరావతిలో మౌలిక సదుపాయాలు కల్పనకు లక్ష కోట్ల పెట్టుబడి ఎలా సాధ్యమని ఆయన ప్రశ్నించారు. రాష్ట్ర విభజన తర్వాత ఎంతో అభివృద్ధి జరిగిన హైదరాబాద్‌ను కోల్పోయామని మన రాష్ట్రం చాలా నష్టపోయిందన్నారు. కేంద్ర ప్రభుత్వం సంస్థలు చాలా వరకు హైదరాబాద్‌కే పరిమితమయ్యాయన్నారు. తాము అధికారంలోకి వచ్చిన తర్వాత విశాఖను హైదరాబాద్ కంటే మిన్నగా అభివృద్ధి చేయడానికి శ్రీకారం చుట్టామన్నారు. మనరాష్ట్రానికి సముద్రతీర ప్రాంతాలు విశాఖతోపాటు రామయ్యపట్నం, కాకినాడ, మూలపేట, మచిలీపట్నం పోర్టులు ఉన్నాయన్నారు. వీటిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతోందన్నారు. రాష్ట్రంలో మహిళల అభివృద్ధికి ప్రభుత్వం మొదటి నుంచి ప్రాధాన్యత ఇస్తుందన్నారు. ప్రభుత్వం చేపట్టిన నూతన పారిశ్రామిక విధానంవల్ల చిన్న, మధ్యతరహా పరిశ్రమలతో 30లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. స్వార్ధ రాజకీయాలతో కొందరు కోర్టులో కేసలు వేసి సంక్షేమ పథకాలను అడ్డుకుంటున్నారన్నారని దుయ్యబట్టారు.గత అయిదేళ్లలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టామన్నారు.ఇదీఇలాఉండగా, విశాఖపర్యటనలో భాగంగా ఆయన జీవింఎంసీ,వీఎంఆర్‌డీఏకి చెందిన దాదాపు 1500కోట్ల >>2



మంత్రి జయరామ్
## రాజీనామా

వైఎస్సార్సీకి కూడా గుడ్‌బై చెబుతున్నట్లు వెల్లడి

టిడిపి అభ్యర్థిగా గుంతకల్లు నుంచి పోటీ చేసే యోచన

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ కార్మిక,ఉపాధి కల్పనశాఖా మంత్రి గుమ్మనూరు జయరాం సంచలన నిర్ణయం తీసుకున్నారు.తన ఎంఎల్ఏ,మంత్రి పదవులతో పాటు వైకాంగ్రెస్ పార్టీ రాజీనామా చేస్తున్నట్లు ఆయన విజయవాడలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఏపీలో అధికారంలో ఉన్న వైకాంగ్రెస్ పార్టీ నుంచి పలువురు ఎంఎల్ఏలు, ఎంపీలు రాజీనామాలు చేస్తూ వస్తున్నారు.పార్టీ వచ్చే ఎన్నికల్లో వారి తిరిగి టిక్కెట్టు ఇవ్వలేదనే అసంతృప్తితో పార్టీని వీడుతున్నారు. ఇదే విషయాన్ని జయరామ్ మీడియాతో చెబుతూ తాను ఈ రోజే మంగళగిరిలో జరిగే జయహో బీసీ సమావేశంలో టీడీపీలో చేరుతున్నట్లు వివరించారు. సీఎం జగన్ అనుసరిస్తున్న విధానాలు తమకు నచ్చలేదన్నారు.తాడేపల్లిలో ఇద్దరు పూజారులు ఉన్నారన్నారు.మందిరంలో శిల్పం మాదిరిగా జగన్ తయారయ్యారని పరోక్ష విమర్శలు చేసారు. సజ్జల రామకృష్ణారెడ్డి, ధనుంజయరెడ్డి ఏం చెబితే జగన్‌కు అదే వేదం అని అన్నారు.వారు నిజం చెబుతున్నారా? క్షేత్ర స్థాయి పరిస్థితులు ఏమిటన్న ఆలోచన ఉండటం లేదన్నారు. ఎందుకు ఇంతమంది నమ్మకమైన ఎంపీలు,ఎంఎల్ఏలు పార్టీ విడిచి వెళ్తున్నారనే ఆలోచన సీఎం జగన్ చేయడం లేదన్నారు.ఈ సారి కర్నూలు ఎంపీగా పోటీ చేయాలని జగన్ తనను కోరారని,.కానీ ఆ ప్రతిపాదన తనకు నచ్చలేదన్నారు.రానున్న ఎన్నికల్లో టీడీపీ అభ్యర్ధిగా గుంతకల్లు నుంచి పోటీ చేస్తానని గుమ్మనూరు జయరాం చెప్పారు.వచ్చే ఎన్నికల్లో జగన్ అహంభావమే ఆయనను అధికారం నుంచి గద్దె దించుతుందన్నారు,టీడీపీ.జనసేన కూటమి భారీ విజయం సాధించి అధికారంలోకి వస్తుందన్నారు.

జగన్ జనంలోకి రాకుండా వాస్తవ పరిస్థితులు తెలుసుకుండా తాను గెలుస్తాననే పిచ్చి భ్రమలో ఉన్నారన్నారు.తాను ఎంత చెబితే జనం అంత అనుకుంటున్నారన్నారు. జగన్ ఎవ్వ రైతే వచ్చే ఎన్నికల్లో గెలవరని పక్కన పెట్టారో వారంతా భారీ మేజార్టీతో గెలు స్తారని దీమా వ్యక్తం చేసారు. తన అభిమతానికి విరు ద్ధంగా కర్నూలు ఎంపీ సీటుకు తనను ఎలా ఎంపిక చేసారో అనే ప్రశ్నకు జగన్ దగ్గరగాని ఆయన పూజారులకు గాని తెలియదన్నారు.

# బిసిల రుణం తీర్చుకునేందుకే 'డిక్లరేషన్'

శాసించే స్థాయికి బిసిలు ముమ్ముందుకు

జయహో బిసి సభలో పవన్

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** దేశ సంస్కృతి సంప్రదాయాలకు వెన్నెముక బీసీ కులాలే అని, బీసీ కులాలు లేని సమాజాన్ని మనం ఊహించుకోలేమని జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్ అన్నారు. జనాభాలో అత్యధిక శాతం ఉండి కూడా బీసీల ప్రాణ రక్షణకు చట్టాలు చేసుకునే పరిస్థితి దాపురించిందని అన్నారు.. మంగళగిరి ఇక్కడ జరిగిన జయహో బీసీ సభలో పవన్ మాట్లాడారు..బీసీలు ఐక్యతతో ఉంటే ఏ వైకాపా భూతానికి భయపడాల్సిన పనిలేదన్నారు. ఐక్యంగా ఉంటేనే ఆ భూతాన్ని ఎదుర్కోగలమని అన్నారు. సంఖ్యాబలం ఉండే బీసీ కులాలే కాదు.. అల్పసంఖ్యాక బీసీలు కూడ అభివృద్ధి చెందాలని, శాసించే స్థాయికి బీసీలు ఎదగాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. బీసీల సమగ్రాభివృద్ధి, సంరక్షణ కోసం బీసీ డిక్లరేషన్‌ను జనసేన-టిడిపి కూటమి విడుదల చేసిందన్నారు. జగన్ అధికారంలోకి రాగానే బీసీల పొట్టకొట్టారన్నారు. కృత్రిమ ఇసుక కొరత సృష్టించి 30 లక్షల మంది భవన నిర్మా కార్మికులను రోడ్డుపడేశారన్నారు. దాదాపు 30 మంది కార్మికులు బలవన్మరణాలకు కారకుడయ్యారన్నారు. అందరికీ చెందాల్సిన ఇసుక, క్వారీలను ఒకకంపెనీకి కట్టబెట్టి కోట్లు కొల్ల గొట్టారన్నారు. **వైకాపా బీసీ గర్జన** >>2

50యేళ్లు నిండిన వారికి నెలకు రూ.4వేల పెన్షన్

'సబ్‌ప్లాన్' ద్వారా ఐదేళ్లలో రూ.1.50లక్షల కోట్లు ఖర్చు

బీసీలులేకుంటే సమాజం ముందుకెళ్లదు-నాగరికతకు మూలం బీసీలే

బీసీలను పల్లకి మోసే బోయీలుగా చూస్తున్న జగన్

'జయహో బీసీ' సదస్సులో చంద్రబాబునాయుడు

జనసేన అధినేత పవన్‌తో కలిసి 10 అంశాలతో బీసీ డిక్లరేషన్ ప్రకటన





మంగళవారం ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో జరిగిన 'జయహో బిసి' సదస్సులో పాల్గొన్న చంద్రబాబునాయుడు, పవన్‌కల్యాణ్, హాజరైన ప్రజానీకం

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** ఆర్థికంగా వెనుకబడినవర్గాల అభ్యున్నతి అభివృద్దే లక్ష్యంగా టిడిపి-జనసేన బీసీ డిక్లరేషన్ ప్రకటించాయి. టిడిపి అధినేత చంద్రబాబునాయుడు, జనసేన అధ్యక్షుడు పవన్‌కళ్యాణ్ 10అంశాలతో కూడిన బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించారు. మంగళవారం సాయంత్రం ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఎదుట ప్రాంగణంలో ఏర్పాటు చేసిన 'జయహో బీసీ' సభలో చంద్రబాబు, పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ, టిడిపికి 40 ఏళ్లుగా అండగా ఉన్న బీసీల రుణం తీర్చుకునేందుకే డిక్లరేషన్ ప్రకటించామని తెలిపారు. జ్యోతీరావుపూలే ఆశయాలను పాటించిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగు జాతి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. టిడిపి-జనసేన పార్టీలు బడుగు బలహీనవర్గాలకు అండగా ఉంటాయని, చెప్పేందుకే సమష్టిగా డిక్లరేషన్‌ను ప్రకటిస్తున్నామని అన్నారు. జయహో బీసీ అనేది అందరి నినాదం, విధానం కావాలన్నారు. 153 కులాలతో 56 సాధికార కమిటీలు ఏర్పాటు చేసి అభిప్రాయాలు సేకరించామని అన్నారు. తెలుగుదేశం-జనసేన నాయకులతో చర్చించి చరిత్ర తిరగరాయబోయే బీసీ డిక్లరేషన్‌ను మీ ముందుకు తీసుకువచ్చామని తెలిపారు. బీసీల జీవితాల్లో ఒక వెలుగు వచ్చే విధంగా ముందుకు వెళ్తున్నామని అన్నారు. బీసీల డిఎన్ఏలోనే తెలుగు పార్టీ ఉందన్నారు. **50 ఏళ్లు నిండిన బీసీలకు నెలకు రూ.4వేల పెన్షన్:** మన ప్రజాప్రభుత్వం వచ్చిన వెంటనే బిసిలకు 50ఏళ్లకే పెన్షన్ ఇచ్చే విధానానికి శ్రీకారంచుడు >>2

మహిళల భాగస్వామ్యంతోనే
## దేశం మరింత పురోభివృద్ధి

రాజకీయాల్లోనూ మహిళలు రాణించాలి

మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు



మంగళవారం తిరుపతిలో జరిగిన సదస్సులో మాట్లాడుతున్న వెంకయ్యనాయుడు

**తిరుపతి,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** భారత ప్రభుత్వం స్వయం ఉపాధికోసం అందిస్తున్న రుణాల్లో 70శాతం మహిళలే పొందుతున్నప్పటికీ, మహిళల భాగస్వామ్యం పెరగకపోవడం పట్ల ఆలోచన చేయాలని మాజీ ఉపరాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు అన్నారు. ఆత్మనిర్భర భారత నిర్మాణంలో అన్ని వర్గాలు తమదైన పాత్ర పోషిస్తున్నా, మహిళల భాగస్వామ్యం లేకుండా మరింత పురోగతి సాధ్యం కాదని స్పష్టం చేశారు. ఈ విషయంలో మహిళా బిల్లు ఆమోదం వంటి చొరవతో భారతప్రభుత్వం ముందుకు వచ్చిందన్నారు. మహిళలు రాజకీయాల్లోనూ రాణించాలని, సమాజం మరింత ముందుకు రావాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. రాష్ట్రీయ సేవాసమితి (రాస్) ఆధ్వర్యంలో తిరుపతిలోని ఒహాల్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు మాట్లాడుతూ మహిళలు విద్య,ఉద్యోగపరంగానేగాక స్వయం ఉపాధి దిశగా ముందుకు నడుస్తున్నారన్నారు.

ఆచార్య ఎన్జీరంగా అందించిన స్ఫూర్తితో 1981లో గాంధేయవాది పి.రాజగోపాల్‌నాయుడు నేతృత్వంలో స్థాపితమైన రాస్ సంస్థ సర్వోదయ నాయకురాలు డాక్టర్ నిర్మలా దేశ్‌పాండే ఆధ్వర్యంలో గుత్తా ముని రత్నంనాయుడు చేతులమీదుగా రాస్ ముందుకు సాగిన తీరును ఆయన గుర్తు చేశారు. గ్రామీణాభివృద్ధితోబాటు పట్టణ పేదల సమస్యలకు పరిష్కారం అందించేందుకు >>2

## కేసుల వివరాలు ఇవ్వండి

డిజిపికి టిడిపి అధినేత చంద్రబాబు లేఖ

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** నామినేషన్‌లో పొందుపరిచేందుకు తనపై నమోదైన కేసుల వివరాలు ఇవ్వాలని టిడిపి అధ్యక్షుడు చంద్రబాబునాయుడు రాష్ట్ర డిజిపికి లేఖ రాశారు. 2019 తర్వాత వివిధ జిల్లాల్లో తనపై పోలీసులు పెట్టిన కేసుల వివరాలుతెలపాలని చంద్రబాబు పేర్కొన్నారు.

**లేఖలో అంశాలు ఇలా ఉన్నాయి:** కేంద్ర ఎన్నికల సంఘం నిబంధల ప్రకారం. ఎన్నికల్లో పోటీచేసే ప్రతి అభ్యర్థి తమపై నమోదైన కేసుల వివరాలు నామినేషన్ సమయంలో అధికారులకు తెలియజేయాల్సి ఉంటుందన్నారు. గత 5 ఏళ్ల కాలంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న నాపై పలు అక్రమ కేసులు బనాయించారని పేర్కొన్నారు. ప్రభుత్వ విధానాలపై పోరాడుతున్న కారణంగా పోలీసు స్టేషన్లలో, వివిధ ఏజెన్సీల ద్వారా కేసులు పెట్టారని తెలిపారు. ఇలాంటి సందర్భాల్ల సంబంధిత ఏజెన్సీలు, అధికారులు నాపై పెట్టిన కేసుల విషయంలో నాకు సమాచారంఇవ్వలేదని బాబు పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా, ప్రతిపక్ష నేతగా పనిచేస్తున్న నాపై 2019 నుంచి నమోదైన కేసుల వివరాలు తెలియజేయాలని కోరుతున్నానని పేర్కొన్నారు.నామినేషన్ దాఖలు చేయటానికి ఎన్నికల అభ్యర్థులు తమపై ఎక్కడ ఏ కేసు ఉందనే వివరాలు తెలియజేయాల్సి ఉందన్నారు. ఏ క్షణంలో అయినా ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే అవకాశం ఉన్నందున ముందుగా ఈ వివరాలు తెలియజేయాలని కోరుతున్నానని తెలిపారు.. వ్యక్తిగతంగా నేను ప్రతి పోలీసుస్టేషన్ నుంచి సమాచారం పొందటం అనేది ఆచరణ సాధ్యం కాదనిపేర్కొన్నారు. కాబట్టి మీ కార్యాలయం ద్వారా కేసుల విషయంలో సమాచారం ఇవ్వాలని కోరుతున్నానని తెలిపారు. రాష్ట్ర డిజిపితోపాటు అన్ని జిల్లాల ఎస్పీలకు, ఎసిబి, సిఐడి విభాగాలకు కూడ చంద్రబాబు లేఖను పంపారు.

కాగా, రహస్యంగా ఉంచిన అక్రమ కేసులతో ప్రభుత్వ కుట్రలు జరిగే అవకాశం ఉందనే అనుమానంతో ముందుగానే చంద్రబాబు లేఖరాసి వివరాలను కోరారు. నామినేషన్ ప్రక్రియలో అక్రమాలు జరగకుండా ఉండేలా, సమాచారం లేని కేసుల విషయంలో సాంకేతిక ఇబ్బందులు తలెత్తకుండా చంద్రబాబు ముందుగానే లేఖ పంపారు.



పాతాళగంగ వద్ద కిక్కిరిసిన భక్తులు

శ్రీశైల మల్లన్న చెంత
## భక్త జనసంద్రం

నల్లమల్ల నడకదారులన్నీ శివ నామస్మరణం

భక్తులతో కిక్కిరిసిపోతున్న శ్రీగిరి క్షేత్రం

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి5,ప్రపబాతవార్త:** శివనామస్మరణంతో నల్లమలనడకమార్గం అంతా మారుమ్రోగుతోంది.చికటి పడితేమల్లన్న క్షేత్రం విద్యుత్ కాంతులతో మిరుమిట్లు గోలుపుతోంది.ఈ నడక దారులన్ని దాతలచే అన్నప్రసాద వితరణ జరుగుతుంటే, దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు >>2


వార్త

విప్లవాన్ని నిషేధించబోవడం అంటే
భేరిని జోకొట్టడం లాంటిదే.
-శ్రీశ్రీ

# 'పొగ' చూరిన చట్టం

రోజా మొక్కకు ముళ్లు, మొగ్గలుంటాయి. ముల్లు గుచ్చుకున్నప్పుడు నొప్పి కలుగుతుంది. మొగ్గలు లభ్యమైనప్పుడు ముఖం వికసిస్తుంది. ఈ వికార వికాసాలు ఆయా వ్యక్తుల మనోభావాలపై ఆధారపడి ఉంటాయి. పాలకులు చేసే చట్టాలు కొందరికి బాధ కలిగించవచ్చు. మరికొందరికి ఎంతో ఊరట కలిగించవచ్చు. అందుకే ఇలాంటి విషయాల్లో సమగ్రమైన అధ్యయనం చేసి తాము చేసే చట్టాల వల్ల ఎవరికి ఉపయోగం? మరెవరికి నష్టం? నష్టపోయిన వారిని ఎలా ఆదుకోవాలి? అమలులో సాధకబాధకాలు, సాధ్యా సాధ్యాలు, అసలు ఆ చట్టం అమలు చేసే సామర్థ్యం, అందుకు తగిన సిబ్బంది ఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని పరిశీలించి చట్టం చేయాలి. పొగా కు ఉత్పత్తులను నియంత్రించే దిశగా కేంద్రం చేపడుతున్న చర్యలు, చేస్తున్న చట్టాలు ఏమేరకు అమలవుతాయనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. మద్యపానం, ధూమ పానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న భూతాలు. మద్యపానాన్ని పెంచి పోషిస్తూ యేడాది యేడాదికి పెంచుతూ ఆదాయ వనరుగా మల్చుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొన్ని చర్యలు చేపట్టేందుకు నడుం కట్టడం ఆహ్వానించ దగ్గ పరిణామమే. ఊపిరితిత్తుల కేన్సర్, కిడ్నీలకు సంబంధించిన ఎన్నో రోగాలకు ధూమపానం కేంద్ర బిందువని ఎందరో వైద్యనిపుణుల అధ్యయనాల్లో తేలింది. ప్రపంచవ్యాప్తంగా దాదాపు నూట నలభైకోట్ల మంది ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారత దేశానికి సంబంధించి ఇరవైఐదు కోట్లకు పైగా రకరకాల పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడ్డారు. ఇందులో బీడీ తాగేవారే ఎక్కువ ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం సరదాగా ఆరంభమై, ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదిహేనేళ్ల వయసులోనే ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా కోట్లాది మంది ఇందువల్ల రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. ఈ పొగాకును పారద్రోలేందుకు గత రెండు, మూడు దశాబ్దాలుగా కేంద్ర పెద్దలు ప్రయత్నాలు చేస్తూనే ఉన్నారు. అందుకు అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. గతంలో బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ, శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులుజారీ చేశారు. దీంతో లక్షలాది మంది బీడీ కార్మికుల నుండి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగి రోడ్లపైకి వచ్చారు. బీడీ పరిశ్రమ నేటికీ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకుతెరువు ఇస్తున్నదనేది కాదనలేని సత్యం. అడవుల్లో ఉన్న లక్షలాది మంది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుల సేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. ఈ వాస్తవాలు పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకం అనిపిస్తుంది. దీంతో వారంతా సంఘటితమై ఎదురు తిరగడం, రాజకీయ ఒత్తిడిలు తోడుకావడంతో విరమించుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మళ్లీ 2003లో ఒకసారి బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ చట్టానికి రూపకల్పన చేశారు. హోటళ్లు, ఆఫీసులు, ఇంకా ఎన్నో ఈ బహిరంగ ప్రదేశాల్లో చేర్చారు కానీ రోడ్ల విషయం విస్మరించారు. అంతేకాదు ఈ చట్టాన్ని ఎవరు అమలు చేయాలో? తదితర అంశాలు స్పష్టత లేకపోవడంతో కాగితాల్లోకే పరిమితమైపోయింది. ఇక ఇటీవల కాలంలో వీటన్నింటి కంటే అత్యంత ప్రమాదకరమైన హుక్కా కేంద్రాలు పెరిగి పోతున్నాయి. పొగాకుతోపాటు వీటిలో మత్తు మందులు కూడా కలుపుతున్నారు. పోలీసుల దాడుల్లో అప్పుడప్పుడు బయటపడుతూనే ఉన్నాయి. కేసులు పెట్టి అరెస్టులు చేస్తున్నారు. అయినా ఇవి ఆగడంలేదు. సిగరెట్, బీడీ తద తర వినియోగంవల్ల ఎన్ని అనారోగ్య సమస్యలు వస్తాయో హుక్కాతో అంతకు మించిన భారీ నష్టం తప్పదని ప్రపంచ ఆరోగ్యసంస్థ పదేపదే హెచ్చరిస్తున్నది. నలభై ఐదు నిమిషాల పాటు హుక్కా పీలిస్తే వంద సిగరెట్లకు సమానమని అమెరికాకు చెందిన వ్యాధి నియంత్రణ కేంద్రం చేసిన పరిశోధనలో వెల్లడయింది. సిగరెట్ తాగిన వ్యక్తి కంటే హుక్కా పీల్చిన వ్యక్తి తొమ్మిది రెట్లు ఎక్కువగా కార్బన్ మోక్సైడ్ 1.7 రెట్లు నికోటిన్ ప్రభావానికి గురవుతున్నట్లు ఆ పరిశోధనల్లో బయటపడింది. హుక్కా పీల్చడం వల్ల నోరు, ఊపిరితిత్తులు, మూత్రాశయ కేన్సర్లు, గుండెసంబంధిత సమస్యలు తలెత్తే ప్రమాదం ఉన్నట్లు డాక్టర్లు చెబుతున్నారు. హుక్కా కేంద్రాలు ప్రస్తుతం నగరాలు, పట్టణాలను దాటి మండలాలను చేరుకుంటుండడం ఆందోళన కలిగించే అంశం. ఇంటర్మీడియేట్, డిగ్రీస్థాయి విద్యార్థులు కూడా ఈ హుక్కా కేంద్రాలకు ఆకర్షితులవుతున్నారు. భారత్‌లో హుక్కా వినియోగం గత పదేళ్లలో విపరీతంగా పెరిగినట్లు అధికార వర్గాలు కూడా అంగీకరిస్తున్నాయి. హుక్కాపై నిషేధం ఉన్నా అమలు చేయడంలో త్రికరణ శుద్ధి లేకపోవడంతో విస్తరిస్తుంది. చివరకు కొంతమంది శుభకార్యాల్లో జరిపేవిందుల్లో కూడా హుక్కాను ఏర్పాటు చేస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. అంతేకానీ అమలు చేయలేని ఆచరణ సాధ్యంకాని చట్టాలుచేస్తే పెద్ద ప్రయోజనం ఉండదు. ధూమపానం విషయంలో కూడా అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి.


నొప్పించే మాటలు, అసూయ, దురాశ, కోపం వంటి దుర్లక్షణాలు మానండి. అదే న్యాయ సంగతమైన మార్గం అవుతుంది.
తిరుక్కురళ్



మీలో మార్పురావడం అన్నది ఎంత కఠినమైన విషయమో తెలుసుకోండి. అప్పుడు ఇతరుల్ని మార్చడం అన్నది ఎంత కష్టమైనదో మీకు తెలుస్తుంది.
జాకబ్ బ్రౌడీ

# పౌర సమాజమే భ్రూణహత్యలపై పోరాడాలి!

**ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుససేమిరా జరగకుండా అవస రమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమ వుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస, లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి.**


డాక్టర్ నీలం సంపత్

స్త్రీ లేని మానవ జాతి జననమే లేదు. స్త్రీ లేకుండా ఈ జగానికి గమనమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టికి జీవమే లేదు. స్త్రీ లేకుండా అసలు సృష్టే లేదు. ప్రపంచంలో మానవ జాతి సృష్టికి మూలంగా భావించే స్త్రీ పురుషుల్లో ఒకరైన స్త్రీ సృష్టి కార్యంలో సగభాగం కాదు అంతకన్నా ఎక్కువగా మారి నవమాసాలు మోసి నూతన ప్రపంచ సృష్టిలో ప్రధాన భూమికను పోషిస్తున్న వైనం లోకవిదితమే. ఇటీవలే ప్రచురితమైన యూనిసెఫ్ నివేదిక ప్రకారం దేశంలో రోజుకు రెండువేలకుపైగా ఇల్లీగల్‌గా జరుగుతున్న గర్భస్థశిషు లింగనిర్ధారణ పరీక్షల ఫలితంగా కొనసాగుతున్న భ్రూణహత్యల నేపథ్యంలో 50 మిలియన్ల బాలికలు పిండస్థ దశలోనే ప్రాణాలు కోల్పోయి దేశ జనాభాలో చేరలేకపోతున్నారు. ఫలితంగా దేశంలో ప్రతి వెయ్యి మంది పురుషులకు 943 మంది స్త్రీలతో, స్త్రీ,పురుషుల నిష్పత్తిలో పెరుగుతున్న ఆంతర్యం అత్యంత ఆందోళన కలిగిస్తోంది. అదే మిగతా ప్రపంచ దేశాలలో వెయ్యి మంది పురుషులకు 1050మంది స్త్రీలతో అభిలషణీయమైన స్త్రీ పురుష నిష్పత్తి కొనసాగుతుండడం గమనార్హం. దీనికి కారణం పురుషాధిక్య పునాదులపై నిర్మించబడ్డ భారతీయ సమాజమే.ఆ ఆధిపత్య భావజాలమే ప్రధాన అవరోధంగా మారి బాలికల జననాన్ని అడ్డుకుంటుందనేది నిర్వివాదాంశమే. మనుధర్మస్మృతి ఆలంబనగా పుత్రులే వంశోద్ధారకులంటూ,మరణానంతరం వారు చితికి నిప్పంటిస్తేనే పుణ్యలోకాలు లభిస్తాయనీ లేనిపక్షంలో పున్నామ నరకం తప్పదనే భావజాలమొకవైపు, పెరిగి పెద్దదైంతర్వాత పరాయి ఇంటికి వెళ్లి అక్కడే జీవితాంతం గడుపుతూ అత్తారింటి సేవకే అంకితమయ్యే స్త్రీలు, పుట్టింటికి వరకట్నం రూపంలో అప్పులకు కారణమవుతారే తప్ప కుటుంబ అభివృద్ధికి ఏమాత్రం దోహదపడరనీ, ఫలితంగా వారు కుటుంబానికి ఆస్తిగా ఏనాడూ మారరనే భావన మరోవైపు, కుటుంబాలలో బాలికల పుట్టుకతోపాటు వారి శారీరక, మానసిక ఎదుగుదలకు అవసరమైన పోషణకు అడ్డొస్తున్నాయి.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానం పిండస్థ దశలోనే గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం చేసే స్కానింగ్ పరీక్ష అయిన ప్రి కన్సీవ్ అండ్ ప్రి నాటల్ దయాగ్నోసిస్ టెస్ట్ గర్భస్థ శిశువులకు ఆరోగ్యాన్ని ప్రసాదించే అపూర్వమైన వరంగా భావించక తప్పదు. కాని ఆచరణలో వ్యాపార దృక్పథంతో వ్యవహరిస్తూ వైద్య రంగంలో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు డబ్బుల కోసం దొడ్డిదారిన గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను చేస్తున్న నేపథ్యంలో పరీక్షలో పిండంగా ఉన్నది బాలికేనని నిర్ధారించిన మరుక్షణమే గర్భస్రావంతో అత్యంత కిరాతకంగా భ్రూణహత్యకు గురవుతూ బాలికలపట్ల శాపంగా మారుతుందని చెప్పక తప్పదు.ఈ అత్యంత హేయమైన హత్య నిస్సహాయురాలైన స్త్రీ గర్భంలోనే జరుగుతోంది. దానికి అత్తరూపంలో ఉన్న మరో స్త్రీ ఒత్తిడే ప్రధాన కారణంగా మారుతోంది. సదరు అమానవీయ చర్యపై కనీసం ఫిర్యాదు కూడా చేసే సాహసం చేయడానికి భయపడే మరో స్త్రీ అసహాయత కూడా దీనికి తోడవుతున్న నేపథ్యంలో ముగ్గురు స్త్రీలపై ఒత్తిడితో తల్లిగర్భంలోనే గర్భస్థ శిశువులపై పురుష ప్రపంచం కొనసాగిస్తున్న పాశవికహత్యాకాండ మానవతా వాదుల గుండెల్ని చిదిమేస్తోంది.నిజానికి గర్భస్థశిశువు ఏదైనా రోగంబారినపడి దాని ఎదుగుదల ఆగినప్పుడుసదరు రుగ్మతను శోధించడం కోసం మాత్రమే స్కానింగ్ చేయాల్సి ఉంటుందని వైద్యశాస్త్ర విలువలు తెలియచేస్తున్నాయి. ఈ క్రమంలో సదరు స్కానింగ్‌లో గర్భస్థశిశు లింగనిర్ధారణచేయడానికి ససేమిరా వీల్లేదు. మెడికల్ ఎథిక్స్ ప్రకారం కూడా ఏ గైనకాలజిస్ట్‌గాని, రేడియాలజిస్ట్ కానీ స్కానింగ్ సెంటర్



గాని గర్భస్థ శిశులింగ నిర్ధారణ చేసి బాలికో లేదా బాలుడోనని తల్లిదండ్రులకు చెప్పడానికి వీల్లేదు.ఆధునిక వైద్యశాస్త్ర విజ్ఞానంలో భాగంగా గర్భస్థశిశు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసం మానవ మేధస్సు కనుగొన్న వైద్యపరికరాలలో ఓ వినూత్న పరికరమే అల్ట్రాసౌండ్ స్కానింగ్ మెషిన్.తల్లిగర్భంలో పిండంగా ఉన్న గర్భస్థ శిశువులు మానవ శరీర నిర్మాణ శాస్త్రంప్రకారం ఎదుగుతున్నాయో లేదో తెలుసుకోవడంకోసం స్కానింగ్ తప్పని సరైనప్పుడు స్త్రీ వైద్యనిపుణుల రిఫరెన్స్ ప్రకారమే స్కానింగ్ సెంటర్లలో గర్భిణీస్త్రీలకు స్కానింగ్ చేయడం పరిపాటి.రోగాన్ని శాస్త్రీయమైన పద్ధతిలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కనుక్కోవడంద్వారా సదరు రోగంపై మెరుగైన చికిత్సతతో పోరాడే అద్భుతమైన అవకాశాన్నిస్తున్న ఈ స్కానింగ్ మిషన్లను ప్రభుత్వ, ప్రైవేట్, కార్పొరేట్ వైద్యసంస్థలు అనివార్యంగా తమ స్కానింగ్ సెంటర్లలో నెలకొల్పక తప్పడం లేదు. కాని ఆచరణలో మాత్రం మెజారిటీ వైద్యసంస్థలు, స్కానింగ్ సెంటర్లు గర్భస్థ శిశువు ఆరోగ్యస్థితిని తెలుసుకోవడం కోసంకాకుండా తమ డబ్బుల సంపాదన కోసమే గర్భస్థ శిశువుల లింగనిర్ధారణ చేసి తల్లిదండ్రులకు తెలియచేస్తున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. కొన్ని చోట్ల గర్భస్థ శిశులింగనిర్ధారణ కోసం తల్లిదండ్రులు హాస్పిటల్స్‌పై స్కానింగ్ సెంటర్లపై భౌతిక దాడులకు పాల్పడుతుండడం బాధాకరం. ఫలితంగా గర్భస్థ శిశువులు బాలికలేనని నిర్ధారణ జరిగినతక్షణమే అబార్షన్ల రూపంలో భ్రూణహత్యలకు పూనుకుంటున్నారు. మానవజాతి మనుగడ పట్ల మహోపద్రవంగా మారిన ఈ గర్భస్థ శిశు హత్యాకాండను ఆపాలనే దృఢసంకల్పంతో ప్రభుత్వం 1994లోనే ఓ సమగ్ర చట్టాన్ని రూపొందించడం జరిగింది. ఈ చట్టాన్నిఉటంకిస్తూ అన్ని హాస్పిటల్స్, స్కానింగ్ కేంద్రాల్లో ఈ చట్ట ఉల్లంఘనపై పెద్దమొత్తంలో విధించబోయే జరిమానాలు, కఠిన శిక్షలు తెలియచేస్తూ హెచ్చరికల బోర్డులు పెట్టాలని ఆదేశాలివ్వడం గమనార్హం. కానీ స్కానింగ్‌సెంటర్ల యజమానులు చట్టాన్నియథేచ్ఛగా ఉల్లంఘించడంతోపాటు మెడికల్ ఎథిక్స్‌ను తుంగలో తొక్కుతున్నారు.గర్భస్థ శిశుదశ నుండే జెండర్ వివక్షతో పోరాడుతున్న మహిళలు తమ పెంపకంలోనూ, పోషణలోనూ కుటుంబంలో అత్యంత దురదృష్టకరమైన వివక్షకు గురైనా తిరుగులేని పోరాటపటిమతో వాటన్నింటిని తోసిరాజంటూ ఓవైపు తల్లిగా,అత్తగా కూతురుగా, కోడలుగా కుటుంబపరమైన తమ సామాజిక బాధ్యతను విజయవంతంగా నిర్వర్తిస్తూనే మరోవైపు అత్యున్నత విద్యను ఆర్జిస్తూ బ్యాంకింగ్, బీమా లాంటి సేవా రంగాలతోపాటు కార్పొరేట్ రంగంలో శాస్త్ర సాంకేతిక రంగాలలో, రోదసీలో, క్రీడల్లో, రాజకీయ రంగంలో, పాలనా రంగంలో చివరకు సైన్యంలో సైతం అత్యున్నతస్థాయి ఉద్యోగాలు చేస్తూ పురుషులకు తామేమాత్రం తీసిపోమనే సత్యాన్ని రుజువు చేసుకుంటూ విజేతలుగా తమను తాము ఆవిష్కరించుకోవడం అభినందనీయమే. ఓవైపు సాంప్రదాయ ఉక్కు కౌగిలిలో చిక్కి విలవిల్లాడుతూ, మరోవైపు మనీఆకర్షణతో మానవీయ విలువలను సమాధి చేస్తున్న ఈ భ్రూణహత్యల తంతు ఆధునిక సమాజంలో పెట్రేగిపోవడానికి ప్రధానమైన కారణం నేటికీ మహిళలు అత్యంత హేయమైన జెండర్ వివక్షతో ద్వితీయ శ్రేణి పౌరులుగా కొనసాగుతుండడమేనని చెప్పక తప్పదు. అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా దూసుకెళ్తున్న మహిళలను గౌరవిస్తూ స్త్రీ పురుషుల నిష్పత్తిని అభిలషణీయమైన స్థాయికి చేరుకునేలా చర్యలు తీసుకోవాలి. లేనిపక్షంలో మహిళల కొరతతో ఒక స్త్రీతో ఒకరికంటే ఎక్కువ మంది పురుషులు వైవాహిక బంధాన్ని పంచుకునే విపత్కర పరిస్థితులు సృష్టించబడి, సంఘజీవనం విధ్వంసానికి గురయ్యే ప్రమాదం లేకపోలేదు. భ్రూణహత్యలను నిరోధించే బాధ్యత ప్రభుత్వానిదేనని భావించకుండా కుటుంబమేకేంద్ర బిందువుగా పౌర సమాజం కూడా ఈ సామాజిక రుగ్మతపై ఓ నిర్మాణాత్మకమైన పోరాటానికి పూనుకోవాల్సిందే. ఇది జరిగినప్పుడే స్త్రీపురుషుల సమానవత్వంతో ఓఆదర్శ సమాజ నిర్మాణం జరుగుతుందని ప్రజలూ,ప్రజాస్వామికవాదులూ కలగంటున్నారు. మరోవైపు ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన గ్లోబల్ గోల్స్‌లో ఐదవదైన లింగ సమానవత్వం, మహిళా సాధికారత సాధ్యం కావాలంటే పాలకులు ఈ అమానవీయమైన పిండస్థ శిశు హత్యలనుససేమిరా జరగకుండా అవసరమైన, చట్టపరమైన చర్యలను తీసుకోక తప్పదు. మహిళలపై వివక్ష చూపకుండా వారికిసమాన హక్కులను కల్పించినప్పుడు ఏ దేశ జిడిపిలోనైనా ఇరవైశాతం వృద్ధి సాధ్యమవుతుందని ప్రపంచబ్యాంకు స్పష్టంగా చెప్తున్నవేళ మహిళలకు పుట్టుకలోనే సమాన హక్కులు లేకుండా చేస్తున్న భ్రూణహత్యలను నిరోధించడంతోపాటు మహిళలపై పెచ్చుమీరుతున్న అమానవీయ హింస,లైగింక దాడులను అరికట్టడానికి ప్రభుత్వాలు అన్నిచట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ●

# ఉద్యోగుల భద్రత యజమానుల బాధ్యత

డి.జె.మోహన్‌రావు

మనదేశంలో ప్రతి సంవత్సరం మార్చి నాలుగు నుండి పది వరకు జాతీయ భద్రతా వారోత్సవాలు జాతీయ భద్రతా మండలి (నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ యన్.యస్.సి) ఆధ్వర్యంలో నిర్వహించబడతాయి. కార్యాలయ భద్రత, మానవ ఆరోగ్య భద్రత, పర్యావరణ భద్రతతో సహా అన్ని రంగాల్లో భద్రతా ప్రమాణాలు గురించి అవగాహన కల్పిస్తారు. సామాజిక, పాలన ఎక్సలెన్స్‌కోసం సేఫ్టీ లీడర్‌షిప్‌పై దృష్టి పెట్టండి అనే థీమ్ ఈ సంవత్సరం తీసుకోబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు, యజమానుల సంస్థలు, కార్మిక సంఘాలు, సంబంధిత సంస్థల సహకారంతో భారత ప్రభుత్వ కార్మిక,ఉపాధిమంత్రిత్వశాఖ 1965 డిసెంబరు 11 నుండి 13 వరకు ఢిల్లీలో నిర్వహించిన పారిశ్రామిక భద్రతపై మొదటి సదస్సు ధృవీకరించింది. జాతీయ రాష్ట్ర భద్రతా మండలి ఏర్పాటుకు అనుకూలంగా నిర్ణయం తీసుకున్నారు. జాతీయ స్థాయిలో భద్రత, ఆరోగ్యం, పర్యావరణంపై స్వచ్ఛంద ఉద్యమాన్ని రూపొందించడానికి, అభివృద్ధి చేయడానికి, కొనసాగించడానికి 1966 మార్చి 4న భారత ప్రభుత్వ కార్మిక మంత్రిత్వశాఖ జాతీయభద్రతా మండలిని ఏర్పాటు చేసింది. ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమం 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలలో ఒకటైన పరిశ్రమ,ఆవిష్కరణ, మౌలిక సదుపాయాలు అనే లక్ష్యాన్ని సాధించడానికి నేషనల్ సేఫ్టీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రాధాన్యత ఇస్తుంది. ప్రాణ నష్టం, మానవ బాధలను నివారించడానికి, తగ్గించడానికి ఇది ప్రధానంగా అగ్నిభద్రత, విద్యుత్ భద్రత, నిర్మాణ భద్రతతో సహా భద్రతా ఆడిట్, ప్రమాద అంచనా డిజైన్, ఇంజినీరింగ్ సమస్యల అధ్యయనం అత్యవసర నిర్వహణ ప్రణాళిక, సేఫ్టీ రేటింగ్ సిస్టమ్ రంగాలలో కన్సల్టెన్సీ సేవలను అందిస్తుంది. ఒకదేశం ఆర్థికాభివృద్ధికి అక్కడ పరిశ్రమలు ఊతం ఇస్తాయి. ఒక పరిశ్రమల లేదా సంస్థలో పనిచేస్తున్న కార్మికులు లేదా ఉద్యోగులు అన్నివిధాలుగా భద్రంగా ఉంటే నాణ్యమైన ఉత్పత్తి లేదా సేవలు అందుబాటులోకి వస్తాయి.గాయాలు, ప్రమాదాలు లేని పనివాతావరణం ఉద్యోగులను ఆకర్షిస్తుంది. ఉత్పాదకతను మెరుగుపరచడానికి సురక్షితమైన పని వాతావరణాన్ని సృష్టించడం యాజమాన్యాలబాధ్యత.ఎక్కడైనా భద్రత,ముందు జాగ్రత్త చర్యలు అత్యంత ప్రాధాన్యతనిస్తాయి.ధైర్యాన్ని, సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి మంచి సురక్షితమైన పని వాతావరణాన్ని నిర్వహించడానికి ఉద్యోగుల భద్రతముఖ్యం.ఇది కంపెనీ వృద్ధికి, లాభదాయకతకు దోహదంచేస్తుంది. భద్రతకు ప్రాధాన్యత ఉన్నప్పుడు ఉద్యోగి పనితీరు,కంపెనీ వృద్ధిలో బూస్ట్‌ను చూస్తాం.ఉద్యోగుల భద్రత అనేది కార్మికుల భద్రతను నిర్ధారించడానికి కార్యాలయంలో సురక్షితమైన పరికరాలు, సురక్షితమైన విధానాలను చేర్చడం ద్వారా ఉద్యోగులకు సురక్షితమైన పని వాతావరణాన్ని అందించడాన్ని సూచిస్తుంది.ఉద్యోగులకు భద్రతా విధానాలులేకపోవడం చట్టపరమైన,ఆర్థిక పరిణామాలను కలిగి ఉంటుంది. ఉద్యోగులు, యజమానులు ఇద్దరికీ సురక్షితమైన పని వాతావరణం అవసరం. కార్యాలయాల్లో భద్రతను కలిగి ఉండటం ఉద్యోగులందరి హక్కు. ●

# ప్రజావాక్కు



## ఎస్జీటీ ఉపాధ్యాయులకు పరీక్ష విధులు వద్దు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రాథమిక పాఠశాలలో అధిక భాగంస్కూళ్లలో ఒకరులేదా ఇద్దరు ఎస్జీటీ ఉపాధ్యాయులు పనిచేస్తున్నారు. ఈ ఎస్జీటీ ఉపాధ్యాయులకు మార్చ్, ఏప్రిల్‌నెలల్లో ఇంటర్మీడియేట్ పరీక్షల ఇన్విజిలేషన్ డ్యూటీలు,పదవ తరగతి పరీక్షల ఇన్విజిలేటర్,స్పాట్ వాల్యూయేషన్ విధులు కేటాయిస్తున్నారు. అందువల్ల ప్రాథమిక పాఠశాలలు సింగిల్ టీచర్స్ స్కూల్స్ అవుతాయి. దీంతో ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతున్నది. ఇదిగమనించిన రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ఇంటర్మీడియేట్ పరీక్షల విధుల నుంచి ఉపాధ్యాయులను తొలగించి ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకాలులేకుండా చేశారు. రాబోవు రోజుల్లో ఎస్జీటీ ఉపాధ్యాయులను పదవ తరగతి పబ్లిక్ పరీక్షల విధులకు ఉపయోగించడం వల్ల ఆయా ప్రాథమిక పాఠశాలల్లో విద్యాబోధనకు ఆటంకం కలుగుతుంది.

-వాసిలి సురేష్, నెల్లూరుజిల్లా

## అతని కంటే ఘనుడు

చిరంజీవి తాను స్థాపించిన ప్రజారాజ్యం పార్టీని నడిపించలేకపోయారు.ఎన్నికలలో గెలిపించలేకపోయారు. ఆ తరువాత కాంగ్రెస్‌పార్టీలో చేరి ఆపార్టీకి కూడా ఉపయోగపడలేకపోయారు. ఇక చేసేదేమీలేక రాజకీయాల నుంచి తప్పుకుని మళ్లీ సినిమాల్లో నటిస్తూ బిజీ అయిపోయారు. చిరంజీవి తమ్ముడు తాను పోటీచేసిన రెండు చోట్లా దారుణంగా ఓడిపోయారు.అయితే ఏంటి?2024 ఎన్నికలలో తన తఢాకా చూపిస్తానంటున్నారు. జగన్‌పై నిత్యం విమర్శలు చేస్తూ దూసుకుపోతున్నాడు. జగన్‌మోహన్ రెడ్డిని ఓడించడం, జనసేనను గెలిపించటమే పవన్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకుసాగిపోతున్నారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## జోలికి పోకూడదు

మత్తుపదార్థాలవాడకంతో మెదడునియంత్రణ కోల్పోతుంది. నేరాలకు పాల్పడే పరిస్థితి ఏర్పడుతుంది. ఒకసారి వినియోగించినా ప్రమాదమే. దాన్నుంచి బయటపడటం ఎవరికి సాధ్యంకాదు. మాదకద్రవ్యాలకు ఎవరూ బానిసలు కాకూడదు. బానిసలుగా మారితే జీవితాలే దుర్భరమవుతాయి. ఎవరూ వాటి జోలికి పోకూడదు.

-మా.శ్రీ.రాజు, పాల్వంచ

## అధికార యావ

తెలంగాణ శాసనసభ ఎన్నికల ప్రచారంకోసం ఢిల్లీనుంచిబిజెపి అగ్రనేతలు,ఆ పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు ఒకరి తరువాత మరొకరు రాష్ట్రానికి క్యూకట్టారు.తమ పార్టీని గెలిపించుకోవటం కోసం ఎన్నో ప్రయత్నాలు చేశారు. టక్కుటమార గజకర్ణ,గోకర్ణ విద్యలెన్నిటినో ప్రదర్శించారు. అప్పటి బిఆర్ఎస్ సర్కార్‌ని తీవ్ర పదజాలంతో విమర్శించారు. తమ పార్టీ అధికారంలోకి వచ్చేస్తోందన్న ప్రసంగాలు చేశారు. అదంతా అయిపోయింది. ఇక ఇప్పుడు లోక్‌సభ ఎన్నికల హడావుడి మొదలయింది. ఢిల్లీ నుంచి బిజెపి అగ్రనేతలు, ఆపార్టీ ముఖ్యమంత్రులు మరొకసారి రాష్ట్రానికి రావటానికి రెడీ అవుతున్నారు. ఆ పార్టీకి చెందిన రాష్ట్ర నాయకులు చాలా రోజుల క్రితమే విజయం పేరుతో గ్రామాల్లో, నగరాల్లో పట్టణాల్లో తిరుగుతూ ప్రచారం చేసుకోవడం మొదలు పెట్టారు. ఇదే పాదయాత్రలు, బస్సుయాత్రలు, రథ యాత్రలుచేస్తూ పార్టీగెలుపు కోసంతీవ్రంగా ప్రయత్నిస్తున్నారు.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## హిందీ అభ్యర్థులకు న్యాయం చేయాలి

డిఎస్సీ ఉపాధ్యాయ నియామకాలకు కావలసిన విద్యార్హులకు సంబంధించి తెలంగాణ విద్యాశాఖ జీవో ఎంఎస్‌ను విడుదల చేసింది. ఇందులో హిందీ ఉపాధ్యాయులకు సంబంధించిన విద్యార్హతలలో హిందీకోర్సులను పేర్కొనకపోవడం వల్ల వేలాది హిందీ పండిత అభ్యర్థులు డిఎస్సీ రాయడానికి అవకాశం కోల్పోతున్నారు.వాస్తవానికి ప్రభుత్వమేహిందీ పండిత శిక్షణకు హిందీకోర్సులు అయినటువంటి విద్వాన్, ప్రవీణ,ఇతర కోర్సులను అర్హతగా పేర్కొని ఇప్పుడు వారిని అనర్హతగా పేర్కొనడం వల్ల వేలాది హిందీ అభ్యర్థులకు జీవో ఎంఎస్ శాపంగా మారింది.అందరిని డిఎస్సీ రాయడానికి అర్హులుగా పేర్కొని వారికి న్యాయం చేయాలి.

-జాకీర్ పాషా, మహబూబ్‌నగర్‌జిల్లా

## బస్సు షెల్టర్లకు పేర్లు పెట్టాలి

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఉన్న సిటీబస్సు ప్రయాణికుల కోసం నగరవ్యాప్తంగా బస్సు షెల్టర్లు ఏర్పాటు గావించబడినవి. ప్రయాణికులకు ప్రదేశం ప్రాంతం తెలియక అయోమయానికి గురి కావాల్సి వస్తుంది. ఈ షెల్టర్లకు ప్రదేశం, ప్రాంతం సూచించే పేర్లతోపాటు ఇరుపక్కల ఉన్నప్రదేశం, ప్రాంతం సూచికలు ఏర్పాటు చేస్తేచేరవలసిన గమ్యస్థానాల గురించి అవగాహన కలుగటమే కాకుండా ప్రస్తుతం ఉన్న ప్రదేశం గురించి తెలుస్తుంది.

-దండంరాజు రాంచందర్ రావు, పాతబోయినపల్లి

# శాస్త్ర జ్ఞానాభివృద్ధే దేశానికి ఊపిరి


డా।। కత్తి పద్మారావు

భారతదేశంలో శాస్త్రజ్ఞాన ఉద్యమం ఊపందుకుంది. దానికి కారణం దేశంలో పెరుగుతున్న విద్యాస్ఫూర్తి. శాస్త్రజ్ఞానాభివృద్ధి మనదేశఆర్థిక సంపదకు జీవనాడి అవుతుంది.నేడువిద్యార్థులలో శాస్త్రజ్ఞానం పట్ల ఎంతోఆసక్తి పెరుగుతుంది. భారతదేశంలో అనాధిగా భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం, జీవశాస్త్రం, వృక్షశాస్త్రం, జంతుశాస్త్రం అభివృద్ధి చెందుతున్నాయి. భారత దేశంలో జ్ఞానం అంటే ఆధ్యాత్మికం అనుకుంటున్నారు.అది సరైన ఆలోచనకాదు. మనంమనల్ని సరిగా నిర్మించుకోవాలంటే భౌతికవాద అవగాహనే ముఖ్యమైంది. జ్ఞానేంద్రియాలకు పదును పెట్టడం అంటే మనలో ఉన్న ఒక జిజ్ఞాసను మేల్కొల్పవలసి ఉంది. ప్రతి మనిషిలో ఒక వివేచనాపరుడు ఉంటాడు.ఒక జిజ్ఞాసువు, ఒక తాత్వికుడు ఉంటాడు. ఓ కళాకారుడు, ఓ కవి, ఓ విద్వాంసుడు ఉంటారు. వాళ్లను నిద్రలేపాలి. వారికి కావాల్సిన ఉపపత్తులు ఇవ్వగలగాల్సి ఉంది. ప్రతి తల్లితండ్రి నా కొడుకు గొప్ప ఇంజినీర్, డాక్టర్, ఐఎఎస్, ఐపిఎస్ కావాలి అనుకోవడం సహజ విషయమైతే ప్రతి మనిషిలోనూ ఉండే సహజ గుణాల గురించిఅవగాహన కలగాలంటే భారతీయ తత్వశాస్త్రంలోని చార్వాక, సాంఖ్య, జైన, బౌద్ధదర్శనాలు చదవ వలసి ఉంది.మనిషిలో ఎక్కువప్రతిభలు నిక్షిప్తమై ఉంటాయి. వాటిని బయటకు తీయకుండా క్రోధము,మాత్సర్యం, బీభత్సం, ద్విగుణాలను ఉద్దీపన చేయడంవలన వారు నేరస్తులవుతున్నారు. మరొక మనిషిని పీడించే గుణాలు వస్తున్నాయి. భారతదేశంలో శాస్త్రజ్ఞానాభివృద్ధికి విద్యార్థుల్లో ఉన్న ఆసక్తికి తగిన నిధులు కేటాయించడంలేదు. ఈ నిధులు కేటాయించడమే కాక అన్ని జిల్లా,మండల, గ్రామ,కేంద్రాలలో విజ్ఞాన మందిరాలు నిర్మించవలసిన అవసరం ఉంది. మరోపక్క కేంద్ర ప్రభుత్వం విద్యార్థుల శాస్త్రీయ జ్ఞానానికి భిన్నంగా పాఠ్యాంశాలలో డార్విన్, పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం ఆందోళన కలిగించే విషయం. ఈ విషయంగా శాస్త్రజ్ఞానాన్ని బోధించే ఉపాధ్యాయులు,అధ్యాపకులు ఆందోళన చెందుతున్నారు. ఈ లక్ష్యంతోనే జాతీయ విద్యావిధానం 2020 సైతం పాఠశాల విద్యలోపాఠ్యాంశాల సవరణలు చేయవచ్చునని సూచించింది.పాఠశాల విద్యను నవీకరించడానికి జాతీయ విద్యాపరిశోధన శిక్షణమండలి ఎప్పటికప్పుడు అవసరమైన సలహాలు, సూచనలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అందిస్తుంది. కొవిడ్ అనంతరం విద్యార్థులపై భారాన్ని తగ్గించడానికి పాఠ్యాంశాల హేతుబద్ధీకరణ కసరత్తు జరిగింది. ఈక్రమంలో పదోతరగతి విజ్ఞానశాస్త్ర పాఠ్య పుస్తకం నుంచి చార్లెస్, డార్విన్ జీవపరిణామ సిద్ధాంతాన్ని ఎన్‌సిఇఆర్‌టి తొలగించింది. దేశవ్యాప్తంగా ప్రముఖ వైజ్ఞానిక సంస్థలు,ఆచార్యులు,శాస్త్రవేత్తలు, అధ్యాపకులు దానిపై తమ నిరసన తెలిపారు.ఏ దేశంలో అయితే లైబ్రరీలు పరి



శోధనా కేంద్రాలు, సైన్స్‌ల్యాబ్‌లు విజ్ఞానమందిరాలు ఉంటాయో ఆ దేశంలో ఎక్కువ మంది శాస్త్రవేత్తలు తత్వవేత్తలు పరిశోధకులు ఆవిర్భవిస్తారు. ప్రపంచాన్ని మార్చే శాస్త్ర జ్ఞానాన్ని అందిస్తారు.అందుకే లండన్ మ్యూజియమ్ లైబ్రరీలోనే మార్క్స్ ప్రపంచాన్ని మార్చే సూత్రాలు అందించారు. ఇకపోతే భౌతికవాద, పరిణామవాద సిద్ధాంతాల వల్ల దేశం అభివృద్ధి చెందుతుంది. ఒక్క సౌరఇంధన శాఖలోనే ఎంతో అభివృద్ధి మనకు కనిపిస్తుంది. ఈ విషయాన్ని శాస్త్ర జ్ఞాన విశ్లేషకులు ఇలా వివరించారు.2010 జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ 'సోలార్ మిషన్' ఆ తరువాత 'సోలార్ఎనర్జీ కార్పొరేషన్ ఆఫ్ ఇండియన్'ను స్థాపించింది. ఫలితంగా ప్రస్తుతం 61.97 వేల మెగావాట్ల సౌరవిద్యుత్‌ను ఉత్పత్తి చేస్తున్నది. ఆ రంగంలోనే భారత్‌ప్రపంచంలోనే 4వ స్థానాన్ని ఆక్రమించింది. 2030నాటికి ఈ సామర్థ్యాన్ని 2.8లక్షల మెగావాట్లకు పెంచుకోవాలని సంకల్పించింది. సూర్యకాంతిని పగటిపూట ఒడిసిపట్టి, నిల్వ చేసుకొని రాత్రివేళ్లలో వాడుకోవాలి. సౌర విద్యుత్‌ను బ్యాటరీల్లో నిల్వచేసుకునే సౌలభ్యం అందుబాటులో ఉన్నా అందుకు భారీగా ఖర్చవుతోంది.ఈ సమస్యకు ప్రధాని మోడీ 2018 లో అంతర్జాతీయ సౌర కూటమి సమావేశ సందర్భంగా మేలిమి పురస్కారం సూచించారు. 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్' భావనతో దేశాలన్నీ ముందడుగు వేయాలని ఆయన ఉద్బోదించారు. ప్రపంచ దేశాలు ఎప్పుడైనా ఎక్కడైనా వాడుకునే విధంగా సౌర విద్యుత్ కేంద్రాలను అనుసంధానిస్తూ అంతర్జాతీయ విద్యుత్‌సరఫరా లైన్‌ను నిర్మించాలని ప్రధాని సూచించారు. ఇప్పటికీ ఈ విధానాన్ని 37 దేశాలు అనుసరిస్తున్నాయి. భారత్‌కు, నేపాల్, శ్రీలంక, భూటాన్,బంగ్లాదేశ్, మయన్మార్‌లతో కూడిన విద్యుత్ సరఫరా వ్యవస్థ ఉంది. కేంద్ర పునరుత్పాదక ఇంధన వనరుల మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో 2019లో ఏర్పాటైన ప్రత్యేక కమిటీ నివేదికను అనుసరించి 140దేశాల మధ్య సౌర విద్యుత్ పరస్పర సరఫరానిమిత్తం అంతర్జాతీయ లైన్ ఏర్పాటు చేయాలని సూత్రప్రాయంగా నిర్ణయించారు.2021 గ్లాస్కోలో జరిగిన కాప్ 26 వాతావరణ సదస్సు సందర్భంగా ఐరోపా, ఆస్ట్రేలియా, ఫ్రాన్స్, అమెరికాలతో కలిసి అంతర్జాతీయ సౌర కూటమిని మరింత ముందుకు తీసుకువెళ్లాలని భారత్ పిలుపునిచ్చింది. ప్రపంచ బ్యాంక్ సహకారంతో 'ఒకే సూర్యుడు, ఒకే ప్రపంచం, ఒకే గ్రిడ్'కోసం కార్యాచరణప్రణాళికలను ప్రకటించింది. ఆ మేరకు 2022లో జరిగిన ప్రపంచ సౌర సాంకేతిక సమ్మేళనంలో భారత్ అవగాహన ఒప్పందం కుదుర్చుకుంది. సైన్స్ మరొక పక్క అభివృద్ధి చెందుతున్న సందర్భంలో భారత దేశంలో పర్యావరణ విప్లవానికి కూడా ఈ శాస్త్రీయ అభివృద్ధి దోహదం చేస్తుందని పరిశోధకులు చెబుతున్నారు. ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటూ 2017-22 మధ్య సగటు అంతర్జాతీయ పరిశోధనాభివృద్ధి 22 శాతం నుంచి అది 54 శాతం భారత్‌లో చేరింది. అల్పర్ డాడ్జర్ శాస్త్రీయ సూచీ 2023లో అగ్రశ్రేణిలో ఉన్న రెండు శాతం అగ్రశ్రేణి శాస్త్రవేత్తలలో అమెరికన్లు 4,935 మంది 2023 భారత్‌లో ప్రతి లక్షజనాభాకు 255మంది శాస్త్ర పరిశోధకులున్నారు. అమెరికాలో ఈ సంఖ్య 4,300. భారత్‌లో పరిశోధనా పత్రాల ప్రచురణ సంఖ్యపెరుగుతున్నా వాటిలో నాణ్యత మరెంతో మెరుగుపడాల్సి ఉంది. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు e-mail: editpage@vaartha.com

# అబార్షన్ మహిళల రాజ్యాంగ హక్కు

## ఫ్రాన్స్ చరిత్రాత్మక నిర్ణయం



**పారిస్, మార్చి 5:** అబార్షన్‌ను మహిళల రాజ్యాంగ హక్కుగా నిర్ణయిస్తూ తీసుకొచ్చిన చరిత్రాత్మక బిల్లును ఫ్రాన్స్ పార్లమెంట్ ఆమోదించింది. ఉభయసభల సంయుక్త సమావేశంలో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. బిల్లుకు మద్దతుగా 780 ఓట్లు రాగా వ్యతిరేకంగా 72 ఓట్లు వచ్చాయి. ఆమోదం అనంతరం సభ్యులంతా లేచి నిలబడి కరతాళ ధ్వనులతో సంఘీభావం తెలిపారు. దీంతో ప్రపంచంలో అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తించిన మొదటి దేశంగా చరిత్ర సృష్టించింది. పలు వర్గాల నుంచి వ్యతిరేకించినా ఇమ్మాన్యుయేల్ మెక్రాన్ వెనక్కి తగ్గలేదు. బిల్లు ఆమోదం పొందడంతో ఫ్రాన్స్ అంతటా సంబరాలు జరిగాయి. పారిస్ వీధుల్లో ఈఫిల్ టవర్ వద్ద సామాజిక కార్యకర్తలు 'మైబాడీ మైఛాయిస్' అనే నినాదాలు రాసి ఉంచిన ప్లకార్డులను ప్రదర్శించారు. అబార్షన్ హక్కులను ఫ్రాన్స్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున మద్దతు లభించింది. చట్టబద్ధత కోసం నిర్వహించిన ఓటింగ్‌లో 80 శాతం మంది మద్దతు తెలిపారు. మేము మహిళలందరికీ సందేశం పంపాం.. మీ శరీరం మీదే.. ఎవరూ మిమ్మల్ని నిర్ణయించలేరు అని ఓటింగ్‌కు ముందు ఫ్రాన్స్ ప్రధాని గాబ్రియేల్ అట్టల్ అన్నారు. అబార్షన్ హక్కు కోసం 1974 నుంచి ఫ్రాన్స్‌లో మహిళలు పోరాడుతున్నారు. కానీ, దీనిపై పెద్దఎత్తున విమర్శలు వచ్చాయి. కానీ, 2022లో అమెరికా సుప్రీంకోర్టు అబార్షన్‌ను రాజ్యాంగ హక్కుగా గుర్తిస్తూ ఇచ్చిన తీర్పు చట్టం చేయడంలో ఫ్రాన్స్‌కు మార్గదర్శకంగా నిలిచింది. ఈ హక్కు అమెరికాలో వెనక్కి తగ్గింది. కాబట్టి ఫ్రాన్స్ ఈ ప్రమాదం నుంచి మినహాయింపు ఇచ్చిందని ఆలోచించడానికి మాకు ఏమీ అధికారం ఇవ్వలేదు అని హక్కుల సంస్థ ఫాండేషన్ డెస్ ఫెమ్మెస్ చైర్మన్ వ్యాఖ్యానించారు. స్త్రీవాదిగా, మహిళగా కూడా చాలా ఉద్వేగంగా ఉందని స్లిమాని అన్నారు. ఫ్రాన్స్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 34లో అబార్షన్‌ను ఆశ్రయించడానికి మహిళకు హామీ ఇచ్చే స్వేచ్ఛ ఉన్న పరిస్థితులను చట్టం నిర్ణయిస్తుంది పార్లమెంట్ ఆమోదించిన బిల్లులో పొందుపరిచారు. ఫ్రాన్స్ ముందంజలో ఉంది అని మెక్రాన్ సెంట్రిస్ట్ పార్టీకి చెందిన పార్లమెంటు దిగువ సభ స్పీకర్ యేల్ బ్రాన్ పివెట్ అన్నారు. దేశంలో అబార్షన్ హక్కుకు పెద్ద ఎత్తున మద్దతు ఉన్నందున రాజకీయ లబ్ధి కోసం మెక్రాన్ దీనిని వాడుకుంటున్నారని అతివాద నేత మెరైన్ లే పెన్ అన్నారు. మేము రాజ్యాంగంలో చేర్చడానికి ఓటు వేస్తాం ఎందుకంటే దానితో మాకు ఎటువంటి సమస్య లేదు. అయితే దీనిని చారిత్రాత్మక చర్య అని పిలవడం అతిశయోక్తి. ఎందుకంటే ఫ్రాన్స్‌లో అబార్షన్ హక్కును ఎవరూ ప్రమాదంలో పడేయరు అని వ్యాఖ్యానించారు.




### పాక్, అఫ్గాన్‌లో హిమపాతం

# డజన్ల సంఖ్యలో మృతులు

**ఇస్లామాబాద్,మార్చి 5:** పాకిస్థాన్‌లో ఇటీవల కురిసిన మంచువాన డజన్ల సంఖ్యలో ప్రజల ప్రాణాలను బలిగొన్నాయి. ఈఘటనలో మృతులు సంఖ్య 36కి చేరింది. మరో 43మంది గాయపడ్డారని డాన్ పత్రిక పేర్కొంది. మృతుల్లో 22 మంది వరకు చిన్నారులున్నారు. చాలా మంది మంచు పెళ్లల కింద చిక్కుకుపోయి చనిపోయినట్లు అధికారులు చెబుతున్నారు. సాధారణంగా మార్చిలో పాక్ మార్చిలో పాక్ పశ్చిమ, ఉత్తర భాగాల్లో వేడి ఉక్కపోత అధికంగా ఉంటుంది. పర్యావరణ మార్పుల్లో భాగంగానే ఇలా జరిగినట్లు వాతావరణ శాఖ మాజీ డైరెక్టర్ జనరల్ ముస్తాక్ అలీషా వెల్లడించారు. కొన్ని క్షణాలపాటు వడగళ్ల వాన పడటం, సాధారణమే.కానీ, ఈసారి 30 నిమిషాల పాటు అది కొనసాగడం ఆశ్చర్యకరంగా ఉందని పేర్కొన్నారు. బజార్, మలనకండ్, స్వాత్,ఖైబర్, పెషా వర్, లక్కీ మర్వాత్,చిత్రాల్,మర్దాన్ ప్రాంతాల్లో దీని తీవ్రత నమోదైంది. బజార్‌లో అధికారులు నష్టాన్ని అంచనా వేసే కార్యక్రమం మొదలు పెట్టారు. గత 25 ఏళ్లలో ఖైబర్ ప్రాంతంలో ఒక్కసారి మాత్రమే హిమపాతం చూశామని స్థానికులు చెబుతున్నారు. తాజాగా గడగళ్ల వానకారణంగా ఖైబర్, బోచిస్థాన్ ప్రావిన్సుల్లో 150ఇళ్లు ధ్వంసం కాగా.. దాదాపు 500 గృహాలు పాక్షికంగా దెబ్బ తిన్నాయి. ఇక్కడ కొన్ని జిల్లాకు విద్యుత్తు సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. ఇక అఫ్గానిస్థాన్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడ 39మంది మరణించగా మరో 30 మంది గాయపడినట్లు సమాచారం. దీనిపై అక్కడి ప్రతిస్పందన నిర్వహణశాఖ ప్రతినిధి జనాన్ సయిక్ మాట్లాడుతూ 637 ఇళ్లు కూలిపోగా .. 14,000 పశువులు మరణించాయన్నారు. 2022లో పాకిస్థాన్‌లోని ప్రముఖ హిల్‌స్టేషన్ ముర్రేలో భారీగా మంచు కురిసిన 22మంది మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ ప్రాంతాన్ని ఒక్క రాత్రిలోనే నాలుగు అడుగుల మేర మంచు దుప్పటి కప్పేసింది.

# జ్ఞానవాపిలో శివలింగానికి పూజలపై 8 వారాల్లో తేల్చండి

## అలహాబాద్ హైకోర్టు



**లక్నో, మార్చి 5:** జా'నవాపి మసీదు ప్రాంగణంలో మే 2022న గుర్తించిన శివలింగానికి పూజలు విషయంలో ఎనిమిది వారాల్లోగా నిర్ణయం తీసుకోవాలని వారణాసి జిల్లా కోర్టును అలహాబాద్ హైకోర్టు ఆదేశించింది. వారణాసిలోని కాశీ విశ్వనాథుడి ఆలయానికి సమీపంలోని జా'నవాపి మసీదును హిందూ ఆలయంపై నిర్మించినట్లు ఇటీవల ఆర్కియాలాజికల్ సర్వే నివేదిక స్పష్టం చేసిన విషయం తెలిసిందే. మసీదు వాజుఖానాలో శివలింగం ఆకారం బయటపడటంతో దానికి పూజలు నిర్వహించేందుకు అనుమతించాలని హిందూ పక్షాలు కోర్టును ఆశ్రయించాయి. భోగం, ప్రసాదం, శయనహారతి, మంగళహారతి, దుగ్ధ అభిషేకం, దండలు వేయడం, కీర్తనలతో సహా శివలింగాన్ని ఆరాధించడంలో అంజుమన్ ఇంతేజామియా మసీదు జోక్యం చేసుకోకుండా నిరోధించడంపై శాశ్వత నిషేధం విధించాలని కోరుతూ వారణాసి సివిల్ జడ్జి ముందు వివేక్ సోని, మరో వ్యక్తి పిటిషన్ వేశారు. ఈ పిటిషన్ 2022 నుంచి పెండింగ్‌లో ఉందని, విచారణను త్వరగా పూర్తి చేసేలా ఆదేశాలు ఇవ్వాలని ఇరువురూ అలహాబాద్ హైకోర్టుకు వెళ్లారు. దీనిపై విచారణ చేపట్టిన జస్టిస్ మనీశ్‌కుమార్ నిగమ్ ఉత్తర్వులు వెలువరించారు. ఇక జా'నవాపి మసీదును నిర్మిం చడానికి ముందు అక్కడ ఒక హిందూ దేవాలయం ఉండేదని ఆ ప్రాంగణంలో సర్వే నిర్వహించాలని నిరుడు జులైలో వారణాసి జిల్లా కోర్టు ఎఎస్ఐను ఆదేశించింది. దీంతో నాలుగు నెలల పాటు శాస్త్రీయంగా అధ్యయనం చేసి పురాతన శిథిలాలు, కళాఖండాలు, శాసనాలు, శిల్పాలు వంటి వాటిని పరిశీలించి ఎఎస్ఐ నివేదిక తయారు చేసింది. వీటన్నింటిని పరిశీలించిన తర్వాత ప్రస్తుతం ఉన్న నిర్మాణానికి ముందు హిందూ ఆలయం ఉండేదని తేలిగ్గానే నిర్ధారించవచ్చని నివేదికలో పేర్కొంది.



### గాల్లో ఢీ కొన్న రెండు విమానాలు

# ఇద్దరు మృతి

**కెన్యా,మార్చి 5:** రెండు విమానాలు గాల్లో ఢీకొన్న ఘటనలో ఇద్దరు మృతి చెందారు. కెన్యాలోని నైరోబీ జాతీయ పార్కు గగనతలంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం సఫారీలింక్ ఏవియేషన్‌కు చెందిన ఫ్లైట్‌లో ఐదుగురు సిబ్బంది సహా 44 మందితో మంగళవారం ఉదయం నైరోబీలోని విల్సన్ ఎయిర్‌పోర్టు నుంచి టేకాఫ్ తీసుకుంది. అప్పటికే అక్కడి నుంచి బయల్దేరిన ఓ చిన్నపాటి శిక్షణ విమానం గాల్లో చక్కర్లు కొడుతుంది. ఈ క్రమంలో నైరోబీ జాతీయ పార్కు గగనతంలో ఉన్నశిక్షణ విమానాన్ని మరొకటి వచ్చి ఢీ కొన్నట్లు పోలీసులు తెలిపారు. దీంతో చిన్న విమానం నేల కూలగా.. ఒదులోని ఇద్దరు పైలట్లు మృతిచెందినట్లు చెప్పారు. టేకాఫ్ అయిన కొద్ది సేపటికే భారీ శబ్దం వినిపించింది. దీంతో సిబ్బంది వెంటనే ఫ్లైట్‌నువెనక్కి మళ్లించింది. సురక్షితంగా ల్యాండ్ చేశారు. ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు'అని సఫారీలింక్ తెలిపింది. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నట్లు అధికారులు వెల్లడించారు.

# డికె శివకుమార్‌కు సుప్రీం కోర్టులో ఊరట

## అక్రమాస్తుల కేసు



**బెంగళూరు, మార్చి 5:**లోక్‌సభ ఎన్నికలకు ముందు కర్ణాటక ఉపముఖ్యమంత్రి డీకే శివకుమార్‌కు భారీ ఊరట లభించింది. ఆయనపై 2018లో నమోదైన మనీ లాండరింగ్ కేసును సుప్రీం కోర్టు కొట్టి వేసింది.పన్ను ఎగవేత,హవాలా లావాదేవీల ఆరోపణల ఆరోపణలతో ఆయనపై మోపిన అభియోగాలు మనీలాండరింగ్ నిరోధక చట్టం నిబంధనలకు అనుగుణంగా లేవని పేర్కొంది. ఈ కేసుకు సంబంధించి సెప్టెంబర్ 2019లో డీకేను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అరెస్టు చేసిన సంగతి తెలిసిందే.కాంగ్రెస్ సీనియర్ నేత డీకే.శివకుమార్‌తోపాటు ఆయన సన్నిహితుల నివాసాలపై 2017లో ఆదాయ పన్ను శాఖ దాడులు జరిపింది. దేశవ్యాప్తంగా చేసిన ఆ దాడుల్లో భారీ నగదు ఐటీ శాఖ గుర్తించింది. దీంతో రంగంలోకి దిగిన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఆయనపై కేసు నమోదు చేసింది. ఈ క్రమంలో ఈడీ ఇచ్చిన సమన్లు కొట్టి వేయాలని కోరుతూ కర్ణాటక హైకోర్టును డీకే ఆశ్రయించారు. అక్కడ ఆయనకు ఊరట లభించ పోవడంతో 2019లో సుప్రీం కోర్టు తలుపు తట్టారు. ఈ కేసును విచారించిన జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ కేవీ విశ్వనాథన్‌లతో కూడిన ధర్మాసనం.. రికవరీ చేసిన నగదు మనీ లాండరింగ్‌కు సంబంధించిందని నిరూపించడంలో దర్యాప్తు సంస్థ విఫలమైందని పేర్కొంటూ ఈ కేసులను కొట్టివేసింది.ఈ కేసును ఈడీ విచారణ చేస్తోన్న సమయంలోనే డీకే ఎఫ్ఐఆర్ నమోదు చేసేందుకు అనుమతించాలని కోరుతూ సీబీఐ గతంలో కర్ణాక ప్రభుత్వాన్ని కోరింది. అందుకు అప్పటి ప్రభుత్వం సమ్మతి తెలిపింది. అయితే, ఇటీవల ఏర్పడిన కర్ణాటక ప్రభుత్వం ఈ కేసునుసీబీఐకి అప్పగించే నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది.ఇలా తనపై నమోదైన కేసుపై గతంలో పలుమార్లు స్పందించిన శివకుమార్ తప్పుడు అభియోగం మోపారని, ఇది బీజేపీ ప్రతికారరాజకీయాల్లో భాగమేనని ఆరోపించారు.

# షాజహాన్ షేక్‌ను సీబీఐకి అప్పగించండి

## బెంగాల్ పోలీసులకు హైకోర్టు ఆదేశాలు!



**కలకత్తా, మార్చి 5:** సందేశ్‌ఖాలీ వివాదరంలో బెంగాల్ పోలీసులు అరెస్టు చేసిన టీఎంసీ నేత షాజహాన్‌షేక్‌ను సీబీఐ తన కస్టడీలోకి తీసుకోనుంది.సందేశ్‌ఖాలీలో ఇటీవల ఈడీ అధికారులపై జరిగిన దాడి కేసును కలకత్తా హైకోర్టు కేంద్ర దర్యాప్తు సంస్థ బదిలీ చేసింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న తృణమూల్ కాంగ్రెస్ బలమైన నాయకుడు షాజహాన్ షేక్‌ను సీబీఐ కస్టడీకి అప్పగించాలని బెంగాల్ పోలీసులు న్యాయస్థానం ఆదేశించింది. 'రేషన్ బియ్యం కుంభకోణం కేసుల్లో నిందితుడిగా ఉన్న షాజహాన్ షేక్ ఇంట్లో తనిఖీల కోసం వెళ్లన ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ బృందంపై ఆయన అనుచరులు జనవరి 5న దాడి చేసిన విషయం తెలిసిందే ఈ ఘటన తర్వాత ఆయన పరారయ్యారు. ఈ క్రమంలో షాజహాన్‌పై అత్యాచార ఆరోపణలు చేస్తూ సందేశ్‌ఖాలీ మహిళలు చేసిన ఆందోళన దుమారం రేపింది. తీవ్ర వివాదస్పదంగా మారిన ఈ కేసును హైకోర్టు తీవ్రంగా పరిగణించడంలో చివరకు ఫిబ్రవరి 29న ఆయనను పోలీసులు అరెస్టు చేశారు.అయతే, ఈడీ అధికారులపై షాజహాన్ అనుచరులు జరిపిన దాడి కేసులో దర్యాప్తు నిమిత్తం సీబీఐ, రాష్ట్ర పోలీసుల సంయుక్త సిట్‌ను ఏర్పాటు చేయాలని హైకోర్టు జనవరి 17న తీర్పు నిచ్చింది.దీన్ని సవాల్‌చేస్తూ ఈ బెంగాల్ ప్రభుత్వం విడివిడిగా పిటిషన్లు ఇవ్వాలని టీఎంసీ సర్కారు అభ్యర్థించింది. దీనిపై తాజాగా విచారణ జరిపిన కలకత్తా హైకోర్టు.. సీబీఐకి బదిలీ చేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో నామినేషన్ దాఖలు చేసిన సీఎం నితీష్‌కుమార్



**పాట్నా,మార్చి 5:** ఎమ్మెల్సే ఎన్నికల నేపథ్యంలో బీహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్ తన నామినేషన్‌ను ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల అధికారికి మంగళవారం సమర్పించాడు. ఈ ఏడాది మే తొలివారంలో నితీష్‌కుమార్ ఎమ్మెల్సీ పదవీ కాలం ముగియనుంది. ఎన్డీయేకు చెందిన పలువురు నేతలు హాజరయ్యారు. వారిలో రబ్రీదేవి, సయ్యద్ షానవాజ్, జేడీయూకు చెందిన ఖలీద్, మంగళ్ పాండే, రామ్ చంద్ర పుర్వే,రామేశ్వర్ మహతో,సంజయ్ పాశ్వాన్ పేర్వే,అన్వర్,జితిన్ రామ్ మాంఝీ కుమారుడు సంతోష్ సుమన్ సైతం శాసన మండలికి నామినేషన్లు దాఖలు చేశారు. వీరిపదవీకాలం మే నెలలో ముగియనుంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 11వ తేదీ వరకు నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల ఉపసంహరణకు చివరితేదీ మార్చి 14 మార్చి 21వ తేదీన ఉదయం నుంచి 9నుంచి సాయంత్రం 4గం.వకు ఓటింగ్ జరగనుంది. అదే రోజు ఫలితాలు వెల్లడిస్తారు.



## 'ఎన్నికలు రావచ్చు, పోవచ్చు' మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు

**కోల్‌కతా, మార్చి 5:** పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ రాష్ట్రంలో తమ పార్టీ ఆధిపత్యాన్ని గురించి వివరిస్తూ ఎన్నికలు రావచ్చు, పోవచ్చు కానీ తృణమూల్ కాంగ్రెస్ మాత్రం అధికారాన్ని కొనసాగిసునతందని ఉద్ఘాటించారు. తూర్పు మేదినీపూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మమతా బెనర్జీ మాట్లాడుతూ ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ అధికారంలో కొనసాగుతుందని ప్రజలకు హామీ ఇచ్చారు. ఎన్నికల ముందు నినాదాలు చేసే వారు కూడా రాష్ట్రంలో తృణమూల్ కాంగ్రెస్ తప్పకుండా అధికారంలో కొనసాగుతుందని గుర్తుంచుకోవాలని అన్నారు. ఎన్నికల సమయంలో ఢిల్లీ నుంచి కొందరు వస్తుంటారు, ఎన్నికల తరువాత మళ్లీ కనిపించరని, ఎవరైనా చనిపోయినా రారు అని బిజెపి నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వాన్ని మమతా బెనర్జీ టార్గెట్ చేస్తూ వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నిలకు ముందు తృణమూల్ కాంగ్రెస్‌కు పెద్ద ఎదురుదెబ్బ తగిలింది, ఆ పార్టీ సీనియర్ నాయకుడు రాయ్ తన పదవికి, పార్టీకి రాజీనామా చేశాడు. పార్టీలో తనకు గౌరవం లేదని భావించి రాజీనామా చేసినట్లు రాయ్ స్పష్టం చేశారు.

# భారత్ ఎప్పటికి మిత్రదేశమే మరోసారి ప్రకటించిన రష్యా



**మాస్కో మార్చి 5:** భారత్ ఎప్పటికీ తమ చిరకాల మిత్రదేశమేనని రష్యా మరోసారి ప్రకటించింది. ఉక్రెయిన్‌తో యుద్ధం నేపథ్యంలో రష్యా చమురు కొనుగోలుఅంశంలో యూరోప్ నేతల నుంచి వచ్చిన విమర్శలను భారత్ తిప్పికొట్టిన తీరును గుర్తుచేసింది. రష్యా విదేశాంగ మంత్రి సెర్గీ లావ్రోవ్ భారత్ సమర్థతను ప్రశంసించారు. సోచిలో జరిగిన వరల్డ్ యూత్ ఫోరమ్‌లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిగిన ప్రశ్నలకు లావ్రోవ్ బదులిచ్చారు. రెండేళ్లుగా ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం సాగిస్తోంది. ఈ నేపథ్యంలో నాడు యూరోప్ దేశాలు రష్యాపై పలు ఆంక్షలు విధించాయి. ఏ దేశం కూడా రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదంటూ ప్రకటించాయి. అయినప్పటికీ రష్యాతో భారత్ చమురు కొనుగోళ్లను కొనసాగించింది. ఈ అంశంపై తలెత్తిన ప్రశ్నకు లావ్రోవ్ స్పం దించారు. 'యుద్ధసమయంలో ఐక్యరాజ్యసమితి లో జరిగిన సమావేశంలో నా స్నేహితుడు, భారత విదేశాంగ మంత్రి సుబ్రమణ్యం జైశంకర్ ప్రసంగించారు. రష్యా నుంచి చమురు కొను గోళ్లను ఎందుకు ప్రారంభించారని పశ్చిమ దేశ నేతలంతా ఆయన్ను ప్రశ్నించారు. 'మీ పని మీరు చూసుకోండి' అంటూ అక్కడున్న వారికి జైశంకర్ సూచించారు.ఇక అప్పటి నుంచి పాశ్చాత దేశాలు సైతం రష్యానుంచి చమురు కొనుగోలును ప్రారంభించాయి. ఇది జాతీయ గౌరవం' అంటూ లావ్రోవ్ గుర్తుచేసుకున్నారు. మాస్కో దండయాత్ర కారణంగా తలెత్తిన భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలవేళ భారత్ చమురు దిగుమతి చేసుకోవడం రష్యాకు అనుకూల అంశం. 2022-2023 మధ్య రోజుకు 1.27 మిలియన్ బ్యారెళ్ల చమురు దిగుమతులు జరిగాయి. భారత్‌కు అప్పటివరకు గల్ఫ్‌దేశాల నుంచి చమురు దిగుమతులు ఉండగా వాటిని అధిగమించి రష్యా అతిపెద్ద ఎగుమతిదారుగా నిలిచింది.

### ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితిలో వ్యాఖ్యలు..

## ధీటుగా బదులిచ్చిన భారత్

**న్యూఢిల్లీ, మార్చి 5:** కొద్దివారాల్లో మనదేశంలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్నాయి. ఈ ఎన్నికల ప్రక్రియపై ఐక్యరాజ్యసమితి మానవహక్కుల విభాగం అధిపతి చేసిన వ్యాఖ్యలపై భారత్ దీటుగా బదులిచ్చింది. అది అసంబద్ధ ఆందోళన అని వ్యాఖ్యానించింది. జెనీవాలో జరిగిన మానవ హక్కుల మండలి 55వ సమావేశంలో మానవ హక్కుల విభాగం అధిపతి వోకర్ టర్క్ మాట్లాడుతూ, మైనార్టీలపై వివక్ష, మానవ హక్కుల పరిరక్షకులు, పాత్రికేయులపై పరిమితులు, విమర్శకుల లక్ష్యంగా దాడి ఘటనలు పెరుగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై జెనీవాలోని ఐక్యరాజ్యసమితి కార్యాలయంలో శాశ్వత రాయబారి అరిందమ్ బాగ్చి స్పందించారు. 'ఈ ఆందోళనలు అసంబద్ధమైనవి. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశ వాస్తవికతను ప్రతిబింబించడం లేదు. ప్రజాస్వామ్యంలో వాదనలు సహజమే. ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు మా అనుభవాల నుంచి నేర్చుకోవాలని, అనుకరించాలని కోరుకుంటున్నాయి. భారత ప్రజలు తమ ఆకాంక్షలకు అనుగుణంగా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకుంటారు. గతంలో మాదిరిగానే ఈ ప్రక్రియ జరుగుతుండడంలో ఎలాంటి అనుమానాలుఅక్కర్లేదు'అని బాగ్చి వెల్లడించారు.




### గగనతలంలో మహిళకు పురిటినొప్పులు..

# డెలివరీ చేసిన పైలట్

**వాషింగ్టన్, మార్చి 5:** విమానంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఓ మహిళకు పైలట్ విజయవంతంగా డెలివరీ చేశాడు. ఈ అనూహ్య ఘటన వీట్‌జెట్‌కు చెందిన విమానంలో చోటు చేసుకొంది. తైవాన్ నుంచి బ్యాంకాంక్‌కు బయలుదేరిన విమానంలో ఒక గర్భిణి కూడా ఉన్నారు. టేకాఫ్ అయిన కాసేపటికి ఆమెకు పురిటి నొప్పులు మొదలయ్యాయి. బాత్‌రూంలో ఆమెను చూసిన సిబ్బంది విషయాన్ని పైలట్ జాకరిన్‌కు తెలియచేశారు. ల్యాండింగ్‌కు ఇంకా సమయం ఉండడంతో డెలివరీ చేయాల్సిన పరిస్థితి నెలకొంది. సమయానికి విమానంలో వైద్యులు కూడా లేకపోవడంతో పైలట్ తల్లి బిడ్డలను కాపాడే ప్రయత్నం చేశాడు. ముందుగా తన బాధ్యతలను కో-పైలట్‌కు అప్పగించాడు. సెల్‌ఫోన్‌ద్వారా వైద్యులను సంప్రదించిన పైలట్ వారి సూచనలతో పురుడు పోశాడు. పైలట్ చర్యను తోటి ప్రయాణికులంతా ప్రశంసించారు. విమానంలో జన్మించిన ఈ చిన్నారికి సిబ్బంది ముద్దుగా 'స్కై' అని పేరు పెట్టారు. ల్యాండింగ్ అనంతరం తల్లిబిడ్డలను వైద్య సిబ్బంది పరీక్షించి ఆరోగ్యంగాఉన్నట్లు తెలిపారు.28 యేళ్లగా పైలట్‌గా వ్యవహరిస్తున్న జాకరిన్ గతంలో ఎప్పుడు ఈ పరిస్థితిని ఎదుర్కోలేదని తెలిపాడు.

# ఇజ్రాయెల్-హమాస్ యుద్ధంపై భారత్ కీలక నిర్ణయం

## ఇరు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇస్తాం




**జెరూసలేం, మార్చి 5:** గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాగదాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో భారత్ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి తమ మద్దతు ఇస్తామని భారత్ వెల్లడించింది. ఐదు నెలలుగా కొనసాగుతున్న యుద్దాన్ని ఆపేందుకు అనేక దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందుకోసం కొత్త ప్రతిపాదనలు తీసుకొస్తున్నాయి. అయితే పరిస్థితి మాత్రం ఇంకా మెరుగుపడలేదు. ఈ క్రమంలోనే భారతదేశం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ రెండు ప్రాంతాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారత్ కట్టుబడి ఉందని ఐరాస (యుఎన్‌ఓ)లో భారత శాశ్వత ప్రతినిధి రుచిరా కాంబోజ్ పేర్కొన్నారు. వీటో వినియోగంపై సోమవారం జరిగిన ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీ సమావేశంలో కాంబోజ్ ఈ మేరకు వెల్లడించారు. ఈ వివాదంపై భారతదేశం వైఖరి స్పష్టంగా ఉందని చెప్పారు. రెండు పక్షాల మధ్య ప్రత్యక్ష, అర్థవంతమైన చర్చల ద్వారా మాత్రమే శాశ్వత శాంతి లభిస్తుందని ఆమె అన్నారు. ఇజ్రాయెల్ భద్రతా అవసరాలను గౌరవిస్తూ సురక్షితమైన సరిహద్దులలో స్వతంత్ర దేశంలో పాలస్తీనా ప్రజలు స్వేచ్ఛగా జీవించగలిగే రెండు రాష్ట్రాల పరిష్కారానికి మద్దతు ఇవ్వడానికి భారతదేశం కట్టుబడివ ఉందని వెల్లడించారు. ఈ సందర్భంగా ఉద్రిక్తతలను తగ్గించాలని భారత శాశ్వత రాయబారి అభ్యర్థించారు. శాశ్వత పరిష్కారం చేసుకునేందుకు హింసను మానుకోవాలని, బందీలందరినీ విడుదల చేయాలని కోరారు. రెచ్చగొట్టే చర్యలను నివారించాలని, ప్రత్యక్ష శాంతి చర్చలను త్వరగా పునఃప్రారంభించేలా కృషి చేయాలని ప్రతి ఒక్కరినీ కోరుతున్నామని రుచిరా కాంబోజ్ అన్నారు. అంతేకాదు ఈ ఘర్షణలో పౌరులు మరణించడాన్ని తాముతీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. హింస, శత్రుత్వం మరింత పెరగకుండా నిరోధించడం చాలా ముఖ్యమని ఈ సందర్భంగా అన్నారు. ఎలాంటి ఘర్షణ జరిగినా సామాన్యుల ప్రాణాలను కాపాడటం ముఖ్యమని గుర్తు చేశారు. గాజాలో ఇజ్రాయెల్, హమాస్ మధ్య దాదాపు ఐదు నెలలుగా వివాదం కొనసాగుతోంది. గత అక్టోబరు 7న దక్షిన ఇజ్రాయెల్‌పై హమాస్ దాడి తర్వాత మొదలైన యుద్ధంలో 30 వేల మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు.

## హైకోర్టు జడ్జి రాజీనామా..ఇక రాజకీయాల్లోకి!

**కోల్‌కత్తా, మార్చి 5:** కోల్‌కత్తా హైకోర్టు న్యాయమూర్తి పోస్టుకు జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ రాజీనామా చేశారు. తన రాజీనామాను రాష్ట్రపతికి పంపించానని వెల్లడించారు. మంగళవారం మధ్యాహ్నం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని మర్యాదపూర్వకంగా కలుస్తానని చెప్పారు. జస్టిస్ గంగోపాధ్యాయ్ చివరి పనిరోజు సోమవారంతో ముగిసింది. పశ్చిమ బెంగాల్‌లో విద్యారంగానికి సంబంధించి జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్ ఇటీవల ఇచ్చిన పలు తీర్పులు రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమయ్యాయి. ముఖ్యంగా ప్రభుత్వ, ఎయిడెడ్ పాఠశాలల్లో బోధన, బోధనేతర సిబ్బంది నియామకాల్లో అవకతవకలు జరిగాయన్న ఆరోపణపై విచారణ జరపాలంటూ సిబిఐ, ఇడిలను ఆదేశించారు. ఆయన తీర్పులపై అధికార పార్టీ నేతల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైనట్లు వార్తలు వినిపించాయి. 2018 మే నెలలో కోల్‌కత్తా హైకోర్టు అదనపు జడ్జిగా బాధ్యతలు చేపట్టిన జస్టిస్ అభిజిత్ గంగోపాధ్యాయ్, 2020 జులైలో శాశ్వత జడ్జిగా పదోన్నతి పొందారు. ఈ యేడాది చివర్లో పదవీ విరమణ ఉన్నపటికీ ముందస్తుగానే రాజీనామా చేస్తున్నట్లు రెండు రోజుల క్రితమే ప్రకటించారు.

దీంతో ఆయన ప్రత్యక్ష రాజకీయా ల్లోకి రానున్నారనే కథనాలు వెలువడ్డాయి. ఈ లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమైనట్లు సమాచారం.

## కర్ణాటక సిఎం, డిప్యూటీలకు బాంబు బెదరింపు మెయిల్!

**బెంగళూరు, మార్చి 5:**కర్ణాటక ప్రభుత్వానికి బాంబు బెదరింపుమెయిల్ వచ్చింది. దీనిపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సోమవారం షాహిద్‌ఖాన్ అనే వ్యక్తి పేరుతో మెయిల్ వచ్చినట్లు తెలిపారు. రామేశ్వరం కేఫ్ ఘటన మరువకముందే బాంబు బెదిరింపులు రావడంపై పోలీసుశాఖ అప్రమత్తమైంది. శనివారంమధ్యాహ్నం2.48గంటలకు బెంగళూరు లోని రద్దీప్రాంతాలురెస్టారెంట్లు,దేవాలయాలు, బస్సులు, రైళ్లలో పేలుళ్లు జరుగుతాయని హెచ్చరించినట్లు సమాచారం. సిఎం సిద్ధ రామయ్య, డిప్యూటీసిఎం డికె శివకుమార్, హోంమంత్రి, నగరపోలీస్ కమిషనర్‌లను లక్ష్యంగా చేసుకున్నట్లుఅందులో పేర్కొన్నారు. బాంబుపేలుళ్లకు పాల్పడకుండా ఉండేందుకు 2.5మిలియన్ డాలర్లు చెల్లించాలని డిమాండ్ చేసినట్లు వెల్లడించారు.

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ



తెలుగు జాతీయ దినపత్రిక
వార్త



# ప్రత్తిపాడులో "సిద్ధం" సభ విజయవంతం...

**ప్రత్తిపాడు మార్చి 5 ప్రభాతవార్త:**

ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రతిపాడు లో నిర్వహించిన సిద్ధం సభకు విశేషమైన జన స్పందన వచ్చింది. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైకాపా అభిమానులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంత బాబు, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న నాయకులు ,కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. చలమలశెట్టి సునీల్, అనంతబాబు , వరు పుల సుబ్బారావు ప్రసంగిస్తూ ఐదేళ్ల జగనన్న పరిపాలనలో సంక్షేమాన్ని చూసి మీరు ఓటు వేయండి, అని అభ్యర్థించారు.. మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి చేస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికి అందుతాయని, మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పొరుగు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు. భవిష్యత్తులో అధికారంలోకి వస్తే వారి నెరవేర్చుబోయే హామీలను, విధివిధానాలను గూర్చి ప్రసంగించడం జరిగింది. కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్తంగా నాలుగు మండలాల నాయకులు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.





# కవాతు లో కదం కలిపిన జేసి, రూరల్ ఆర్వో తేజ్ భరత్

**రాజమహేంద్రవరం మార్చి 5, ప్రభాతవార్త**

కేంద్ర సాయుధ దళాలు మరియు స్థానిక పోలీసు వారిచే రాజమండ్రీ అసెంబ్లీ నియోజక వర్గంలో ఫ్లాగ్ మార్చ్ ఫాస్ట్ నిర్వహించటం జరిగిందని రూరల్ నియోజక వర్గ రిటర్నింగ్ అధికారి ఎన్. తేజ్ భరత్ తెలిపారు.మంగళవారం సాయంత్రం ధవళేశ్వరం ఐ వో సీఎల్ కాలనీ వద్ద నుండి ప్రారంభమై ధవళేశ్వరం లో కవాతు ప్రదర్శన నిర్వహించడం జరిగింది. జెండా ఊపి కవాతు ప్రదర్శన ప్రారంభించారు..ఈ సందర్బంగా జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ మాట్లాడుతూ , ఈ కవాతు ప్రదర్శన ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడం జరుగుతోందనీ అన్నారు. భద్రత పరంగా ఎన్నికల కమిషన్ తీసుకుంటున్న చర్యల నేపథ్యంలో కేంద్ర బలగాలు రావడం జిల్లాకి రావడం జరిగిందన్నారు.

ఈ కార్యక్రమంలో డి ఎస్పి ఎమ్..అంబికా ప్రసాద్, 400 మంది కేంద్ర సి ఆర్ పి ఎఫ్ జవాన్లు, రాష్ట్ర పోలీసు బృంద సభ్యులు పాల్గొన్నారు.





# కాసుల కోసం కరెంటుశాఖ సిత్రాలు..!?

**సీఆర్‌జడ్ పరిధిలో ఆక్వా చెరువులకు ట్రాన్స్ ఫార్మర్ లు..**

**రాత్రి తొలగించిన ట్రాన్స్ ఫార్మర్ మళ్లీ ఏర్పాటు..**

**అల్లవరం మండలంలోని తీరప్రాంతం అంతా ఇదే తీరు..**

**అల్లవరం, మార్చి 04, ప్రభాతవార్త**

కాసుల కక్కుర్తిలో విద్యుత్తు శాఖ చిత్ర విచిత్ర సిత్రాలు చేస్తోందని ప్రజలు మండిపడుతున్నారు.. జిరాయతీ భూమిలోని సర్వే నెంబరుకు విద్యుత్తు కనెక్షన్‌లు ఇచ్చి ఆపై గుట్టుచప్పుడు కాకుండా సీఆర్‌జడ్ పరిధిలో ఉన్న అక్రమ ఆక్వాచెరువుల వద్దకు మళ్లించి కాసులు దండుకుంటున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.. ఈ పరిస్థితి అల్లవరం మండలం పరిధిలోని ఓడలరేవు, కొమరగిరిపట్నం తీరప్రాంతాల్లో ఉన్న అక్రమ ఆక్వాచెరువుల వద్ద కోకొల్లలుగా ఉన్న పరిస్థితి కనిపిస్తోంది. ఇటీవలే ఇదే తరహాలో ఇచ్చిన అక్రమ విద్యుత్తు కనెక్షన్ పై కొందరు స్పందనలో ఇచ్చిన ఫిర్యాదుపై ట్రాన్స్‌ఫార్మర్ తొలగించిన సిబ్బంది మళ్లీ రాత్రికి రాత్రి తిరిగి ఏర్పాటు చేయడంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రాంతంలో ఏ విద్యుత్తు కనెక్షన్‌ను పరిశీలించినా దాదాపు చాలావరకు వేరే సర్వేనెంబర్‌లోని ఆభూమి తాలూకు రైతు పేరున విద్యుత్తు కనెక్షన్ ఇవ్వడం.. ఏర్పాటు చేసిన ట్రాన్స్‌ఫార్మర్ మాత్రం వేరే లొకేషన్‌లో ఉండడం, లేదా నిభందనలకు విరుద్ధంగా అత్యంత దూరంకు కేబుల్స్ ద్వారా విద్యుత్తు సరఫరాను మళ్లించడం తీరప్రాంతంలో ఉన్న పరిస్థితి కనిపిస్తోంది..

**స్పందనలో ఫిర్యాదు అందినప్పటికీ..**

కొమరగిరిపట్నం తీరప్రాంతానికి ఆనుకుని డీ పట్టా భూముల్లో అక్రమ విద్యుత్తు కనెక్షన్ పై ఇటీవలే స్పందనలో ఫిర్యాదు అందింది. నిజానికి ఈ భూములు సీఆర్‌జడ్ పరిధిలో ఉన్నా దుర్గాప్రసాద్ అనే వ్యక్తికి సర్వీస్ నెంబర్ 1411270216001428 కింద విద్యుత్తు కనెక్షన్ ఇచ్చారని, ఈ అక్రమ కనెక్షన్‌ను తొలగించి అక్కడ ఏర్పాటు చేసిన ట్రాన్స్‌పార్మర్‌ను తొలగించాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే మండల స్థాయి అధికారితోపాటు గతంలో ఇక్కడ పనిచేసి ఈ తరహా పనుల్లోఆరితేరి వేరే ప్రాంతంలో లైన్‌మేన్‌గా పనిచేస్తోన్న ఉద్యోగి ఇక్కడకు వచ్చి పరిశీలించి తొలగించారని, వెంటనే మళ్లీ రాత్రికి రాత్రి ట్రాన్స్‌ఫార్మర్‌ను తిరిగి ఏర్పాటుచేశారని స్థానికులు మండిపడుతున్నారు. వీటికి ముడుపుల మర్మంతోపాటు రాజకీయ పైరవీలు తోడవుతున్నాయని ఆరోపిస్తున్నారు..

**తీరం కేంద్రంగా రూ.లక్షల్లో అవినీతి..**

ఓడలరేవు, కొమరగిరిపట్నం తీరప్రాంతంలో సాగులోకి వచ్చిన అక్రమ ఆక్వాచెరువుల వద్ద రాయితీపై విద్యుత్తు సదుపాయం పొందేందుకు కొందరు ఆక్వాదారులు అవసరమైతే విద్యుత్తు శాఖ అధికారులకు, సిబ్బందికి లక్షల రూపాయలు ముడుపులు సమర్పిస్తున్నారన్న ఆరోపణలు గతం నుంచి వినిపిస్తున్నాయి. దీనికి తీరప్రాంతంలో సీఆర్‌జడ్ పరిధిలో ఉన్న డీ.పట్టా భూముల్లో ప్రస్తుతం విద్యుత్తు కనెక్షన్లు, ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేయడం ఈ ఆరోపణలకు బలంచేకూర్చుతోంది.. ఈ కనెక్షన్లు పొందేందుకు కొన్ని నకిలీ సర్టిఫికెట్లు కారణం కాగా మరికొన్ని వేరే సర్వేనెంబర్లు పేరున అనుమతుల సర్టిఫికెట్లు పొంది కనెక్షన్లు కొట్టేశారన్న ఆరోపణ లున్నాయి. ఏదిఏమైనా అల్లవరం మండలం లోని తీరప్రాంతం కేంద్రంగా విద్యుత్తుశాఖ సిత్రాలు కాసుల వేటకు వరంగా నిలిచాయన్న చర్చసాగుతోంది. దీనిపై అల్లవరం ఎలక్ట్రికల్ ఏఈ ను వివరణ కోరేందుకు ప్రభాత వార్త ప్రయత్నించగా ఆయన అందుబాటులో లభించలేదు.





# రూ.52 లక్షలతో జక్కంపూడి రామ్మోహన్రావు మల్టీపర్పస్ సెంటర్ ఆధునికరణ

## : మంత్రి వేణుగోపాల కృష్ణ

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త**

పేదవాని ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అర్హులైన అందరికీ సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని అందిస్తూ వారి ఎదుగుదలకు తోడ్పాటునిస్తున్నారని జిల్లా ఇన్చార్జిమంత్రి రాష్ట్ర బీసీ సంక్షేమ సమాచార పౌర సంబంధాలు సినిమా ఆటోగ్రాఫీ శాఖ మంత్రి రాజమండ్రి రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. మంగళవారం కడియం మండలం కడియం సావరం గ్రామంలో రు.52 లక్షల రూపాయలతో జక్కంపూడి రామ్మోహన రావు మల్టీపర్పస్ సెంటర్ ను ఆధునికరించిన సందర్భంగా మంత్రి వేణు గోపాలకృష్ణ.. జక్కంపూడి విజయలక్ష్మి స్థానిక నాయకులు అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలకు చెందిన పేద ప్రజల ఆర్థిక అభివృద్ధి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ పథకాల ప్రయోజనాన్ని వారి ఇంటి వద్ద అందిస్తున్నారు. రాష్ట్రంలో అర్హులైన లబ్ధిదారులకు రు.2 లక్షల 53 వేల కోట్ల రూపాయలు నేరుగా డిబిటి ద్వారా వారు బ్యాంకు ఖాతాలకే జమ చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇందులో భాగంగా రు.1 లక్షా 85 వేల కోట్ల రూపాయలు బీసీ సంక్షేమ శాఖ ద్వారా అందించడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి అమ్మ ఒడి,ఆసరా, చేయూత, చేదోడు, నేతన్న నేస్తం, ఈసీ నేస్తం, విద్యా కానుక, విద్యా దీవన, వసతి దీవెన, ఇళ్ల స్థల పట్టాలనువంటి పథకాలు ద్వారా ప్రభుత్వం పెద్ద ఎత్తున లబ్ధిదారుకు అందజేసిందన్నారు. ఈ కార్యక్రమంలో జక్కంపూడి విజయలక్ష్మి,రాష్ట్ర గ్రీన్ బ్యూటిఫికేషన్ చైర్మన్ చందన నాగేశ్వర్, జేగురుపాడు సర్పంచ్ స్టాలిన్, జే సి ఎస్ కన్వీనర్ ఆడాల విష్ణు చక్రవర్తి, రాష్ట్ర దేవాంగ శాఖ డైరెక్టర్ దొంతం శెట్టి వీరభద్రయ్య, మాజీ సర్పంచ్ సాపిరెడ్డి సూరిబాబు, ఎంపీటీసీ సాపిరెడ్డి దుర్గా కామేష్, కడియపులంక సొసైటీ ప్రెసిడెంట్ తిరుమల శెట్టి శ్రీనివాస్, రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గం వైయస్సార్సీపి కో ఆర్డినేటర్ గూడూరి శ్రీనివాస్, ఎ ఈ త్రిమూర్తులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# యాదవుల సంబరంలో పాల్గొన్న ఎమ్మెల్యే చంటిబాబు

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం రాజపూడి లో యాదవుల గోవ సంబరంలో పాల్గొన్న జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు ను యాదవులు ఘనంగా సన్మానించి సత్కరించారు.



# త్వరలో నోటిఫికేషన్ విడుదల కానున్న దృష్ట్యా కార్యచరణ సిద్ధం చేసుకోవాలి

## జిల్లా ఎన్నికల అధికారి కె. మాధవీలత

**ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త**



కలెక్టరేట్ వివిధ విభాగాల అధికారులు, సిబ్బందికి ఎన్నికల నేపథ్యంలో బాధ్యతలను కేటాయించడం జరిగిందని, వాటిని పూర్తి నిబద్ధత కలిగి నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా కే. మాధవీలత స్పష్టం చేశారు.మంగళవారం ఉదయం ఎన్నికల విధులు, బాధ్యతలు పై కలెక్టరేట్ లో జాయింట్ కలెక్టర్ ఎన్ తేజ్ భరత్ , జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు తో కలిసి కలక్టరేట్ అధికారులు, సిబ్బంది తో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత మాట్లాడుతూ, ఎన్నికలలో నిర్వహించే విధులను చట్టబద్ధత తో కూడి సమయ పాలన ఖచ్చితంగా పాటించాలి అని పేర్కొన్నారు. ఇప్పటికే సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో బాధ్యతలను కేటాయించడం జరిగిందన్నారు. మీకు అప్పంగించిన అంశాలకు సంబంధించిన ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, ఉత్తర్వుల మేరకు చేపడుతున్న కార్యకలాపాలు సమర్థవంతంగా చెయ్యాల్సి ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు ఎలక్షన్స్ సెల్ తో సంప్రదించి సందేహాలు నివృత్తి చేసుకోవాలనీ ఆదేశించారు. జిల్లా రెవెన్యూ అధికారి సమన్వయ కర్త గా కీలకమైన బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఆరోజు వొచ్చిన టపాల్స్ ఆరోజే పరిష్కారం చెయ్యడం గానీ, జవాబు ఇవ్వడం, వివిధ విభాగాల కు, కార్యాలయాలకు ఎండార్స్ చేయాలన్నారు. రోజూ వారీ కార్యాలయ విధుల్లో నిబద్ధత కలిగి ఉండని సందర్భం లో వివరణ కోరడం జరుగుతోందనీ అన్నారు. అయితే ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యం చేస్తే, పరిణామాలు ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. అత్యంత ప్రాధాన్యత ఇస్తూ ఎన్నికల విధులను సక్రమంగా చేసేందుకు అవసరమైన సహాయ సహకారాలు అందజేయ్యాడం జరుగుతుందనీ అన్నారు. నోటిఫికేషన్ విడుదల చేసిన తదుపరి ఆయా పనులను ఎటువంటి జాప్యం కు తావులేకుండా చేపట్టడం జరగాలని, అందుకు అనుగుణంగా ఇప్పటి నుంచే కార్యచరణ ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అని పేర్కొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ , జిల్లా రెవెన్యూ అధికారి జి. నరసింహులు, ఏ వో - బివిఎస్. రామారావు, కలక్టరేట్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా వైద్యనాధేశ్వర స్వామి కళ్యాణం లలిత హూమం

## -శ్రీ విజయరాజ రాజేశ్వరి శ్రీ విద్యాపీఠాధిపతులు పరమహంస పరి వృజా కాచార్య





**జగ్గంపేట/గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త):**

జగ్గంపేట మండలం ఇర్రిపాకలో జ్యోతుల నెహ్రూ కుటుంబం ఆధ్వర్యంలో జరుగుతున్న కోటి పార్థివలింగ మహా రుద్రాభిషేకం 9వ రోజు విగ్నేశ్వర పూజ, పరిషత్ పంచగవ్య ప్రాసన, గోపూజ, మహా వ్యాసము రుద్రాభిషేకము, బిల్వార్చన, కుంకుమార్చన, లలిత హూమం, వంటి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. జ్యోతుల నెహ్రూ మణి, జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి, తోట సర్వారాయుడు సునీత దంపతులు పీటలపై కూర్చుని వైద్యనాధేశ్వర స్వామి వారి కళ్యాణం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పార్థివలింగ మహా రుద్రాభిషేకంలో పాల్గొన్న శ్రీ విజయ రాజ రాజేశ్వరి శ్రీ విద్యాపీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ వాసుదేవా నందగిరి స్వాములవారు శ్రీ విద్యాపీఠం పెదపులిపాక విజయవాడకు చెందిన పరమహంస పరివృజా కాచార్య హాజరై మహా రుద్రాభిషేకంలో పాల్గొన్నారు.వేలాదిగా భక్తులు పాల్గొని తమ స్వహస్తాలతో కోటిపార్ధివలింగాలకు అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ నా అనే అక్షరం వదిలివేయాలని నా అంటే నా కొడుకు,నా కూతురు,నా కుక్క అంటూ జీవితాంతం కష్టపడుతూ వారి సుఖం కోసం డబ్బు కూడబెట్టడం కాదని మనల్ని కాపాడేది ఆ భగవంతుడిని ప్రతి ఒక్కరూ మన అంటూ మనవాళ్లు అని ముందుకు వెళితే భగవంతుడు ఎప్పుడూ తోడుగా ఉంటాడని ఎంతటి సంకల్పం చేసిన జ్యోతుల నెహ్రూ కుటుంబాన్ని,ఇక్కడికి వచ్చిన భక్తుల్ని చూస్తుంటే మీ నుండే నాకు పుణ్యం వచ్చేటట్టుగా ఉందని స్వామీజీ అన్నారు. స్పెషల్ పోలీస్ ఎస్పి కొండ నరసింహారావు, అలివేలు మంగాదేవి దంపతులు శంఖారావంతో భక్తులను ఆకట్టు కున్నారు. శంఖారావం సర్వ శుభప్రదం,శంఖాన్ని పూరించడం,శంఖాన్ని పూజించటం, శంఖాన్ని ధ్వనించడం,శంఖాన్ని ధ్యానించడం, శంఖ సాధన,శంఖారాదన సర్వ శ్రేయోభిదాయకమని దంపతులు అన్నారు.పులిహూర, చక్కర పొంగలి, దద్దోజనం ప్రసాదం భక్తులందరికీ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా భవాని శంకరానంద స్వామి మాట్లాడుతూ సృష్టికి మూలం ఓంకార శబ్దమని ముక్కోటి దేవతలను మనం దర్శనం చేసుకునేలా ఏర్పాటు చేసిన జ్యోతుల నెహ్రూ కైలాసమే ఇక్కడ నిర్మించారన్నట్టుగా ఇంతటి చక్కని దేవాలయాలు నిర్మించారు. ద్వాదశ జ్యోతిర్లింగాలను ప్రతిష్టించారు.మహా రుద్రాభిషేకం కార్యక్రమం చేయడం అనితర సాధ్యమని అన్నారు.సాయంత్రం ప్రవచనాల సందర్భంగా శివతత్వం గురించి వివరించారు.ఉదయం నుంచి సాయంత్రం వరకు వేలాదిగా భక్తులు వచ్చి స్వామివారిని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో డొక్కా సీతమ్మ మనవడు డొక్కా నాద్ బాబు వేలాదిగా భక్తులు పాల్గొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

# సబ్ రిజిస్ట్రారును తక్షణమే నియమించాలి

**యానాం మార్చి 5, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానాంలో సబ్ రిజిస్ట్రారును తక్షణమే నియమించేవిధంగా అవసరమైన చర్యలు తీసుకోవాలని పలువురు ప్రాంతీయ పరిపాలనాధికారి మునుస్వామిని కోరారు.యానాం విశ్రాంత పరిపాలనాధికారి దవులూరి సుబ్రహ్మణ్యేశ్వరరావు, అన్నా డిఎంకె పార్టీ యానాం కార్యదర్శి మంచాల సత్య సాయి కుమార్, కామిశెట్టి నాయుడు, చింతం అజయ్, స్వామి, చిట్టి రాజు తదితరులు మంగళవారం పరిపాలనా ధికారిని ఆయన కార్యాలయంలో కలిశారు. ముందు ఇక్కడ పని చేసిన సబ్ రిజిస్ట్రారు పదోన్నతి పై వెళ్లి నెలలు గడుస్తున్నా నేటి వరకూ తిరిగి కొత్తగా సబ్ రిజిస్ట్రారును నియమించలేదని దీంతో రిజిస్ట్రేషన్లు నిలిచి పోవడంతో ప్రజలు ఆందోళన చెందుతున్నారని వివరించారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని వెంటనే సబ్ రిజిస్ట్రారును నియమించేవిధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.



# జాతీయ బాల్ బ్యాడ్మింటన్ పోటీలకు యానాం క్రీడాకారులు

**యానాం మార్చ్ 5, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం బీహార్ రాజధాని పాట్నాలో ఈ నెల 10నుంచి 14 వరకు జరిగే 68వ జాతీయ బాల్బాడ్మింటన్ పోటీలకు యానాం బాల్బాడ్మింటన్ క్లబ్ క్రీడాకారులు పుదుచ్చేరి రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించనున్నారని మంగళవారం క్లబ్ కార్యదర్శి కాపగంటి అనురాగ ఆదర్శశేషసుమన్ తెలిపారు. బాలురజట్టుకు చోడే గుణశ్యామ్ ప్రతాప్, మహ్మద్ జాఫర్లీ, రేవు భార్గవ సాయి ప్రశాంత్, ఎడ్ల రవికుమార్, రుద్రరాజు షణ్ముఖవెంకటవర్మరాజు, బాలికల తరపున కాపు అనూష ఎంపికయ్యారన్నారు. వీరంతా పిఇటి బొట్టా శ్రీనివాస్ శిక్షణ ఇచ్చారు. క్రీడాకారులను సీనియర్లు విజయ్. నూకేష్వర్మ తదితరులు అభినందించారు.



# వైసీపీ లో రచ్చరచ్చ

## ఎంపీ ముఖంపైనే పోటీకి సిద్ధమన్న ఎంఎల్ఏ

## అభ్యర్థి ఎంపిక చేయలేదన్న కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి

**అమలాపురం,మార్చి5,ప్రభాతవార్త.**

అధికార వైఎస్ఆర్సిపి లో ఉన్న విభేదాలు సాక్షాత్తు ఆ పార్టీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి సమక్షంలో బయటపడ్డాయి.ఎన్నికల సమీప సమయంలో జరుగుతున్న ఈ పరిణామాలు పట్ల పార్టీలో ఏ ప్రభావం చూపిస్తోందోనని చర్చించుకుంటున్నారు. జిల్లా పర్యటనలో భాగంగా పి గన్నవరం, అమలాపురం నియోజకవర్గాల్లో పర్యటించిన రీజనల్ కోఆర్డినేటర్ మిథున్ రెడ్డి సమక్షంలో సమన్వయ లోపంతో పాటు అంతర్గతంగా ఉన్న విభేదాలను మరోసారి రచ్చకెక్కినట్లైంది. రాజోలులో జనసేన నుండి ఎమ్మెల్యేగా గెలుపొందిన రాపాక వరప్రసాదరావు తదనంతర పరిస్థితులలో అధికార వైసీపీ పంచన చేరారు.ఇప్పటివరకు అదే నియోజకవర్గ టిడిపి ఇన్చార్జిగా ఉన్న మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు రాజోలు నియోజకవర్గం నుండి టికెట్ ఆశిస్తూ వైసిపి తీర్థం తీసుకున్నారు.దీంతో రాజోలు సీటుకు రాపాక ,గొల్లపల్లి మధ్య పోటీ తలెత్తింది. అయితే గతం నుండి ఎంపీ సీటుకి రాపాక అభ్యర్థిత్వాన్ని పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతూ వచ్చింది. సిట్టింగ్ ఎంపి చింతా అనురాధ ఎమ్మెల్యే టికెట్ కు పి గన్నవరం, అమలాపురం పైన దృష్టి పెట్టారు. ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్, ఎంపీ చింతా అనురాధ మధ్య సఖ్యత కొరవడింది. అలాగే రాపాక వరప్రసాద్ మంత్రి విశ్వరూప్ తో సన్నిహితంగా ఉంటుంటారు.ఇప్పటికే పీ గన్నవరం సిట్టింగ్ ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ను మార్చి నియోజవర్గ ఇన్చార్జిగా జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావుని ప్రకటించడం తో మిథున్ రెడ్డి సమావేశానికి ఎంఎల్ఏ చిట్టిబాబు డుమ్మా కొట్టారు. ఇదే సమావేశంలో తాను ఎంపీగా బరిలో ఉంటానని రాపాక వరప్రసాదరావు ప్రకటించడంతో సమావేశం వద్ద ఒక్కసారి కలకలం రేపింది.అదిష్టానం ఏఆదేశాలిచ్చి నా సిద్ధమంటూనే రాపాక బహిరంగంగా చేసిన ఈ ప్రకటన కార్యకర్తలను సైతం అయోమయానికి గురి చేసింది. అదేసమయంలో అక్కడే ఉన్న ఎంపీ చింతా అనూరాధ పెదవి విప్పకపోవడం కూడా చర్చకు దారితీసింది. ఇది రాజోలు కి అభ్యర్థి మార్పు సంకేతం గా చెబుతున్నారు. ఈవిషయం ఒక్కసారిగా వైరల్ కావడంతో రాపాక కామెంట్స్ పై వైసీపీ రీజినల్ కోఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి స్పందించారు. ఇంతవరకు ఎంపీ అభ్యర్థిని ఎంపిక చేయలేదని అమలాపురంలో స్పష్టం చేశారు.ఈ పర్యటనలో మొత్తంగా పార్టీలో అంతర్గత కుమ్ములాటలు బయటపడ్డాయి.ఎన్నికల షెడ్యూల్ ప్రకటించనున్న నేపథ్యంలో ఇటువంటి పరిణామాలు పార్టీలో తీవ్ర దుమారానికి కారణంగా వున్నాయి.ఎమ్మెల్యే చిట్టిబాబు గైర్హాజరు, రాపాక కామెంట్స్,నోరు మెదపని ఎంపీ అనురాధ వైకిరీలు పార్టీలోని విభేదాలు మరోసారి రచ్చకెక్కినట్లు అయింది.ఈ పరిస్థితుల్లో ఏవిధంగా ముందుకెళతారోనని ఆసక్తి నెలకొంది.

# పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చిన సీఎం జగన్

## : సర్వవరం ఇళ్ల పట్టాల పంపిణీలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు

## : గజమాలతో ఘన స్వాగతం పలికిన వైకాప నేత పుల్ల చందు

**కాకినాడ రూరల్, మార్చి 5 (ప్రభాతవార్త):**

రాష్ట్రం లో నవరత్నాలు -పేదలందరికీ ఇల్లు పథకాల అమలులో సీఎం జగన్ ప్రతి పేదవాడి సొంతింటి కల నెరవేర్చారని గ్రామీణ శాసనసభ్యులు కురసాల కన్నబాబు పేర్కొన్నారు. మండలంలోని సర్పవరం గ్రామంలో సుమారు 1600 ఇళ్ల పట్టాలను వైసిపి నాయకులు పుల్ల చందు ఆధ్వర్యంలో ఆటోనగర్ ప్రైవేటు అతిథి గృహంలో లబ్ధిదారులకు పంపిణీ చేశారు. సర్పంచ్ శీలం నాగేశ్వరరావు, పుల్ల చందర్రావు చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు చందు, జిల్లా ప్రధాన కార్యదర్శి పుల్ల ప్రభాకర్ రావు బారి గజమాలతో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. సందర్భంగా ఎమ్మెల్యే కన్నబాబు మాట్లాడుతూ పార్టీలకు, కుల మతాలకు, ప్రాంతాలకు అతీతంగా అర్హులైన పేదవారికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ఫలాలు అందించారని తెలిపారు. రాష్ట్రంలో 32 లక్షల ఇళ్ల పట్టాలను అక్క చెల్లెమ్మలకు రిజిస్ట్రేషన్ చేసి ఇచ్చిన ఘనత సీఎం జగన్ కే దక్కుతుందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీలు బురద జల్లే ప్రయత్నాన్ని చేస్తున్నారని ఆరోపించారు. ప్రతి సంక్షేమ పథకాన్ని ఎటువంటి దళారులు వ్యవస్థ లేకుండా నేరుగా లబ్ధిదారుల ఖాతాలోకి జమ చేయడం జరిగిందన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఆశీర్వదించాలని అక్క చెల్లెమ్మ లను ఎమ్మెల్యే కన్నబాబు కోరారు.ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు పుల్ల కోటేశ్వరరావు, ఎంపీటీసీలు సారా రాజేష్, కేత సూర్యచంద్ర, గుత్తుల శీను,



పంచాయతీ వార్డు సభ్యులు పుల్ల చక్రధర్, పుల్ల నూక రత్నం స్వాములు,జోకా సత్తిబాబు, గంటసాల సతీష్, వానపల్లి వీరబాబు, పుల్ల ధర్మరాజు, గోవిందు,గుత్తుల రవి, కొప్పిశెట్టి శివ,డేవిడ్ విల్లింగ్టన్ గ్రామపంచాయతీ కార్యదర్శి ఆర్ ఎస్ ఎన్ మూర్తి, వీఆర్వో శ్రీను, సాయి, వాలంటీర్లు సచివాల సిబ్బంది పాల్గొన్నారు.

# తంటికొండలో నూతన వైసీపీ పార్టీ కార్యాలయం

## ప్రారంభించిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మండల కన్వీనర్ పాటి రాంబాబు

**గోకవరం మార్చ్ 5 ప్రభాత వార్త**

సార్వత్రిక ఎన్నికలు సమీపించే వేళ పార్టీ మరో అడుగు ముందుకు వేసింది పార్టీ బలోపేతం చేయడం కోసం కార్యకర్తలు నాయకులు సిద్ధమవుతున్నారు ఈ నేపథ్యంలో గోకవరం మండలం తంటికొండ గ్రామంలో వైసీపీ కార్యాలయాన్ని ప్రారంభించారు. సిద్ధం కార్యక్రమంలో భాగంగా మేము సిద్ధం మా బూతు సిద్ధమంటూ నినాదించారు. ఈ కార్యక్రమంలో వైసిపి గ్రామ కమిటీ ప్రెసిడెంట్ గా బదిరెడ్డి అంజిబాబును వైస్ ప్రెసిడెంట్ గా మాదాసు సత్య సురేష్ లను నియమించారు కార్యాలయ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు మండల కన్వీనర్ పార్టీ రాంబాబులు రిబ్బన్ కట్ చేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో వైసిపి పార్టీని మరింత బలోపేతం చేసి రానున్న ఎన్నికల్లో విజయభేరి మోగించి జగనన్నను ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలనేదే మన లక్ష్యంగా పనిచేయాలని అన్నారు ఈ సందర్భంగా సిద్ధం కార్యక్రమం ద్వారా ఎన్నికల శంఖారావం పూరించిన జగనన్న గెలిపించేందుకు గ్రామ స్థాయిలో కార్యాలయాన్ని ప్రారంభించి తద్వారా ఎన్నికలకు సిద్ధంగా కావాలని అందరూ సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు ఇప్పటికీ గ్రామంలో ఇంటింటికి వెళ్లి జగనన్న ప్రతిష్మాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గ్రామ అభివృద్ధిపై ప్రజల వద్దకు వెళ్లి వారికి వివరిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు తద్వారా జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన పథకాలను సైతం ప్రజలు ఆకర్షితులై జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి చేస్తారని ప్రజలు ధీమా వ్యక్తం చేస్తున్నారని అన్నారు జగ్గంపేట నియోజకవర్గం వైసీపీ కోఆర్డినేటర్ బాధ్యతలు



స్వీకరించిన తోట నరసింహం హయాంలో వైసీపీలో భారీ చేరికలు జరిగాయని తెలిపారు ఆత్మీయ సమావేశం ద్వారా పార్టీలో ఉన్న కార్యకర్తలను నాయకులను అభిమానులను ఒక దాటిపై తీసుకొచ్చి తోట నరసింహం పార్టీ గెలుపు కోసం కృషి చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ బదిరెడ్డి రాంబాబు గ్రామ సర్పంచ్ బదిరెడ్డి అప్పన్న దొర సత్యనారాయణమ్మ వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ బదిరెడ్డి నాగ వెంకటేశ్వరరావు వైస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు సీనియర్ నాయకులు సుబ్బయ్య దొర కిలాడి అప్పారావు కొవ్వాడ ధర్మరాజు వాలంటీర్లు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీశైల మల్లన్న పాగాకు గ్రామోత్సవం..

**అంబాజీపేట, మార్చి 5, ప్రభాతవార్త..**

అయినవిల్లి మండలం కె.జగన్నాధపురం గ్రామంలో భ్రమరాంబ సమేత శ్రీశైల మల్లికార్జున స్వామి వారి దివ్య పాగాకు మంగళవారం స్వాగతం పలికారు.గత రెండేళ్ళుగా అంబాజీపేట మండలం కె.పెదపూడి గ్రామంలో చేనేత కార్మికులు గుమ్మడి అమరేశ్వరరావు, పోలమాంబ దంపతులు నియమనిష్టలతో రోజుకి మూర చొప్పున నూలు మగ్గం నేత నేచి గ్రామోత్సవం నిర్వహించి నేరుగా శ్రీశైల క్షేత్రానికి బయలుదేరే సాంప్రదాయం.వారికి దేవస్థానం ఆలయ అధికారులు, ప్రధాన అర్చకులు వేదమంత్రాలతో మల్లికార్జున స్వామి వారికి తలపాగా సమర్పణ చేసే ఆనవాయితీగా జరుగుతోంది. ఈ ఏడాది కె.జగన్నాధపురం గ్రామానికి చెందిన ములికి షణ్ముఖరావు, లీలా నాగమంబ దంపతులు వారి స్వగృహంలో లక్ష్మి గణపతి హెూమం,స్వామి వారి తలపాగా,అమ్మవారి చీర సారెలు,శెనగలు బసవన్న కు శెనగల మూటలకు ప్రత్యేక అభిషేకాలు పూజలు,అన్నసమారాధన నిర్వహించారు.అనంతరం అశేష భక్తజన సందోహంతో ఊరంతా తిరిగి గ్రామోత్సవం నిర్వహించి గుమ్మడి కుటుంబీకులు యధావిధిగా శ్రీశైల యాత్రకు ఉపక్రమించారు.





# పవన్ కళ్యాణ్ వెంటే తామంతా పనిచేస్తాం

## -రాష్ట్ర నాయకులను కలసిన జగ్గంపేట జనసేన సైనికులు

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గ జనసేన సైనికులను మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంకి పిలిచి నియోజకవర్గ పరిస్థితులపై రాష్ట్ర జనసేన పార్టీ మీడియా ప్రతినిధి హరిప్రసాద్ అడిగి తెలుసుకున్నారని బుదిరెడ్డి శ్రీనివాస్ తెలిపారు. నియోజకవర్గంలో అధినాయకుడి నిర్ణయానికి వ్యతిరేకంగా ఎవరు పనిచేసినా పార్టీ వారిపై తగు చర్యలు తీసుకుంటుందని, పార్టీ నిర్ణయం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పని చేసుకుంటూ వెళ్ళాలని, పార్టీలో పనిచేసేవారికి అండగా ఉంటుందని హామీఇచ్చారని తెలిపారు.తామంతా పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఆయన వెంటే పనిచేస్తామని తెలిపారు.ఈ సమావేశంశంలో జగ్గంపేట నియోజకవర్గ నాయకులు జిల్లాకార్యదర్శి బుదిరెడ్డి శ్రీనివాస్, జిల్లాసంయుక్త కార్యదర్శి బాలు, నియోజకవర్గ ఐటి కో ఆర్డనేటర్ రాజేష్, నియోజకవర్గ నాయకులు పాలిశెట్టి సతీష్, కిర్లంపూడి మండల అధ్యక్షులు ఉలిసి అయిరాజు, మొగిలి గంగాధర్,సూరపురెడ్డి నరేష్,ఎలుబండి శివ,గవిని దుర్గా ప్రసాద్,మద్దూరి ప్రసాద్, గవర సుధాకర్,జనసేన సైనికులు పాల్గొన్నారు.



# రాష్ట్ర సెక్రటేరియట్ ను తాకట్టు పెట్టిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి

## ...జాలెం సుబ్బారావు

**మామిడికుదురు మార్చి 05 ప్రభాతవార్త.**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సెక్రటేరియట్ ను తాకట్టు పెట్టిన రాష్ట్ర ప్రభుత్వానికి త్వరలో జరగబోయే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలందరూ బుద్ధి చెప్పాలని పి గన్నవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు జాలెం సుబ్బారావు పిలుపునిచ్చారు.మామిడికుదురు మండలం నగరం గ్రామంలో మంగళవారం ఆయన మాట్లాడుతూ ఏపీ సెక్రటేరియట్ ను హెచ్.డి.ఎఫ్.సి.బ్యాంకు కు తాకట్టు పెట్టి ప్రభుత్వం రుణం పొందటం అనేది చాలా దుర్మార్గమైన ఆలోచన అన్నారు. మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్రప్రదేశ్ గా మార్చాలని ప్రయత్నిస్తుంటే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని అప్పులాంధ్రప్రదేశ్ గా మార్చేస్తుండటం సిగ్గుచేటని జాలెం సుబ్బారావు ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో అభివృద్ధి మచ్చుకైనా కనబడటం లేదని, రాష్ట్రాన్ని అధోగతి పట్టించడానికే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రయత్నిస్తున్నారని జాలెం సుబ్బారావు విమర్శించారు. సెక్రటేరియట్ ను తాకట్టు పెట్టిన విషయం పై సిగ్గు పడకుండా కొడాలి నాని వెనకేసుకు రావడం సబబు కాదని జాలెం హితవు పలికారు. మంగళగిరిలో సెక్రటేరియట్ ఏర్పాటుకు తెలుగుదేశం పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి చేసిన కృషి హర్షణీయం అని సుబ్బారావు అన్నారు.



# నరసింహం ను ఎమ్మెల్యేగా గెలిపించాలి

## -మాజీ మంత్రి నరసింహం కోడలు శ్రీనిధి

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త):**

జగ్గంపేట నియోజకవర్గంను అన్ని రంగాలలోను అభివృద్ధి చేసిన మాజీ మంత్రి, మాజీ పార్లమెంట్ సభ్యులు జగ్గంపేట నియోజకవర్గ వైయస్సార్ పార్టీ సమన్వయకర్త తోట నరసింహంను వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు వేసి అఖండ మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని తోట నరసింహం తనయుడు తోట రాంజీ సతీమణి శ్రీనిధి జగ్గంపేట మండలం మన్యవారిపాలెంలో ఇంటింటా ఎన్నికల ప్రచారంలో కోరారు. ఈ సందర్భంగా శ్రీనిధి ఆప్యాయంగా ప్రతి ఒక్కరిని పలకరిస్తూ ఓటును వృధా చేయవద్దని అభివృద్ధి ధ్యేయంగా పనిచేసే జగనన్నను సీఎం చేయాలని తోట నరసింహంను ఎమ్మెల్యే గాను, ఎంపీగా చలమల శెట్టి సునీల్ ను గెలిపించాలని కోరారు.ఆమె వెంట వైఎస్ఆర్ పార్టీ నాయకులు గఫూర్, మహిళలు,యువత, కోఆర్డినేటర్లు తదితరులు పాల్గొన్నారు.



# కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

## : పెనుమర్తి లో బిజెపి నేతలు పర్యటన

**కాకినాడ రూరల్, మార్చి5(ప్రభాతవార్త ):**

కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని భారతీయ జనతా పార్టీ అసెంబ్లీ కో కన్వీనర్ ఘంటశాల గోవింద రాజులు పేర్కొన్నారు. రూరల్ మండలం పెనుమర్తి గ్రామంలో గోవిందరాజులు ఆధ్వర్యంలో బిజెపి నేతలు ప్రతి ఇంటికి వెళ్లి భారతీయ జనతా పార్టీ నరేంద్ర మోడీ గారి నాయకత్వం లో చేస్తున్న అభివృద్ధి పనులు గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. పేద ప్రజల జీవన ప్రమాణాలను ఉన్నత స్థితిలోకి తీసుకురావడానికి అనేక సంక్షేమ పథకాలను ప్రధాని మోడీ చేపట్టారని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో మరొకసారి, రాష్ట్రం లోను భారతీయ జనతా పార్టీ, అధికారంలోకి తీసుకురావాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కాళ్ళ దనరాజు , జిల్లా ఎక్జిక్యూటివ్ మెంబర్ అప్పాజి , జిల్లా కార్యదర్శి పైడ రవీంద్ర , జిల్లా కోశాధికారి చొడిసెట్టి రమేష్ బాబు , జిల్లా మీడియా ఇన్చార్జి తుమ్మల పల్లి నారాయణ రావు , ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ మెంబర్ కేతినీడి రామయ్య , బిజెపి నేతలు ఫక్కి మని బాల , ముమ్మిడి సూర్యకళ , పుట్టా గాంధీ , మానే అన్నపూర్ణేశ్వరి , ధర్మేంద్ర , నారాయణ్ సింఘ్ , వెంకటేష్ ,ప్రసాద్, దుర్గ, స్వామి,, గంటసాల నాగరాజు తదితరులు పాల్గొన్నారు .



# కాంగ్రెస్ టిక్కెట్టు రేసులో నీతిపూడి ముందంజ.

**మామిడికుదురు.మార్చి05 ప్రభాతవార్త.**



పి.గన్నవరం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసే అభ్యర్థి రేసులో తన పేరు ముందంజలో ఉన్నట్టు నగరం గ్రామానికి చెందిన నీతిపూడి బాల సత్యనారాయణ మూర్తి తెలిపారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉంటూ పలు పార్టీ పదవులు చేశానన్నారు.నగరం మాజీ శాసన సభ్యులు స్వర్గీయ నీతిపూడి గణపతిరావు అన్న కుమారుడు బాల సత్యనారాయణ మూర్తి. పి.గన్నవరం నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసేందుకు మొత్తం ఏడుగురు సభ్యులు దరఖాస్తు చేసుకున్నారు. అయితే రాజకీయ అనుభవం, నియోజకవర్గ పరిధిలోని ప్రజలతో తత్సంబంధాలు కలిగి ఉన్న నీతిపూడి కే అవకాశాలు ఎక్కువగా ఉన్నట్టు తెలుస్తోంది.

# శరవేగంగా జరుగుతున్న స్మశానవాటిక అభివృద్ధి పనులు.

**మామిడికుదురు.మార్చి05 ప్రభాతవార్త.**

మండల కేంద్రమైన మామిడికుదురు లో ఉన్న ముస్లింల స్మశానవాటిక (జన్నతుల్ ఫిర్దోస్)అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి.జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ ఖాదర్ కృషితో అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనూరాధ ఎం.పి.గ్రాంటు నుండి రూ.5 లక్షలు మంజూరు చేశారు. దీంతో స్మశాన వాటిక చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణ పనులు చేపట్టారు.ఈ పనులను అమలాపురం పంచాయతీ రాజ్ ప్రాజెక్ట్స్ ఎ.ఇ. సిహెచ్. గంగాధరరావు పరిశీలించారు. కమిటీ అధ్యక్షుడు అన్వర్ తాహెర్ హుస్సేన్, కార్యదర్శి అమీర్ హసన్, కోశాధికారి సులేమాన్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# నరసింహం కు రాజా సంఘీభావం

## -భారీ మోటారు సైకిల్ ర్యాలీ

**జగ్గంపేట/గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త):**

జగ్గంపేట గ్రామ ఉప సర్పంచ్ బండారు రాజా వందలాది యువకుల తో భారీ బైకు ర్యాలీ గా వీరవరం చేరుకొని జగ్గంపేట సమన్వయకర్త, మాజీ మంత్రివర్యులు మాజీ ఎంపీ తోట నరసింహం కి సంఘీభావం తెలిపారు. రేపు రాబోవు ఎన్నికల్లో భారీ మెజారిటీతో తోట నరసింహంని ఎమ్మెల్యే గాను,ఎంపిగా చలమలశెట్టి సునీల్ ను గెలిపించుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా యువకులు నరసింహం,రాంజీ,రాజా ను గజమాలతో ఘనంగా సన్మానించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, యువకులు, వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# మహాశివరాత్రి కి ముస్తాబవుతున్న విశ్వేశ్వర స్వామి ఆలయం

**శంఖవరం మార్చి 5 ప్రభాత వార్త**



మండలంలోని కత్తిపూడి లో వేంచేసి ఉన్న శ్రీ కాశీ విశాలాక్షి సమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో 16 ఏకాదశ ద్రవ్య రుద్రాభిషేకం మరియు జాగరణ మహోత్సవం నిర్వహించేందుకు ఆలయంలో ఆలయ సేవా కార్యవర్గం ఏర్పాట్లు ముమ్మరం చేస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మంచాల సత్యనారాయణ మాట్లాడుతూ మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయంలో 11 రకాల అభిషేక ద్రవ్యములు తొఅత్యంత వైభవంగా ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఆలయ పూజారి ర్యాలీ సుబ్రహ్మణ్య కుమార్ శర్మ మాట్లాడుతూ శివరాత్రి రోజు రాత్రి ఆరు గంటలకు ఆలయ ఆవరణలో 2008 ప్రమిదలతో సహస్ర జ్యోతిర్లింగార్చన ఎనిమిది గంటల నుండి లింగోద్భవ సమయం వరకు అభిషేకం నిర్వహించనున్నామని భక్తుల సౌకర్యార్థం అభిషేకాన్ని తిలకించేందుకు ఎల్ఈడీ స్క్రీన్లు ఏర్పాటు చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు భక్తులందరూ పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఆనంద్ రెడ్డి రమణ దుర్గా ప్రసాద్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

# సాహితీ సదస్సుకు శిఖామణికి ఆహ్వానం

**యానాం, మార్చి 5, ప్రభాతవార్త:**

యానం నియోజకవర్గం యానం అఖిల భారత తెలుగు సాహితీ సదస్సు ఈనెల 9,10 తేదీలలో కాకినాడ లోని దంటు కళా క్షేత్రంలో జరగనుందని, ఈ సదస్సుకు తనకు ఆహ్వానం అందినట్టు యానాంకు చెందిన ప్రముఖ కవి,కవిసంధ్య సంపాదకులు డాక్టర్ శిఖామణి తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు.వంగూరి ఫౌండేషన్ ఆఫ్ అమెరికా 30 వ వార్శికోత్సవం సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా రచయితల సంఘం సంయుక్త నిర్వహనలో ఈ సదస్సు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. 10న జరిగే సభలో దళిత కవిత్రయం కుసమ ధర్మన్న, గుర్రం జాషువా, బోయి భీమన్న అనే అంశంపై తాను ప్రసంగించనున్నట్టు తెలిపారు. ఈ సదస్సులో కవిసంధ్య 47వ సంచికను వంగూరి ఫౌండేషన్ అధ్యక్షుడు వంగూరి చిట్టన్ రాజు ఆవిష్కరించనున్నట్టు తెలిపారు.

# ప్రజలకు సంక్షేమం అభివృద్ధి అందించిన సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించండి.

## - ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి.

**ఆత్రేయపురం, మార్చి 5( ప్రభాతవార్త)**

రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమం అభివృద్ధి అందించిన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్నితిరిగి గెలిపించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చి ర్ల జగ్గిరెడ్డి కోరారు. ఆయన మండల కేంద్రమైన ఆత్రేయపురం మత్స్యకార పేటలో మంగళవారం సుమారు 12 లక్షల రూపాయలు నిధులతో నిర్మించే రోడ్డు పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు సంక్షేమాన్ని ప్రత్యక్షంగా అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగించిన ఈ ప్రభుత్వాన్ని తిరిగి ఆశీర్వాదించాల్సిందిగా కోరారు. ఆత్రేయపురంలో సుమారు 2 కోట్ల రూపాయలతో రౌండ్ పార్క్ నిర్మాణం, గ్రామ సచివాలయ భవన నిర్మాణం, ఆసుపత్రి భవన నిర్మాణం, పాఠశాలలు నాడు నేడు లో అభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేసి ప్రజల మన్ననలు పొందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఎంపీపీ కుండ అన్నపూర్ణ, జడ్పిటిసి బోనం సాయిబాబు, ఎంపీడీవో ఎస్ వెంకటేశ్వరరావు, ఈవోపీఆర్ ఆర్ డి శ్రీనివాస్, వైయస్ఆర్ సీపీ నాయకులు ముదునూరి రామరాజు, చిలువూరి రామకృష్ణంరాజు, కప్పల శ్రీధర్, కనుమూరి శ్రీను రాజు, నాటి స్వామి, రొట్టె రాజబాబు, సరళ్ల ధనలక్ష్మి పండు, గాదిరాజు రామకృష్ణరాజు, గ్రామ కార్యదర్శి కృష్ణ పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు మహిళలు ప్రజలు పాల్గొన్నారు.



# ఏపీ ఆర్టీసీ యూనియన్ ఆధ్వర్యంలో రామ్మోహన్ రావు 19వ వర్ధంతి వేడుకలు

**గోకవరం, మార్చ్ 5ప్రభాత వార్త**

ఆర్టీసీ కాంప్లెక్స్ డిపో సమీపంలో ఆర్టీన్ వర్కర్స్ ఆధ్వర్యంలో నేషనల్ మజ్దూర్ అసోసియేషన్ స్థాపకులైన రామ్మోహన్ రావు 19వ వర్ధంతి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. రామ్మోహన్ రావు చిత్రపటానికి పూలమాలలు వేసి కొబ్బరికాయ కొట్టి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థకు ఆయన అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా ఆర్టీసీ కార్మికులు మాట్లాడుతూ ఆర్టీసీ వ్యవస్థలోనే ఆయన ఒక ప్రభంజనం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ పి పి టి డి నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ ప్రెసిడెంట్ వి.వి.వి.శ్రీనివాస్,సెక్రెటరీ ఎం.ఎం.ఎస్.నారాయణ,గ్యారేజ్ సెక్రెటరీ ఫణి శంకర్,రీజనల్ బాద్యులు బి.చంద్రరావు,చైర్మన్ కోమరి పురి శ్రీనివాస్ సభ్యులు తటవర్తి.బాబ్జి, ఆర్. ఎస్ కుమార్, ఎస్. వెనకటేష్, ఎస్.ఎస్.అయ్యప్ప కె.తమ్మన్న దొర కిషోర్ రామకృష్ణ భవరం. శ్రీను జి. రాముతదితరులు పాల్గొన్నారు.



# ఓటు హక్కు పై అవగాహన

**గండేపల్లి మార్చి 5 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరం పాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల లో గల ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో జె ఎన్ టి యూ కే ఆదేశాల మేరకు తమ దత్తత గ్రామాలు అనూరు,కొండపల్లి లో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమం లో బాగాంగా ప్రిన్సిపాల్ డా. ఎం. శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రతీ ఒక్కరూ ఓటు హక్కు ను కలిగి ఉండాలి అని, ప్రజాస్వామ్యం లో ఓటు అనేది ఒక ఆయుధం లాంటిది అని,మనం ఎన్నుకున్న నాయకుడుదేశాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలి అంటే ఓటు ను సక్రమంగా వినియోగించి సరైన నాయకుణ్ణి ఎన్ను కోవాలి అని అన్నారు,18 సంవత్సరాలు నిండిన అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు కలిగి ఉండాలి అని తెలిపారు. విద్యార్థులు అందరు గ్రామంలో ప్రజలకు ఓటు హక్కు పై అవగాహనా కల్పించారు.ఈ కార్యక్రమం లో కళాశాల డీన్. వి.సత్యనారాయణ, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం అధికారులు బి.రాంబాబు, ఐ వి.ఆంజనేయులు వాలంటీర్స్, విద్యార్థులు పాల్గొన్నారు



# గత ప్రభుత్వంలో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధిని చేసి చూపించాం

## - ప్రభుత్వ విప్ - ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

## - రూ. 4 కోట్లతో చేపట్టే రోడ్ల పనులకు శంకుస్థాపన

**రావులపాలెం, మార్చి 05 (ప్రభాతవార్త) :**

గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమం, అభివృద్ధి చేసి చూపించామని నియోజకవర్గ సర్వతోముఖాభివృద్దే ధ్యేయంగా పనిచేస్తున్నామని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి అన్నారు.మంగళవారం కొత్తపేట నియోజకవర్గంలో సుమారు రూ.4 కోట్ల నిధులతో చేపట్టే రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో గత ప్రభుత్వ హయాంలో కేవలం శిలాఫలకాలకే పరిమితమైన చాలా రోడ్లను తాము నిర్మించి చూపించామని చెప్పారు. రావులపాలెంలోని పలివెల మీడియం డ్రైన్ పనులకు గత ప్రభుత్వంలో కేవలం శిలాఫలకం మాత్రమే వేస్తే తాము పని పూర్తి చేసి చూపించామన్నారు. ఈరోజు రూ.4 కోట్లతో చేపట్టే రావులపాలెం మండలం ముమ్మిడివరప్పాడు రోడ్డు, అమలాపురం- బొబ్బర్లంక రోడ్డు, వెలిచేరు నుంచి బొబ్బర్లంక వరకు రోడ్డు మరమ్మత్తులు, రాజవరం - పొదలాడ రోడ్డు, బొబ్బర్లంక నుంచి అంకంపాలెం శివారు వరకు మరమ్మత్తులు, ఊబలంక నుంచి ర్యాలి రోడ్డు మరమ్మత్తులు, ర్యాలి నుంచి బుల్లియరేవు, పాటి చెరువు మీదుగా అంకంపాలెం వెళ్ళే రోడ్డు మరమ్మత్తులు, గోపాలపురం నుంచి పూరేటి వారి చెరువు, లక్ష్మీ పోలవరం మీదుగా పొడగట్లపల్లి వెళ్ళే రైలు మరమ్మత్తులు, ఉచ్చిలి నుంచి వద్దిపర్రు వెళ్ళే రోడ్డు మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసామని, త్వరితగతిన పనులు పూర్తిచేసి నమ్మి గెలిపించిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటామని అన్నారు. ప్రజలకు ఇంత మంచి చేస్తుంటే ఎక్కడా ఒక అవినీతి మచ్చ వెయ్యలేక ప్రతిపక్షాలు ప్రతి పనిలో ఆటంకాలు కలిగించాయన్నారు. 2024లో ప్రజా ప్రభుత్వం దిశగా అడుగులు వేస్తున్న జగన్



ను మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిశీలించి పరిష్కరించే పరిపాలన - ఎంపీ గీత

**యు. కొత్తపల్లి, మార్చి 5ప్రభాతవార్త :**

ప్రజల సమస్యలు నేరుగా పరిశీలించి పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పరిపాలన సాగిస్తున్నారని కాకినాడ ఎంపీ, పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జ్ వంగా గీతా విశ్వనాథ్ అన్నారు. మండలంలోని నాగులాపల్లిలో మంగళవారం సర్పంచి వడిశెట్టి గౌరీ రాజేశ్వరి, వైఎస్ఆర్ సీపీ నాయకుడు, ప్రముఖ సైకాలజిస్ట్ వడిశెట్టి నారాయణ రెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికీ తిరుగుతూ ప్రభుత్వం ద్వారా పొందిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి గ్రామ సచివాలయాల పరిధిలో సమస్యలు పరిష్కారం కోసం రూ.40 లక్షలు కేటాయించారన్నారు. ప్రజల అభివృద్ధి , లబ్ధిని చేకూర్చి ముఖ్యమంత్రి ఓట్లు అడుగుతున్నారని, అటువంటి సీఎం దేశంలో మరెక్కడా లేరన్నారు. గ్రామాల అభివృద్ధి అధికారులు ప్రజాప్రతినిధులు సహకారంతోనే జరుగుతాయన్నారు. త్రాగునీటి సమస్య పరిష్కారం కోసం జల జీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంకు, పైప్ లైన్ నిర్మాణం పనులు జరుగుతున్నాయి. గతంలో కమ్యూనిటీ భవనం కోరడం జరిగిందని దానికి రూ. 50 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగింది. కార్యక్రమంలో వైస్ ఎంపీపీలు మాదిరెడ్డి దొరబాబు, చెట్టు బత్తిని సురేష్ కుమార్, మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు ఆనాల సుదర్శన్, ఉపసర్పంచి గుర్రాల చిరంజీవి కుమార్, మండల వ్యవసాయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల బాబులు, వైఎస్ఆర్ సీపీ జిల్లా యువజన అధ్యక్షుడు కొప్పన శివనాథ్, రాష్ట్ర స్వచ్ఛ ఆంధ్ర డైరెక్టర్ బి.సాయి పలువురు సర్పంచులు, ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.



# ఆదర్శనీయుడు చిట్టాబ్బాయి. మిథున్ రెడ్డి, విశ్వరూప్

**అమలాపురం టౌన్,మార్చి 5 ప్రభాతవార్త.**

పార్టీ లకు,వర్గాలకు అతీతమైన నేత గా అందరివాడు గా కుడుపూడి చిట్టబ్బాయి ప్రజలలో నిలిచివున్నారని ఉభయ గోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,రాష్ట్ర రవాణా శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ లు అన్నారు.అమలాపురం గడియారస్తంభం సెంటర్ లో దివంగత మాజీ శాసనసభ్యులు కుడుపూడి చిట్టిబ్బాయి కాంస్య విగ్రహం ఆవిస్కరణ జరిగింది. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమం లో ముఖ్య అతిధులుగా,ఉభయగోదావరి జిల్లాల రీజనల్ కో ఆర్డినేటర్ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి,రాష్ట్ర రవాణ శాఖా మంత్రి పినిపే విశ్వరూప్ లు హాజరయ్యారు.మిథున్ రెడ్డి మాట్లాడుతూ చిట్టబ్బాయి సేవలను కొనియాడుతూ ఆయన లేనిలోటు తీరనిదన్నారు.మంత్రి విశ్వరూప్ మాట్లాడుతూ చిట్టబ్బాయి తో తనకు వున్న అనుభంధం మరువనిదని నియోజకవర్గంలో తనకెంతో మార్గ దర్శకునిగా వున్నారన్నారు. పలువురు వక్తలు చిట్టబ్బాయి తోవున్న అనుభవాలు గుర్తు చేసుకున్నారు.ఈ కార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్,ఎంపీ చింతా అనురాధ, ఎమ్మెల్యేలు చిర్ల జగ్గిరెడ్డి,రాపాక వరప్రసాద్,ఎమ్మెల్సీలు కుడుపూడి సూర్యనారాయణ రావు,బొమ్మి ఇస్రాయిల్,మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు,వైఎస్సార్ సీపీ రాష్ట్ర మహిళా కార్యదర్శి దేవరపల్లి గీత,

మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ దంగేటి దోలామణి రుద్ర,ఎంపీపీ కుడుపూడి భాగ్యలక్ష్మి బాబు,పట్టణ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంసాని బులి నాని,రాష్ట్ర బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ మంగళంపల్లి అంజిబాబు నాయకులు చెల్లుబోయిన శ్రీనివాసరావు, వంటెద్దు వెంకన్నాయుడు,మట్టపర్తి నాగేంద్ర రావు తదితర నాయకులు పాల్గొన్నారు.



# ఆలయాలకు నూతనశోభ ముఖ్యమంత్రి చలవే

**- రూ.650 కోట్లతో నూతన ఆలయాలు, పునర్నిర్మాణం**

**- డిప్యూటి సిఎం కొట్టు సత్యనారాయణ**

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** సీఎం జగన్మోహన్‌రెడ్డి ప్రోత్సాహంతో రాష్ట్రంలోనిఆలయాలన్నిటికి నూతన శోభ వచ్చిందని రాష్ట్ర డిప్యూటీ సీఎం, దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. సోమవారం కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ, శాస్త్ర, సాంకేతికశాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో కలసి సుమారు రూ.59 కోట్లుతోచేపట్టిన పలుఅభివృద్ధిపనులకు ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు చేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని ప్రధాన ఆలయాల్లో పూర్తిస్థాయిలో ప్రసాదం తయారీకిపోటు, భవిష్యత్తులో భక్తుల రద్దీని బట్టిక్యూకాంప్లెక్స్‌లు, అన్నదానం స్టాల్స్ వాహనపార్కింగ్‌సౌకర్యం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇందుకోసం ఆయా ఆలయాల్లో మాస్టర్‌ప్లాన్‌లను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ మేరకు కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో 152కోట్లు రూపాయలతో పలుఅభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలి పారు. ఇందులో రూ.23 కోట్లుతో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పూర్తికాగా 18 కోట్లు రూపాయల పనులు పురోగతిలో వున్నాయన్నారు. అలాగే అలాగే 44 కోట్లు రూపాయల పనులు ప్రారంభించాల్సి వుందని మంత్రి తెలిపారు. అలాగే రాష్ట్రంలో ప్రముఖఆలయాలైన శ్రీకాళహస్తి దేవస్థానంలో రూ.80 కోట్లుతో, శ్రీశైలందేవస్థానంలో రూ.215కోట్లు, విజయవాడకనకదుర్గమ్మ దేవస్థానంలో రూ.225 కోట్లుతో, అన్నవరం దేవస్థానంలో రూ.70 కోట్లుతో, సింహాచలం దేవస్థానంలో రూ.50 కోట్లుతో, ద్వారకా తిరుమల దేవస్థానంలో రూ.70 కోట్లు రూపాయలతో భక్తులకు కావలసిన సౌకర్యాల కల్పనకు మాస్టర్ ప్లాన్‌ను తయారు చేసి అమలు చేశామన్నారు.



స్వామివారికి పట్టు వస్త్రాలను తీసుకువస్తున్న దేవాదాయ మంత్రి కొట్టు సత్యనారాయణ

అదేవిధంగా రూ.650 కోట్లుకామన్‌గుడ్ ఫండ్ నిధులను శాస్త్రోక్తంగా రాష్ట్రంలోని పురాతనఆలయాల పునర్నిర్మాణం, నూతన ఆలయాల నిర్మాణం కోసం ఖర్చుచేస్తున్నట్లు మంత్రి కొట్టు సత్యనారాయణ చెప్పారు. ముఖ్య మంత్రి సంకల్పంతో ప్రతిగ్రామంలో దేవాలయాల నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా టీటీడీ వారి సౌజన్యంతో శ్రీవాణి ట్రస్ట ద్వారా 370 కోట్లుతో 3,750 దేవాలయాలను గ్రామాల్లో నిర్మిస్తున్నట్లు తెలిపారు.

# మీ బిడ్డనంటున్నాడు.. ప్రజలారా జాగ్రత్త..

- జగన్ కంపెనీలు కళకళ.. రాష్ట్ర ఖజానా దివాలా
- టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్



**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** గత అయిదేళ్లుగా సిఎం జగన్‌రెడ్డి సొంతం కంపెలన్నీ వేల కోట్ల లాభాలతో కళకళలాడుతుంటే... అడ్డగోలు అప్పులతో రాష్ట్రఖజానాను మాత్రం దివాలా తీయించారని టిడిపి జాతీయ అధ్యక్షుడు నారా లోకేష్ దుయ్యబట్టారు.. ఒక్కటంటే ఒక్క కొత్త కంపెనీని తెచ్చియువతకు ఉద్యోగాలివ్వటం చేతగాని సిఎం,... అప్పులు తేవటంల మాత్రం పిహెచ్‌డి చేశారన్నారు.. రాష్ట్ర పరిపాలనా కేంద్ర సచివాలయాన్ని రూ.370 కోట్లకు తాకట్టుపెట్టిన జగన్.. తాజాగా రాష్ట్రంలో ఖనిజ సంపదను తాకట్టు పెట్టి రూ.7వేల కోట్లు అప్పుతెచ్చారని విమర్శించారు.. ఇప్పటికే మందుబాబులను తాకట్టుపెట్టి రూ.33వేల కోట్లు అప్పు తెచ్చిన జగన్ జమానాల ఇక మిగిలింది 5 కోట్ల జనం మాత్రమే అని తెలిపారు.. ఇప్పటికే నేను మీ బిడ్డనంటూ వేదికలపై ఊదరగొడుతున్న జగన్‌మోహన్‌రెడ్డి మాటల వెనుక అంతర్యాన్ని గుర్తించి రాబోయే 2 నెలలపాటు ఆయనతో జాగ్రత్తగా ఉండాల్సిందిగా రాష్ట్ర ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

# ప్రజలఆర్థికస్థితులు పెంపొందించేలా సంక్షేమ పథకాలు : మంత్రి పెద్దిరెడ్డి

**బోయకొండ(చౌడేపల్లి), మార్చి 5 ప్రభాతవార్త** పేదల ఆర్థిక స్థితి పెంపొందించే దిశగా వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకా లను ప్రవేశపెట్టి అమలు చేస్తోందని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అన్నారు. శక్తిక్షేత్రం బోయకొండ పాదాల చెంత రూ. 1.89కోట్లతో నెడ్‌క్యాప్ ఏర్పాటు చేసిన 300కెవి సోలార్‌రూఫ్‌పవర్ ప్లాంటు, చుడా ఆధ్వర్యంలో రూ. 25లక్షలతో నూతనంగానిర్మించిన ఉద్యానవనంను మంత్రిపెద్దిరెడి ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలనే కాకుండా ప్రజల ఆర్థిక స్థితిగతులనుపెంపొందించేఅనేక పథకాలు రూపొందించి అమలు చేస్తున్నా రన్నారు. దేశంగర్వించ తగ్గసచివాలయ, వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చి ఇళ్ళవద్దకే పాలన అందించామన్నారు. గత ప్రభుత్వంతో పోల్చితే వైకాపా ప్రభుత్వంలో పేదరికమే కొలమానంగా పారదర్శక పాలన అందిస్తున్నామన్నారు. శక్తిక్షేత్రం బోయకొండలో రాబోయే40ఏళ్ళఅభివృద్ధిని చేసిచూపించామన్నారు. యాత్రీకు లకువసతిసౌకర్యాలు, ఆహ్లాదకరమైన వాతావరణంకోసం వనాలు వంటి వాటితో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేశామన్నారు. సంక్షేమం, అభివృద్ధి ఇదే విధంగాకొనసాగాలంటేరాబోయేఎన్నికల్లో జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర వైకాపా కార్యదర్శి పెద్దిరెడ్డి, మంత్రి పెద్దిరెడ్డి మనువడురిషాంత్‌రెడ్డి, ఉడా, చుడాఛైర్మన్లు వెంకట్రెడ్డియాదవ్, పురుషోత్తమ్‌రెడ్డి, రాష్ట్ర దృశ్యకళలు అకాడమీ వైకాపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎపిలో ఇక ప్రతి యేటా జూన్ 20న రెవెన్యూ డే

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఇకపై ప్రతి ఏటా రెవెన్యూ దేను జూన్20న నిర్వహించాలని ప్రభుత్వం నిర్వహించింది. ఆ మేరకు ప్రభుత్వం నోటిఫికేషన్‌ను జారీ చేసింది. ఆ రోజున మండల స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు రెవెన్యూ పరిధిలో ఉత్సవాలు నిర్వహించాలని వెల్లడించింది. ఈ సందర్భంగా రెవెన్యూశాఖ ప్రజలకు అందిస్తున్న సేవలు, భూ వ్యవహారాలు, వివిధ ప్రయోజనాల కోసం అందించే ధృవీకరణ పత్రాలు, నీటి పన్నుతో సహా పలు అంశాలపై అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. పదవీ విరమణ చేసిన రెవెన్యూ ఉద్యోగులను ఆ రోజు సన్మానించుకోవాలని సన్మానించుకోవాలని సూచించింది. జీవో ఎంఎస్ నెం 81 కింద ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి ఈ ఉత్తర్వులు జారీ చేసారు. దేశానికి స్వాతంత్రం రాక ముందు ఈస్ట్‌ఇండియా కంపెనీ పాలకులు 17886 జూన్20న రెవెన్యూబోర్డు ఏర్పాటు చేసారు. ఈ బోర్డు ఏర్పాటైంది జూన్ 20వ తేదిన. ఇప్పుడు 238 తరువాత ఏపీలో రెవెన్యూ దేని ప్రకటించినట్లు ప్రభుత్వ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

# లోకక్షేమం కోసం షణ్ముఖయాగం శుభపరిణామం

**- ధార్మిక శక్తిపుంజుకుని టిటిడి ఛైర్మన్ భూమన కరుణ, ఇఒ ధర్మారెడ్డి**

**- విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి**



**తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** లోకకళ్యాణం కోసం తిరుమల తిరుపతి దేవస్థానం ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి షణ్ముఖయాగం నిర్వహించి, మహాపూర్ణాహతిలో పాల్గోనే అవకాశం కలగడం చాలా ఆనందంగా ఉందని విశాఖ శారదాపీఠాధిపతి స్వరూపానందేంద్రసరస్వతి స్వామి తెలిపారు. ధార్మికమైన శక్తిని పుంజుకుని టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి ఎన్నో అద్బుతమైన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా, ఎందరు పనికిమాలిన విమర్శలు చేసిన పట్టించుకోకుండా ఆధ్యాత్మిక జీవనం సాగిస్తున్నారన్నారు. తిరుపతిలోని పద్మావతిపురంలో జరిపించిన షణ్ముఖయాగం ముగింపు మహాపూర్ణాహుతి కార్యక్రమం మంగళవారం ఉదయం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రసరస్వతి స్వామి విచ్చేశారు. ఆధ్యాత్మిక భావన ఉట్టిపడేలా ,హిందూ ధర్మాన్ని మరింత వ్యాప్తిచేసేలా టిటిడి ఛైర్మన్ కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డి చేస్తున్న సేవలు అభినందనీయమాన్నారు. పలు పత్రికలు, సోషల్‌మీడియాలలో పనికిరాని అవాకులు చవాకులు ప్రసారం చేస్తున్నా ఏమీ ఖాతరుచేయకుండా ధార్మికపథం వైపు నడుస్తుండటం అభినందనీయన్నారు. గతంలో తిరుమలలో వేయికాళ్లమండపం, అర్చకులు గురించి, క్రిందిస్థాయి దేవాలయాల కోసం విశాఖశారదీపీఠం పోరాటం చేసిందన్నారు. టిటిడిలో ఎంతోమంది ఛైర్మన్లు వచ్చారుగానీ కరుణాకర్‌రెడ్డి తనదైన పాలనసాగిస్తూ ముద్ర వేసుకున్నారన్నారు. దళితవాడల్లో దళిత గోవిందం, భజనలు, స్వామివారి కల్యాణాలు నిర్వహించి మతమార్పిడులను అరికట్టగలిగారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయాంలో వేదపాఠశాలను యూనివర్సిటీగా మార్చారని అన్నారు. ఇంత మంచి కార్యక్రమాలు చేస్తున్న కరుణాకర్‌రెడ్డి, ఇఒ ధర్మారెడ్డిపై అసంబద్ధ వ్యాఖ్యలు చేయడం మంచిదికాదన్నారు. మహాపూర్ణాహుతిలో పాల్గోనేందుకు విచ్చేసిన విశాఖశారదాపీఠాధిపతి స్వరూపానందేంద్ర సరస్వతి స్వామి, ఉత్తరాధికారి స్వాత్మానందేంద్రసరస్వతి స్వామిలకు టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి దంపతులు, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, నగరపాలక ఉప మేయర్ భూమన అభినయ్‌రెడ్డి దంపతులు, శ్వేత సంచాలకులు భూమన్ దంపతులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం వీరందరినీ స్వామివారు వేదాశీర్వదించారు.



# ఎండ వేడినుండి భక్తులకు ఉపశమనం

**తిరుమల,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** మార్చి మొదటివారంలోనే వేసవి ఉష్ణోగ్రతలు తీవ్రంగా ఉండటంతో కలియుగవైకుంఠం తిరుమలలో సూర్యునివేడి ప్రభావం ఎక్కువైంది. ఉదయం 10గంటల సమయానికే భక్తులు ఆలయం ముందు ,పరిసరాల్లో నడవలేక పరుగులు తీస్తున్నారు. ఈ ఎండకు ఉపశమనం కల్పిస్తూ కూల్‌పెయింట్, ఎప్పటికప్పుడు పైపులద్వారా నీళ్ళు చల్లడం, కార్పెట్లు వేసి నీళ్ళు చలుతున్నారు. భక్తులకు ఎండ వేడినుండి రక్షణగా పలు చర్యలు తీసుకుంటున్నారు. ఆలయం ముందు ఆరోగ్యవిభాగం సిబ్బంది నీళ్ళుపట్టి చల్లదనం చేకూరుస్తున్నారు.

# కాణిపాక దేవస్థానం వారిచే పట్టువస్త్రాల సమర్పణ



చిత్రపటం బహూకరిస్తున్న ఆలయ ఇఒ

**శ్రీశైలంప్రాజెక్టు,మార్చి05,పభాతవార్త** శ్రీశైలమహక్షేత్రంలో జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకోని ఐదవ రోజు మంగళవారంనాడు శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం కాణిపాక దేవస్థానం తరుపున ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి, కార్యనిర్వహాణాదికారి ఎ.వెంకటేశు ఈ పట్టు వస్త్రాలను సమర్పించడం జరిగింది. కాగా ఈ సమర ్పణ కార్యక్రమంలో ముందుగా ఆలయ రాజగోపురం వద్ద సంప్ర దాయాన్ని అనుసరించి దేవస్థానం ఈఓ డి.పెద్దిరాజు, అర్చకస్వాములు, వేదపండింతులు శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానం అధికారులకు సంప్రదాయాన్ని అనుసరించి వారికి స్వాగతం పలికారు. తరువాత ఆలయ రాజగోపురం వద్ద వస్త్ర సంకల్పం పఠించబడింది. ఆ తరువాత పట్టువస్త్రాలకు ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. అనంతరం కాణిపాక దేవస్థాన అధికారులు, అర్చకస్వాములు మేళతాళాలతో ఆలయ ప్రవేశం చేసి సంప్రదాయబద్దంగా స్వామిఅమ్మవార్లకు పట్టువస్త్రాలు సమర్పించబడ్డాయి. ఈ సందర్భంగా ఆ దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు ఎ.మోహన్‌రెడ్డి మాట్లడుతూ మహా శివరాత్రి పర్వ దినాలలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలను సమర్పించడం తమ అదృష్టంగా భావిస్తున్నా మన్నారు. ఈఓ వెంకటేశ్ మాట్లడుతూ ప్రతీ సంవత్సరం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో కాణిపాకం దేవస్థానం తరుపున పట్టువస్త్రాలను అనవాయితీగా సమర్పించడం జరుగుతోందన్నారు.

# సమాజంలో నైతిక విలువలను కాపాడుటకు మదరసాలు అవసరం

**సూళ్లూరుపేట మత గురువు హాఫీజే ఖుర్ ఆన్ ఖారీ షహాజాద్ ఆలం**

**శ్రీకాళహస్తి,మార్చి 5 ప్రభాతవార్త** సమాజంలో నైతిక విలువలను కాపాడుటకు మదరాసాలు ఎంతో అవసరం అని సంప్రదాయ విద్యతో సమాజంలో గౌరవం పెరుగుతుందని గుర్తింపు వస్తుందని నెల్లూరుజిల్లా సూళూరుపేటకు చెందిన మత గురువు హాఫీజే ఖుర్ ఆన్ ఖారీ షహజాద్ ఆలం అన్నారు. శ్రీకాళహస్తికి సమీపంలోని తొట్టంబేడు మండలం రామచంద్రాపురంలో వెలసిన జామియల్ దారుల్ ఉలం మహమ్మదీయ అరబ్బి మదరసా 5వ వార్షికోత్సవ సభకు ఆయన ముఖ్యఅతిధిగా వచ్చారు. ఈ సందర్భంగా మంగళవారం ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ నేడు సమాజంలో ఇస్లాం మతానికి సంబంధించి అరబ్బి విద్యకు సంబంధించి తల్లిదండ్రుల్లో ఓ రకమైన న్యూనతా భావం ఉందన్నారు. సంప్రదాయ విద్యను చదువుకొని జీవనం ఎలా గడపాలి? కుటుంబాన్ని ఎలా పోషించుకోవాలనే సందిగ్దంలో కొట్టుమిట్టాడుతున్నారన్నారు. పుట్టించిన అల్లాహ్ మానవ జీవనాన్ని ఏ నాడో నిర్ధారించారన్నారు.

మత గురువులకు వచ్చే కొద్దిపాటి వేతనంతో ప్రశాంతంగా జీవనం గడుపుతున్నారని అయితే నేడు సమాజంలో లక్షలకు లక్షలు సంపాదిస్తున్న సాఫ్ట్‌వేర్, ఇంజనీర్లు, డాక్టర్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని వివరించారు. నేడు సంప్రదాయాలకు సంబంధించి అవగాహన లేకపోవటంతో నిత్యం అవాంతరాలు, అవాంఛనీయ సంఘటనలతో తల్లిదండ్రులుస తమతమౌతున్నారన్నారు.

# మార్చి 9న చలో నందిగామ రాష్ట్ర సదస్సు

**ప్రజాసోషలిస్టు కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షుడు లామ్ జైబాబు**



మీడియాతో మాట్లాడుతున్న లామ్ జైబాబు

**విజయవాడ, మార్చి 5, ప్రభాత'వార్త' :** ఈనెల 9న నందిగామలో రాష్ట్ర సదస్సు నిర్వహిస్తున్నట్లు ప్రజాసోషలిస్టు కూటమి రాష్ట్ర ఉపాధ్యక్షులు లాం జై బాబు తెలిపారు. మంగళవారం ప్రెస్‌క్లబ్‌ల ఆయన మీడియాతో మాట్లాడుతూ రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ దుర్భర పరిస్థితిలోవుందని, దళిత గిరిజనులపై దాడులు, హత్యలు, అక్రమ కేసులు పెరిగాయని, రాష్ట్ర అభివృద్ధి కుంటుపడిందని, సమాజం విలువలు దిగజారి ప్రజాస్వామ్యవిలువలు తగ్గిపోయాయని మన రామరాజ్యం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు ఎంకెఎన్ ధనుష్ ప్రజలకోసం ప్రజా పక్షాన ప్రజా సోషలిస్టు కూటమితో పార్లమెంటు, అసెంబ్లీ అభ్యర్థులను జరగబోయే ఏపి ఎన్నికల్లో నిలబెడుతున్నామన్నారు. ఓబిసిలపైకి ఓబిసిలను ఉసికొల్పి అన్ని రంగాల్లో అవకాశాలన్నీ ఈ వర్గాలకు దూరం చేస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి ప్రత్యేకహోదా, విభజనచట్టం హామీలు సాధనకోసం అని ్న పార్టీలు, ప్రజాసంఘాలు కలిసి కూటమిగా ఏర్పాటైన ఈ ప్రజాసోషలిస్టు కూటమినుండి పోటీచేస్తున్న 175 మంది శాసనసభ, 25 పార్లమెంట్ సభ్యులను గెలిపించాలని కోరారు. అనంతరం కరపత్రాన్ని విడుదల చేశారు. కూటమి నిర్వహించే ఈ సదస్సులో పాల్గొని విజయవంతం చేయాలని అన్ని వర్గాల ప్రజలను కోరారు.

# తిరుపతి ఉప ఎన్నికల పరిణామాలు పునరావృతం కాకూడదు

**- సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్తకార్యదర్శి లక్ష్మణరెడ్డి**

**తిరుపతి,మార్చి 5ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతి పార్లమెంట్‌కు గతంలో జరిగిన ఉప ఎన్నికల సందర్భంగా సాంకేతిక నైపుణ్యాన్ని ఉపయోగించి 35వేల నకిలీ ఓట్లు సృష్టించారని, ఇలాంటి పరిస్థితులు రాష్ట్రంలో మళ్ళీ పునరావృతం కాకుండా చూసుకోవాలని అన్ని రాజకీయపార్టీలు, మేధావులు, పౌరసంస్థలకు సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ పిలుపునిచ్చింది. 'ఓటేద్దాం ప్రజాస్వామ్యాన్ని బలోపేతంచేద్దాం" కార్యక్రమం మంగళవారం తిరుపతిలో జరిగింది. సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ సంయుక్తకార్యదర్శి వల్లంరెడ్డి లక్ష్మణరెడ్డి, జి.ఫల్గుణకుమార్, కోటాపురుషోత్తం, ఆచార్య కిరణ్‌క్రాంత్‌చౌదరి, రాజేష్ తదితరులతో కూడిన సిటిజన్స్ ఫర్ డెమోక్రసీ ప్రతినిధులు పాల్గొని రానున్న ఎన్నికల్లో ఓటు హక్కును ప్రతి ఓటరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రాజకీయ పార్టీల మధ్య ఉండాల్సిన సైద్ధాంతిక విభేధాలు కనుమరుగై ఆయారామ్ గయారామ్ సంస్కృతి కొనసాగుతుందన్నారు. ప్రతిపక్షాలపై దాడులు, ఘర్షణలు, అధికార యంత్రాంగంతో ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలు, అధికార పార్టీలు కొనసాగించడం ప్రజాస్వామ్యానికి అవరోధమన్నరు. అభివృద్ధి ,సుపరిపాలన ఉపాధి కల్పనకు తోడ్పడే నిజాయితీపరులైన నేతలను ఎన్నుకుంటేనే ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రలోభాలకు లోనుకాకుండా ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలన్నారు.

# కోర్టు ఆవరణలో టిడిపి నాయకులపై మాజీ ఎమ్మెల్యే వంశీ దాడి

**నెలరోజుల్లో లేపేస్తానంటూ హెచ్చరికలు**




పోలీసులతో చర్చిస్తున్న గన్నవరం టిడిపి అభ్యర్ధి యార్లగడ్డ వెంకట్రావ్

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** ఇన్నాళ్ళు టిడిపి శ్రేణులపై తన అనుచరులు, కిరాయి గూండాలతో దాడులు చేయించిన గన్నవరం తాజా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీమోహన్ నేరుగా తానే రంగంలోకి దిగి టిడిపి నాయకులపై కోర్టు ప్రాంగణంలో దాడులు చేసారు. బాధితుల కథనం ప్రకారం విజయవాడ రూరల్ మండలం ప్రసాదంపాడు గ్రామ ఉపసర్పంచ్ టిడిపి నాయకులు గూఢవల్లి నరసయ్య కోర్టు వాయిదా ఉండటంతో కుమారుడు, కారుడ్రైవర్‌లతో కలిసి మంగళవారం విజయవాడలోని కోర్టుకు వచ్చారు. ఇదే సమయంలో కోర్టు వాయిదాకు హాజరయ్యేందుకు గన్నవరం మాజీ ఎమ్మెల్యే వంశీ అతని అనుచరులు కోర్టువచ్చారు. కోర్టు ఆవరణలో నరసయ్య, అతని కుమారుని, డ్రైవర్‌ను చూసిన వంశీ ఆగ్రహంతో వారిపైకి దూసుకుపోయి వారి ఫోన్‌లు లాక్కుని వారిపై దాడి చేసారు. వంశీతోపాటు అతని అనుచరులు దాడిచేసి కొట్టారని బాధితులు తెలిపారు. రాజకీయంగా తనకే ఎదురు నిలుస్తారా నెలరోజులు తిరిగే లోపు మీఅందర్ని చంపుతానంటూ తీవ్రంగా బెదిరించినట్లు బాధితులు చెప్పారు. సమీపంలో ఉన్న పోలీ సులను పిలిచి వీరిని లోపల వేయండి అని వంశీ పోలీసులను ఆదేశించారు. వెంటనే పోలీసులు త్యుత్సాహం, స్వామిభక్తితో దాడిచేసిన వారిని వదలిపెట్టి బాధితుల్ని సూర్యారావుపేట పోలీస్‌స్టేషన్‌కు తరలించి నిర్బంధించారు. బాపులపాడు మండలం కానుమోలులో ఉన్న గన్నవరం నియోజకవర్గ టిడిపి అభ్యర్ది యార్లగడ్డ వెంకట్రావ్‌కు బాధితులు సమాచారం ఇచ్చారు. వెంటనే సూర్యాపేట స్టేషన్‌కు వచ్చిన వెంకట్రావ్ దాడిచేసిన వారిని వదలివేసి బాధితుల్ని స్టేషన్‌లో నిర్బంధించటమేంటని పోలీసులను ప్రశ్నించారు. ఇప్పుడే వదలివేస్తున్నామంటూ తాత్సారం చేస్తుండటంతో యార్లగడ్డ పోలీసుల తీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేస్తూ స్టేషన్ ఎదుట ధర్నాకు ఉపక్రమించారు. సమాచారం తెలుసుకున్న టిడిపి శ్రేణులు పెద్దసంఖ్యలో పోలీస్‌స్టేషన్‌కు చేరుకోవటంతోపాటు యార్లగడ్డ ఆందోళనకు సిద్దం కావటంతో బాధితుల్ని పోలీసులు విడిచి పెట్టారు. అనంతరం కోర్టువాయిదాకు హాజరైన నరసయ్య ఘటనను న్యాయమూర్తికి వివరించి బాధి తుల మైన తమనే పోలీసులు నిర్బంధించారన్నారు.

# కాణిపాకంలోరూ.59 కోట్లతో ప్రారంభోత్సవాలు,శంకుస్థాపనలు

**కాణిపాకం, మార్చి 5 ప్రభాతవార్త:** కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో భక్తుల సౌకర్యార్థం 59.10 కోట్లు రూపాయల వ్యయ అంచనాలతో చేపట్టిన అభివృద్ధి పనులకు సోమవారం దేవాదాయశాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ రాష్ట్ర విద్యుత్ అటవీ పర్యావరణ, శాస్త్ర, సాంకేతికశాఖమంత్రిపెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిల చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలుచేశారు. కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల వసతి కల్పనలో భాగంగా మాస్టర్‌ప్లాన్‌ను అమలు చేస్తోంది. ఈమేరకు రూ.59.10 కోట్లు అభివృద్ధి పనులకు సోమవారం ఉదయం ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించారు. ఈమేరకు దేవస్థానం వద్ద రూ.4.86 కోట్లుతో నూతనంగా నిర్మించిన లడ్డూపోటు భవనం, రూ.12.12 కోట్లుతో నిర్మించిన వినాయకసదన్ అతిథిగృహం రెండు, మూడు అంతస్థుల భవనం ఐదు కోట్లుతో నిర్మించిన 750 మీటర్లు పొడవైన 100 అడుగుల వెడల్పు రోడ్డు, 30 లక్షలతో నిర్మించిన గోశాల ప్రహరీగోడ, 32 లక్షలతో నిర్మించిన చెత్తనుండిసంపదతయారీకేం ద్రాన్నిమంత్రులు ప్రారంభించారు. అలాగే రూ.1.10 కోట్లుతో ప్రధానఆలయంలోని శ్రీవీరాంజనేయస్వామి ఆలయం పునర్నిర్మాణంకు, రూ.24 కోట్లతోశ్రీగణేష్ క్యూకాప్లెక్స్ నిర్మాణానికి, 3.50 కోట్లుతో నిర్మించనున్న నిత్యాన్నదాన ప్రసాదభవనానికి, రూ.1.10కోట్లుతో బహుదానదిలో నదీ స్నానపు ఘట్టాలకు, రూ.3.30 కోట్లు రూపాయలతో దాతల సహకారంతో నిరి ్మంచనున్న విఐపీ అతిథి గృహానికి, 25 లక్షల రూపాయల వ్యయంతో స్వామి వారి ఆలయ సమీపంలో నిర్మించనున్న 100అడుగులరోడ్డుకు, రూ.3.25 కోట్లుతో నిర్మించ నున్న ఎన్‌మెచ్-140 వద్ద ప్రహరీగోడ నిర్మాణ పనులకు మంత్రులు కొట్టు సత్య నారాయణ, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిలు భూమిపూజ, శంకుస్థాపనలు చేశారు.



అభివృద్ధి పనులకు సంభందించి శిలాఫలకాలను ప్రారంభిస్తున్న మంత్రులు

# సూర్యప్రభవాహనంపై స్వామి చప్పరంలో అమ్మవారి దివ్యదర్శనం

**శ్రీకాళహస్తి, మార్చి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామి వారిని సూర్యప్రభవాహనంపై దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంపై ప్రతిష్టించి గ్రామోత్సవం నిర్వహించారు. ఉదయం నుంచి ఆలయంలో ఓ వైపు భక్తుల తాకిడి మరో వైపు అతిథుల తాకిడి పెరిగింది. అధికారులు సిబ్బంది వచ్చిన భక్తులకు సుదర్శనం భాగ్యం కల్గిస్తూ శివరాత్రి ఏర్పాట్లను నిర్వహించారు. ఉదయం స్వామి అమ్మవార్లను చక్కగా అలంకార మండపంలో రాజేష్, సూరిగురుకుల్స్ ముస్తాబు చేసారు. ఇక్కడ స్వామి అమ్మవార్ల ఉత్సవర్లకు ఆలయ ఇఓ వి.యస్ నాగేశ్వరరావు పూజలు జరపగా సంప్రదాయబద్దంగా అర్చకులు హారతులిచ్చి స్వామి అమ్మవార్లను గ్రామోత్సవాలకు తరలించారు. పంచమూర్తులను శివయ్య గోపురం, రాజగోపురం గుండా అలంకార మండపం వద్దకు చేర్చారు. అక్కడ సోమస్కందమూర్తి శ్రీకాళహస్తీశ్వరుని సూర్యప్రభవాహనంపై, దేవేరి జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని సప్పర వాహనంలో ప్రతిష్టించారు. స్వామి అమ్మవార్లకు దిష్టి తీసి గ్రామోత్సవానికి శ్రీకారం చుట్టారు. కోలాటాల కళాకారులు సంప్రదాయబద్దంగా కోలాటాల నృత్యాలు చేస్తుండగా మేళ తాళాలు మంగళవాయిద్యాలతో ఉభయదారులు వెంటరాగా ఉత్సవం నాలుగుమాడావీధులతో పాటు బాబూఅగ్రహారం కోనేరు చుట్టూ ఉత్సవం నిర్వహించారు. ఉత్సవంతో ఆలయ ఇన్స్పెక్టర్, ఉత్సవాల ఇన్‌చార్జిలు హరియాదవ్, లోకేష్‌రెడ్డిలు వెంటరాగా అంగరంగ వైభవంగా ఉత్సవం సాగింది. ఉత్సవాల సందర్భంగా ట్రాఫిక్ ఎఎస్‌ఐ జనార్ధన్‌నాయుడు వెంకటేశ్వరరావు వారి సిబ్బంది ఎలాంటి ఇబ్బంది లేకుండా పర్యవేక్షించారు.

# సఫాయి కార్మికుల సంక్షేమం కోసం సఫాయిమిత్ర యాప్



సఫాయిమిత్ర యాప్‌ను ప్రారంభిస్తున్న గంధం చంద్రుడు

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** సఫాయి కార్మికుల సంక్షేమం కోసం సఫాయిమిత్ర యాప్‌ను అందుబాటులోకి తెచ్చినట్లు స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ యండి గంధం చంద్రుడు తెలిపారు. స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ కార్యాలయంలో మంగళవారం సఫాయిమిత్ర యాప్‌ను చంద్రుడు ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని పురపాలకసంఘాలు, గ్రామపంచాయతీలలో పనిచేస్తున్న సఫాయికార్మికుల సేవలను కొనియాడారు. సఫాయి కార్మికుల జీవనోపాధిని పెంపొందించే దిశగా రాష్ట్రప్రభుత్వం అడుగులు వేస్తుందన్నారు. ప్రతి గ్రామం పట్టణంలో పనిచేసే సఫాయి కార్మికుల గుర్తింపు ప్రక్రియలో భాగంగానే సఫాయిమిత్ర సర్వేయాప్‌ను ప్రారంభించామన్నారు. గ్రామాల్లోని సఫాయి కార్మికుల వివరాలను సచివాలయ కార్యదర్శులు, పట్టణాల్లో పారిశుద్ధ్య విభాగం వార్డు కార్యదర్శులు ఈయాప్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. ఈసర్వేకు ప్రతి కార్మికులు సహకరించి తమ వివరాలను యాప్‌లో నమోదు చేయించుకోవాలని గంధం చంద్రుడు కోరారు. క్షేత్రస్థాయిలో సర్వే సక్రమంగా కొనసాగించి సఫాయి కార్మికుల సమాచారాన్ని సమగ్రంగా సేకరించాలన్నారు. సఫాయి కార్మికులకు అత్యవసరసేవలు అందించేందుకు కనీసవేతనాలు నిర్ధారించటంలోనూ ఈసర్వే ఉపయోగపడుతుందని తెలిపారు.

# ఇవిఎంల వినియోగంపై రెండవ రౌండ్ శిక్షణ

**విజయవాడ, మార్చి 5, ప్రభాతవార్త :** రానున్న సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ఈవియంల వినియోగంపై నోడల్ అధికారులు సాంకేతిక సహాయకులకు రెండో రౌండ్ శిక్షణా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వారి కార్యాలయం ఆధ్వర్యంలో రాష్ట్రసచివాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో హైదరాబాద్ నుండి ఆన్‌లైన్ ద్వారా ఇసిఐఎల్ అధికారుల బృందం సభ్యులు సీనియర్ డిజియం ఎ.పి.రాజు, ఇంజనీర్ ఆదిత్యలు నోడల్ అధికారుల సందేహాలను నివృత్తి చేసారు. అదనపు ప్రధాన ఎన్నికల అధికారి యం.ఎన్.హరెంధిర ప్రసాద్ కార్యక్రమంలో చెందిన నోడల్ అధికారులు, సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

# పార్టీలో కార్యకర్తల పాత్ర ఎనలేనిది

**- బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి**



ప్రజాపోరు బహిరంగ సభలో మాట్లాడుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి

**గుంటూరు విద్య, మార్చి 5,ప్రభాతవార్త :** బిజెపి గుంటూరు జిల్లా ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర హెడ్ క్వార్టర్స్ ఇన్‌చార్జీ ప్రజాపోరు గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ "మకుటం శివ" అధ్యక్షతన "ప్రజాపోరు"బహిరంగ సభ మంగళవారం వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలోని బళ్ళారి రాఘవ ఓపెన్ ఆడిటోరియంలో జరిగింది. ముఖ్యఅతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరీ ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్ విష్ణువర్ధన్‌రెడ్డి,జిల్లా అధ్యక్షులు వనమా నరేంద్రకుమార్ విచే ్చశారు.ఈ సందర్భంగా బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ ్వరీ మాట్లాడుతూ పార్టీలో కార్యకర్తల పాత్ర ఎనలేనిదన్నారు.కేవలం ఇద్దరు పార్లమెంట్ సభ్యులతో ప్రారంభమైన బిజేపి ప్రసా ్థనం ప్రస్తుతం 303కుచేరిందని,రానున్న ఎన్నికల్లో 350కి చేరటం ఖాయమన్నారు.ధృఢమైన నాయకత్వ ంలేని సమయంలో 2014లో ప్రజలు మార్పును కోరుకొని 282మంది ఎంపీలతో బిజేపి కి అధికారం అందించారని అప్పటినుండి కూడా సబ్‌కేసాథ్ సబ్‌కా వికాస్ నినాధంతో బిజేపి ముందుకు వెళు ్తందని వెల్లడించారు.ఐదేళ్ళ అవినీతి రహిత పాలననుచూసి 2019లో 303 పార్లమెంట్ స్థానాల్లో ప్రజలు బిజేపిని గెలిపించారని,ఈ పదేళ్ళలో బిజేపి తన మూల సిద్దాంతం అంత్యోదయను పాటిస్తూ ముందుకు వెళ్తోందని తెలిపారు.ఉగ్రవాదులు మనదేశం వైపు చూడటానికి కూడా భయపడటానికి సర్జికల్ స్ట్రైక్ కారణం,ఒకే దేశంలో ఇద్దరు ప్రధానులు,రెండు జాతీయ చిహ్నాలు,రెండు రాజ్యాంగాలు ఉండడానికి వీల్లేదని 370 అధికరణను బిజేపి ధైర్యంగా తొలగించిందని, త్రిపుల్ తలాక్ కేవలం మహిళల జీవితాలకు ముడిపడిన అంశం కాదని,తల్లిదండ్రుల కడుపు కోతకు, కుటుంబాల సంక్షేమాలకు సంబంధించిన విషయమనే ఆలోచనతో మోదీ దాన్ని ధైర ్యంగా రూపుమాపారని పేర్కొన్నారు.జగన్మోహనరెడ్డి భస్మాసురుడి లాగా రూ.12లక్షల కోట్ల అప్పుతో ప్రజలను భస్మం చేశాడని ఆరోపించారు.సేవకి బిజేపి సిద్ధం...అభివృద్ధికే బిజేపి అంకిత...ఇదే మా నినాదం అని పురంధేశ్వరీ పేర్కొన్నారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్,రాష్ట్ర ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ 175అసెంబ్లీ, 25పార్లమెంట్ సీట్లు గెలుస్తామని జగన్ చెబుతున్నారని అవి అన్నీ ఒట్టి మాటలని కొట్టిపారేశారు.రాబోయే ఎన్నికల్లో కేంద్రంలో నరేంద్ర మోడీ మరలా ప్రమాణస్వీకారం చేస్తారని స్పష్టంచేశారు.ప్రజాపోరు గుంటూరు పార్లమెంట్ కన్వీనర్ మకుటం శివ మాట్లాడుతూ ప్రజల్లోకి కేంద్రప్రభుత్వం చేసిన అభివృద్ధిని ప్రజాపోరు... తీసుకెళ్ళింది అన్నారు.రాష్ట్రంలో భవన నిర్మాణ కారి ్మకుల పొట్ట కొట్టి ఇసుక మాఫియాతో కోట్లు దోచుకున్నారని గోరు ముద్దలో గోరా మాత్రమే జగన్ ది,ముద్ద కేంద్రానిదని వెల్లడించారు. ప్రజాపోరు రాష్ట్ర కన్వీనర్,బిజేపి రాష్ట్ర హెడ్ క్వార్టర్స్ ఇన్‌చార్జీ మకుటం శివ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు వనమా నరేంద్ర,రామకృష్ణారెడ్డి,చందు సాంబ శివరావు, జూపూడి రంగరాజు,యడ్లపాటి రఘు నాధ బాబు, వల్లూరు జయప్రకాష్ నారాయణ, శనక్కాయల ఉమాశంకర్,పాతూరి నాగభూషణం, తులసీ రామచంద్రప్రభు పాల్గొన్నారు.

# ప్రత్తిపాడులో 'సిద్ధం' సభ విజయవంతం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి 5, ప్రభాతవార్త :** ప్రత్తిపాడు నియోజకవర్గ వైకాపా ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే వరుపుల సుబ్బారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడులో నిర్వహించిన సిద్ధం సభకు విశేషమైన జన స్పందన వచ్చింది. నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న వైకాపా అభిమానులు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అనంతబాబు, కాకినాడ పార్లమెంట్ అభ్యర్థి చలమలశెట్టి సునీల్ నియోజకవర్గ వ్యాప్త ంగా ఉన్న నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. చలమలశెట్టి సునీల్, అనంతబాబు, వరుపుల సుబ్బారావు ప్రసంగిస్తూ ఐదేళ్ల జగనన్న పరిపాలనలో సంక్షేమాన్ని చూసి మీరు ఓటు వేయండి అని అభ్యర్థించారు. మరొకసారి జగనన్నను ముఖ్యమంత్రి చేస్తే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రతీ ఒక్కరికీ, ప్రతీ ఇంటికి అందుతాయన్నారు. మన రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలను పొరుగు రాష్ట్రాలు ఆదర్శంగా తీసుకుంటున్నాయని ఈ సందర్భంగా తెలియజేశారు.



భవిష్యత్తులో అధికారంలోకి వస్తే వారి నెరవేర్చుబోయే హామీలను, విధి విధానాలను గూరి ్చ ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వ్యాప్త ంగా నాలుగు మండలాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# 20 వేలమందితో సభ ఏర్పాటు చేసి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా చంద్రబాబూ!

**- సీట్లు కేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన టిడిపి అధినేత - రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి**

**అనంతపురం, మార్చి 5 ప్రభాతవార్త బ్యూరో** పెనుకొండలో రా కదలిరా పేరుతో 20వేల మందితో సభను నిర్వహించి సిద్ధం సభకు పోటీ అంటే ఎలా అవుతుంది. ఎన్నికల్లో టిడిపి టికెట్లను ఇవ్వడంలో టిడిపి అధినేత చంద్రబాబునాయుడు ఓపెన్ యాక్షన్ పెట్టాడని వైసీపీ నేత, రాప్తాడు శాసనసభ్యుడు తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి ఆరోపించారు. వైసీపీ ఎమ్మెల్యేలపై అవాస్తవాలతో పదేపదే ఆరోపణలు చేయడం ఏంటి అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను, మేనిఫెస్టోను ఏ మేరకు అమలు చేశారో ప్రజలకు వివరించి ఓ ట్లు అడగాలని ఆయన టిడిపి అధినేతను డిమాండ్ చేశారు. స్థానిక రహదారుల భవనాల శాఖ అతిథి గృహంలో ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి విలేకరులతో మాట్లాఆరు. రాప్తాడు నియోజకవర్గం అనంతపురం రూరల్ మండలం తాటిచెర్ల నుంచి బుధవారం తాను ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకటించారు. ఎనిమిదవ తేదిన రాష్ట్ర మ ంత్రులు రోజా, ఉషాశ్రీ చరణ్‌లు హాజరవుతారన్నారు. తోపుదుర్తి మహిళా సహకార డెయిరీ ఫెడరేషన్‌కు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన డెయిరికి సంబంధించిన గిఫ్ట్ డీడ్ డాక్యుమెంట్లను మహిళా పాడి రైతులకు అందజేస్తామని, డెయిరీ నిర్వహణ బాధ్యతలుకూడా పాడి రైతులకు అప్పగిస్తామని ఎమ్మెల్యే వెల్లడించారు. తెలుగుదేశం ప్రకటించిన అభ్యర్థులకు పార్టీ శ్రేణులు సహకరించడం లేదు. పెనుకొండలో నిర్వహించిన రా కదలిరా సభకు వచ్చిన ఆ పార్టీ కార్యకర్తలను చూసి అర్థమవుతోందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎమ్మెల్యేలను తిట్టేందుకే చంద్రబాబు వచ్చినట్లు అర్థమైంది. చంద్రబాబుకు వయసు పెరిగింది కానీ బుద్ది పెరగలేదనేది ఆయన మాటలను చూస్తే అర్థమవుతోందన్నారు. పార్టీ అధినేత వస్తుంటే కార్యకర్తలను తీసుకొద్దామనే ఆలోచనలు కూడా వారి అభ్యర్థులు చేయలేని గందరగోళంలో ఉన్నారని వెల్లడించారు. రాప్తాడులో సిద్ధం సభకు ధీటుగా సభ పెడతామని చెప్పి సాధ్యం కాదని భావించి పెనుకొండకు మార్చుకున్నారన్నారు. 20వేల మందితో సభ ఏర్పాటుచేసి సిద్ధం సభకు పోటీ అనుకుంటే పులిని చూసి నక్క వాత పెట్టుకున్నట్లు ఉంటుందన్నారు. సభలకు మీకు జనం లేరు. పార్టీ బలమూ లేదు. మరి ఏ మొహం పెట్టుకని మాట్లాడుతున్నావు చంద్రబాబు సీట్లుకేటాయింపులో ఓపెన్ యాక్షన్ పెట్టిన చంద్రబాబు, ఇందుకోసం ప్రత్యేకంగా ఒక సర్చ్ కమిటీని పెట్టుకున్నారన్నారు. జాకీ సంస్థ



పారిపోయిందంటూ 2018లోనే ఒక దినపత్రికలో కథనం రాసింది. అప్పుడు మీరెందుకు ఖండించలేదు అని ఆయన ప్రశ్నించారు. 2014 ఎన్నికల్లో ఇచ్చిన హామీలకు అధికారంలోకి రాగానే అమలు చేయకుండా తుంగలో తొక్కినందుకు ముందుగా నువ్వు ప్రజలకు క్షమాపణ చెప్పాలి. ఆ తర్వాతే ఓట్లు అడగాలి.
అపద్దాలన్నీ నువ్వు మరిచిపోయినట్లే ప్రజలు కడా మరిచిపోయి ఉంటారని అనుకుంటున్నావు. గతంలో అధికారంలో ఉన్నప్పుడు మీరేంచేశారో. మళ్లీ అధికారంలోకి వస్తే ఏమి చేస్తారో చెప్పి ఓట్లు అడగండన్నారు.

## టిడిపి కార్యాలయంముందు తెలుగు తమ్ముళ్ల నిరసన



**గుంతకల్లు, మార్చి 5 ప్రభాతవార్త** పట్టణంలోని టిడిపి కార్యాలయం ముందు తెలుగుతమ్ముళ్లు మంగళవారం ఆందోళన చేపట్టారు. వైసిపి కార్మికశాఖామంత్రి గుమ్మనూరు జయరాం టిడిపి తీర్థం పుచ్చుకోవడంతో అధినాయకత్వం గుంతకల్లు టికెట్‌ను ఆయనకు కేటాయిస్తు ్నారన్న ప్రచారం ఊపందుకోవడంతో టిడిపి కార్యాలయం వద్ద నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలు మారి డబ్బు బలంతో గెలుస్తాననుకోవడం మూర్ఖత్వమన్నారు. పార్టీ కార్యక్రమాలను ఇక్కడ ఇన్‌చార్జ్‌గా వున్న మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడ్ విజయవంతం చేస్తూ రాష్ట్రంలోనే గుంతకల్లును 20వ స్థానంలో నిలబెట్టారని గుర్తు చేశారు. అయితే ఈ విషయాన్ని అధిష్టానం గుర్తించాలని కోరారు. గుమ్మనూరు జయరాంకు టికెట్ కేటాయిస్తే బిసి వాల్మీకులు సహకరించబోమన్నారు. పక్క జిల్లా పేకాట మంత్రిగా పేరొందిన గుమ్మనూరు జయరాం తమకు ఏమాత్రం వద్దని అధిష్టానం జితేంద్రగౌడ్‌కే టికెట్ కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు అమ్లేట్ మస్తాన్, న్యాయవాది హేమాద్రి, కేశప్ప, హనుమంతు, మల్లికార్జున, తదితరులు పాల్గొన్నారు.

# అద్భుత కట్టడం శ్రీకాళహస్తీశ్వ రాలయంలోని రెండు కాళ్లమండపం

**శ్రీకాళహస్తి, మార్చి 5 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయం కోశోపనిషత్తు మూలాధారంగా నిర్మించిందని పురాణాలు చెబుతున్నాయి. మానవుడు ఆచరించాల్సి న నాలుగుధర్మాలకు అనుగుణంగా నిర్మించిన ఈ దివ్యక్షేత్రంలో కాలుమోపిన మోక్షం,ముక్తి వస్తుందని గ్రంధాలు చాటిచెబుతున్నాయి. నేడు మానవుడు బాధపడుతున్న సమస్యల్లో రాహుకేతు దోషం ఒకటి.దీని నివారణకు దక్షిణ కైలాసం దర్శనం ఒక్కటే మార్గమనేది ఎన్నో సందర్భాల్లో నిరూపితమైంది. శ్రీకాళహస్తీశ్వరాలయం ఎవరి కాలంలో నిర్మితమైనదో స్పష్టంగా తెలియదు కాని ఈ ఆలయంలో ఒక్కొక్క విగ్రహం, ఆలయం ఒక్కొక్క విశేషాన్ని భావి తరాలకు సూచిస్తూ నిర్మించారు. చోళ,పల్లవ రాజుల కాలంలో నిర్మించినట్లు చెప్పబడుతున్న ఈ ఆలయంలో ఎప్పటికి చెరగని జ్ఞాపకం రెండు కాళ్ళమండపం.నేడు దక్షిణ మార్గం ప్రశస్తి పొందింది. కానీ సుమారు పదేళ్ళ క్రితం వరకు కూడా బిక్షాల గాలి గోపురం నుంచి భక్తులు ప్రవేశించి బాలజ్ఞానాంబిక గోపురం నుంచి ప్రవేశిస్తారు. ఇక్కడ మొదట పాతాళ వినాయకుని ఆలయం ఉంటుంది. అక్కడ నుంచి కొద్దిగా ముందుకు వెళితే దక్షిణాన మలుపు తిరుగునపుడు ఎదురుగా రెండు కాళ్ళ మండపం కనబడుతుంది.ఈ ఆలయ నిర్మాణాన్ని నిశితంగా పరిశీలిస్తే సంఖ్యాశాస్త్రంలో ఉన్న ధార్మిక తత్వాన్ని కనబరుస్తున్నట్లు గోచరిస్తుంది.అందుకునిదర ్శనమే రెండు సంఖ్యకు ఉన్న ప్రాముఖ్యతను భావితరాలకు తెలియజెప్పేదే 'రెండు కాళ్ళమండపం'అని చెప్పవచ్చు.

**మరెక్కడా ఉండదీలాంటి రెండుకాళ్ళ మండపం:** దక్షిణ భారత దేశంలో మరెక్కడా లేని విధంగా శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఒక్కొక్క కట్టడాన్ని చేపట్టారు.భారతదేశంలోనే ఓ ప్రముఖ శైవక్షేత్రంగా ప్రసిద్ది చెందిన విదేశీయుల్ని కూడా ఇక్కడి పూజలకు ఆకర్షిస్తున్న తరుణంలో మహాశివరాత్రి బ్రహ్మోత ్సవాలకు ఎంతో ప్రాశస్త్యం చోటు చేసుకుంది.ఎక్కడైనా నాలుగుకాళ్ళ మండపాలుంటాయి కాని శ్రీకాళహస్తీశ్వరాలయంలోని రెండు కాళ్ళమండపం ఆంతర్యం ఏమిటనే చర్చ వచ్చినపుడు ఒకటి జీవాత్మ రెండవది పరమాత్మకు ప్రతిరూపాలుగా చెబుతున్నారు.ఇదే విషయాన్ని పురాణాల్లో కూడా పేర్కొన్నట్లు చెబుతున్నారు.అత్యుత్తమమైన మానవజన్మ ప్రధాన్యతను గుర్తిస్తే జీవుడు తన ఆత్మను సనాతన ధర్మం వైపు నడిపించటం ద్వారా పరమాత్మను చేరుకోవచ్చుననేది ఈ రెండుకాళ్ళమండపంలోని అంతరార్థం అని చెబుతారు. తూర్పు అభిముఖంగా ఉన్న రెండు కాళ్ళమండపంలో వెలసిన వినాయకుడుఎంతో మహిమాన్వితుడని చెబుతారు. ఈ ఆలయాన్ని చెన్నై, కర్నాటకల నుంచి బస్సుల్లో వచ్చే భక్తులు దర్శించుకుంటారు కానీ వాహనాల్లో వచ్చే భక్తులకు ఈ అరుదైన ఆలయం దర్శన భాగ్యం కల్గటం లేదు. ఇలాంటి మహిమాన్విత ఆలయాల గురించి నిత్యం శివయ్యను నమ్ముకున్నామని ప్రకటించుకునే గైడ్లు ప్రచారం చేయాల్సి ఉంది. దీని గురించి గైడ్లకు తెలుసా లేదా? అన్నది మరో ప్రశ్న.ఇప్పటికైనా ఆలయ అధికారులు ఇలాంటి మహిమాన్విత ఆలయాల గురించి భక్తులకు తెలియజేయాల్సి న అవసరాన్ని గుర్తించాలి. శ్రీకాళహస్తీశ్వరాలయంలో పెరుగుతున్న భక్తుల దృష్ట్యా ఎన్నో చారిత్రాత్మక,పురాణ ప్రసిద్ది చెందిన అంశాల్ని భక్తులు తిలకించలేకపోతున్నారు.కనీసం ఆ కళాఖండాల ఎదురుగా ప్రాశస్త్యాన్ని పొందుపరిస్తే బాగుంటుంది.నేడు క్యూలైన్ల ఏర్పాటుతో పాతాళవినాయకుడు, రెండు కాళ్ళమండపాలు, నందులు మూసుకుపోయాయి.

## జగన్ ప్రభుత్వంలో బిసిలకు సింహాభాగం

**- రాజ్యసభ సభ్యుడు విజయసాయిరెడ్డి**

**అమరావతి, మార్చి 5, ప్రభాతవార్త ప్రతినిధి:** జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కేబినేట్ నుంచి స్థానిక సంస్థల వరకు బీసీలకే సింహభాగం పదవులు ఇచ్చారని, అలాగే బీసీ డిక్లరేషన్ కంటే మిన్నగా బీసీలకు మేలు చేస్తున్నట్టు రాజ్యసభ సభ్యుడు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

సోషల్ మీడియాలో ఆయన పలు విషయాలను ప్రస్తావించారు.. వివిధ సంక్షేమ పథకాల కింద డిబిటి నాన్ డిబిటి ద్వారా రూ.1.73 లక్షల కోట్ల మేర ఆర్థిక చేయూత అందించారని తెలిపారు.. సామాజిక న్యాయంతో పాటు చదువుల్లోనూ బీసీలకు విశేష ప్రోత్సాహం అందించారని విజయసాయిరెడ్డి పేర్కొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా నిర్దోషి..

## ముంబాయి హైకోర్టు సంచలన తీర్పు



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మావోయిస్టులతో సంబంధాలున్నాయని జైలు శిక్ష పడ్డ ఢిల్లీ యూనివర్శిటీ ప్రొఫెసర్ సాయిబాబాకు భారీ ఊరట లభిం చింది. ఈ మేరకు సాయిబాబాతో పాటు మరో ఐదుగురిపై పోలీసులు మోపిన అభియోగాలను కొట్టి వేయడంతో పాటు వారిని నిర్దోషులుగా పేర్కొంటూ బాం బే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. తమకు ఈ కేసులో జీవిత ఖైదు విధిస్తూ గడ్చిరోలి సెషన్స్ కోర్టు ఇచ్చిన తీర్పును సాయిబాబాతో పాటు మిగతా వాళ్లు హైకోర్టులో సవాల్ చేయగా ఈ కేసును వి చారించిన నాగ్‌పూర్ బెంచ్ ఈ మేరకు తీర్పు వెలువరించింది. మావోయిస్టులతో సంబంధాలున్నాయనే ఆరోపణలపై మహారాష్ట్ర పోలీసులు 2014లో సాయిబాబా ను అరెస్టు చేయడం తెలిసిందే. ఐపిసితో పాటు ఉగ్రవాద కార్యకలాపాల నిరోధక చట్టం కింద ఆయనపై కేసులు నమోదు చేశారు. ఈ కేసును విచారించిన గడ్చిరోలి సెషన్స్ కోర్టు సాయిబాబా సహా ఇతరులకు జీవిత ఖైదు శిక్ష విధిం చింది. దీనిపై 2022లో బాంబే హైకోర్టు సాయిబాబాపై నమోదైన కేసును కొట్టివేయగా దీనిపై పోలీసులు అప్పీల్‌కు వెళ్లి స్టే తెచ్చారు. దీనిపై తిరిగి విచారించిన బాంబే హైకోర్టు నాగ్‌పూర్ బెంచ్ సాయిబాబాతో పాటు మరో ఐదు గురిని నిర్దోషులుగా తీర్పునిచ్చింది.

# ఓడిన మంగళగిరిలోనే 53వేల మెజార్టీతో గెలిచి చంద్రబాబుకు కానుకగా ఇస్తా : నారా లోకేష్

**మంగళగిరి, మార్చి 5,ప్రభాతవార్త :** గత ఎన్నికల్లో 5వేల 3వందల తేడాతో ఓటమిపాలయ్యానని,ఓటిమ చెందిన మంగళగిరి నుండే 2024ఎన్నికల్లో 53వేల మెజార్టీతో గెలుపొంది అధినేత చంద్రబాబు నాయుడుకి కానుకగా ఇస్తానని పేర్కొన్నారు.ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఎదురుగా జరిగిన జయహో బిసి సభలో టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి నారా లోకేష్ ప్రసంగించారు.వైసీపీ ప్రభుత్వం బహుశా బిసీలను బలహీనులుగా అనుకుంటుందేమో కానీ తెలుగుదేశం పార్టీ బిసీలను బలమైన వర్గంగా అభివృద్ధి చేసి మీ మెడలు వంచుతామన్నారు. రాబోయే రోజుల్లో యువనాయకత్వాన్ని ముందుకు తెస్తామని చెప్పారు.స్థానిక సంస్థల్లో బిసిలకు రాజ్యాధికారం,అలాగే బీసీలకు సంక్షేమ పథకాలను అందించిన ఘనత తెలుగుదేశ ంపార్టీ కి చంద్రబాబు నాయుడికే దక్కుతుందన్నారు.56 కార్పొరేషన్లు ఏర్పాటుచేసి వైసీపీ ప్రభుత్వం కనీసం ఆ చైర్మన్లు ఆఫీసులో కూర్చునేందుకు కర్చీలను కూడా ఇవ్వకుండా మోసం చేసిన ఘనత వైసీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు.వైసీపీ ప్రభుత్వం ఆపో ్కను నిర్వీర్యం చేసిందని



రాష్ట్రంలో సుమారు 300మందికి పైగా బీసీలను హత్యలు చేయడం కేసులు మోపడం వంటి చర్యలతో దారుణంగా హింసించిన విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు.పదవ తరగతి చదువుతున ్న అమర్‌నాథ్ పై వైసీపీ గుండాలు అత్యంత దారుణంగా గాయపరిచి కాల్చి చంపిన ఘటనపై ఆయన ఆందోళన వ్యక్తంచేశారు. అమర్‌నాథ్ సోదరి సంర క్షణ భాద్యతలను తన తల్లి భువనేశ్వరీ స్వీకరించిందని చెప్పారు.టిడిపి బీసీలను ప్రోత్సహించిందనటంలో సందేహం లేదని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి యనమల రామకృష్ణుడు కేంద్రమంత్రిగా ఎర్రంనాయుడు, అయ్యన ్నపాత్రుడు వంటి వారి తేదేపా రాజకీయంగా ఎంతగానో ప్రోత్సహించిన సంగతి గుర్తించాలన్నారు.మంగళగిరిలో కొండ పోరంబోకు దేవాదాయ భూములు ఇరిగేషన్ భూముల్లో చాలామంది నిరుపేదలు దశాబ్దాలుగా నివాసం ఉంటున్నారని వారిని రెగ్యులరైజ్ చేసే బాధ్యత తాను తీసుకున్నానని ఇందుకు సహకరించాలని నారా చంద్రబాబును,
పవన్ కళ్యాణ్ లను కోరారు.మంగళగిరి 20వేలకు పైగా ఇల్లు నిర్మించాలని,చేనేతలకు స్వర్ణకారులకు ప్రత్యేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారి అభివృద్ధికి తోడ్పాటు నందిస్తామని హామీ ఇచ్చారు.ఇప్పటికే మంగళగిరిలో టాటా గ్రూప్‌తో ఒప్పందం చేసుకొని మగ్గం వర్కర్ల ఆదాయం పెంచుకునే దిశగా చర్యలు చేపట్టామని రానున్న రోజుల్లో ఈ పథకాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలుచేయడం జరుగుతుందని స్పష్టంచేశారు.మంగళగిరి ప్రజలను అణగదొక్కారని మంగళగిరి ప్రజలకు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి జగన్ ఎమ్మెల్యే ఆళ్ళరామకృష్ణారెడ్డి అమలు చేయలేకపోయారని ఆగ్రహం వ్యక్తంచేశారు.

# బిసిల సంక్షేమం గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదు : సజ్జల




వడ్డెర ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న సజ్జల రామకృష్ణారెడ్డి

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో బీసీల సంక్షేమాన్ని గురించి మాట్లాడే నైతిక హక్కు చంద్రబాబుకు లేదని వైఎస్సా ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి ,ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి వ్యాఖ్యానించారు.ఒక మాఫియాను తయారు చేసుకుని బీసీ డిక్లరేషన్ అంటూ చంద్రబాబు మాట్లాడం చోద్యంగా ఉందన్నారు.తాడేపల్లిలోని వడ్డెర సంక్షేమ సంఘం రాష్ట్రస్థాయి ఆత్మీయ సమావేశంలో సజ్జల మాట్లాడుతూ అధికారంలో ఉన్నప్పుడు చేయని వాడికి ఇప్పుడు బీసీల గురించి మాట్లాడే అర్హత ఎక్కడిదన్నారు.గుమ్మనూరి జయరాం అవినీతి పరుడని,అక్రమాలకు పాల్పడ్డాడని చంద్రబాబు అనేక విమర్శలు నిన్నటి దాకా చేసారన్నారు.ఇప్పుడు ఆయన తమ పార్టీకి రాజీనామా చేస్తే చంద్రబాబు ఎదురెగి స్వాగతం పలికి తెలుగుదేశం పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. ఇదెక్కడి చోద్యమని ప్రశ్నించారు. చంద్రబాబు బలం ఉంటే పొత్తులు ఎందుకు ?, వలంటీర్లు గురించి తాము గర్వంగా ఫీలవుతున్నామన్నారు.చంద్రబాబు తన జన్మ భూమి కమిటీలను మళ్ళీ తెస్తామని చెప్పగలరా ? అని ప్రశ్నించారు.జగన్‌పై రాజకీయ విమర్శలు చేయలేక గొడ్డలి పోటు అంటూ మాట్లాడు తున్నారు. పురందేశ్వరి,షర్మిల, సీపీఐ.సీపీఎం. దత్తపుత్రుడుతో సాటు ఇప్పుడు మేథావులు అంటూ మరి కొందరితో వరుసగా విమర్శలు చేస్తున్నారు. కొత్తగా వచ్చిన పార్టీ తరహాలో చంద్ర బాబు బీసీలపై హామీలను ఇస్తున్నారు.జగన్ చేసినవన్ని తానే చేసినట్లు ప్రచారం చేస్తున్నారు. బరి తెగించేలా చంద్రబాబు ప్రవర్తన ఉందన్నారు. ఎస్సీ.బీసీ డిక్లరేషన్ పేరుతో మాటలు చెబుతున్న చంద్రబాబు 2014-19 మద్య చంద్రబాబు ఏమీ చేసారని ప్రశ్నించారు.జన్మభూమి కమిటీల పేరుతో మాఫియా గ్యాంగ్‌ని చంద్రబాబు తయారు చేసారు.చివరికి మరుగుదొడ్ల విషయంలో కుడా అక్రమాలు చేసారు.రాజధాని పేరుతో అతి పెద్ద స్కామ్ చేసారన్నారు.ఇంక చాలు అంటూ ప్రజలు 2019లో చంద్రబాబుని సాగనంపారు.23 మంది ఎమ్మెల్యేలను లాక్కొని తొక్కాలని చూసినా జగన్ నిలబడ్డారు.సీఎం జగన్ వెనుకబడిన వర్గాలకు 70శాతం పదువు ఇచ్చారు.అన్ని వర్గాలలో ఉన్న మహిళలకు అధిక ప్రాధాన్యత ఇచ్చారు.ఆయా వర్గాల్లో నాయకత్వ పటిష్టత కోసం జగన్ కష్టపడ్డారు.అలాంటి ప్రయత్నాలు ఎప్పుడూ జరగలేదన్నారు.చట్టం చేసి మరి జగన్ చర్యలు చేపట్టారు. జగన్‌కి ఉన్న నిబద్దత మరోకరికి లేదన్నారు.జగన్ ఒక సంస్కర్తగ ఆలోచనలు చేసారని సజ్జల పేర్కొన్నారు. బీసీల్లో వడ్డెరలకు పూర్తి న్యాయం జరుగుతుందన్నారు చంద్రబాబుకు అనుకూల సర్వేలు లేవు, అయినప్పటికి అనుకూల రీతిలో ఉన్నట్లు తనకు సానుకూలరీతిలో వ్యవహరించే మీడియాతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని ఆరోపించారు.ఎమ్మెల్సీ చంద్రగిరి ఏసురత్నం, వడ్డెర కార్పోరేషన్ చైర్మన్ దేవళ్ళ రేవతి,మున్సి పల్ కార్పోరేషన్ చైర్మన్ వల్లెపు వరప్రసాద్,తురకా కిశోర్, ఓర్సు లక్ష్మి,ఒంటిపులి ప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో ప్రసంగించారు.

# మీరే తప్పులు చేసి.. మీరే ధర్నా చేస్తారా?

## నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో కవిత: ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** మహిళలను,నిరుద్యోగుల పట్ల బిఆర్ఎస్ తప్పులుచేసి మీరే ధర్నా చేస్తా అని ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద జివో 3పై కవిత తప్పదోవపట్టిస్తున్నారని విమర్శించారు. కవిత లేవనెత్తిన అంశాలపై నేను చర్చకు సిద్దం ఆయన మీరు సిద్దమా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్‌హాయంలో హైకోర్టు ఆదేశాలు ఫాలోకాలేదని ఆయన అన్నారు. ఉద్యోగాలు ఇవ్వడం ఇష్టంలేని మీరు ఇప్పుడొచ్చి మాట్లాడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. వెబ్ నోట్ మెమోలు విడుదల చేసి మోసం చేసింది మీరే అని ఆయన ఆపాదించారు. నిరుద్యోగ యువతకు ఇచ్చిన మాటమీద నిలబడింది మేము మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఇస్తే బిఆర్ఎస్ వాళ్ళు తటు ్టకోలేకపోతున్నారు అని ఆయన అన్నారు. ప్రభుత్వంపైకి ఆటోవాళ్ళను ఉసిగొలుపుతున్నారు ఇపునడు నిరుద్యోగులను రెచ్చగొట్టే పనిలో ఉన్నారని తప్పులు చేసిందిమీరు రెచ్చగొట్టేది మీరా అని ఆయన ఆవేదన వ్యకం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలోకి వచ్చాక మేనిఫెస్టోలో ఉన్నవి ప్రతిదీ అమలు చేస్తున్నాం అనిగుర్తుచేశారు.గత ప్రభుత్వంనిరుద్యోగులకు అన్యాయం చేసింది అని ఆయన ఆరోపించారు. కాంగ్రెస్ నిరుద్యోగులకు న్యాయం చేస్తుందని మాపై కుట్రపూరితమైన ఆరోపణలు అసత్య ప్రచారాలుబిఆర్ఎస్ చేస్తున్నది. తొమ్మిది సంవత్సరాలు మహిళలు ఇబ్బంది పడితే కవితమాట్లాడలేదని ఆయన ఆపాదించారు. లీగల్‌పాయింట్స్ అంటూ రోస్టర్ విధానంను తెరపైకి తీసుకొచ్చి నిరుద్యోగులను కన్ఫ్యూజ్ చేస్తున్నారు. కాంగ్రెస్ జివో 3 వల్ల మహిళలకు ఏలాంటి నష్టం జరుగదని ఆయన అన్నారు.టిఎస్‌పిఎస్‌సి ని ప్రక్షాళనం చేశాం అని చెప్పారు. ధర్నా చౌక్ ఎత్తి వేసి ప్రభుత్వంను ప్రజా సమస్యలను తెలుసుకోనివ్వలేదు.బిఆర్ఎస్ మహిళ అంటే కవిత, మా పార్టీలో మహిళ అంటే సీతక్క, కొండసురేఖ, దీపాదాస్ మున్షీ వంటి అనేక మంది మహిళలకు రాజకీయ పాలన అవకాశాలుకల్పించబడ్డాయని ఆయన అన్నారు.

# పార్టీఫిరాయించిన ఎమ్మెల్సీలపై శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు తుది విచారణ

**విజయవాడ,మార్చి5,ప్రభాతవార్తప్రతినిధి:** పార్టీ ఫిరాయించిన వైకాంగ్రెస్ పార్టీకి చెందిన ఇద్దరు ఎంఎల్‌సీలకు శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజు చివరి అవకాశం మంగళవారం విచారణ నిర్వహించారు.తాము రాజ్యాంగ విరుద్దంగా వ్యవహరించలేదని,ఈ అంశంపై తమకు మరింత అవకాశం కావాలని శాసనమండలి చైర్మన్ మోషేన్‌రాజుకు .వైకాంగ్రెస్ ఎంఎల్‌సీలు సి.రామచంద్రయ్య, వంశీకృష్ణలు విజ్ఞప్తి చేసినట్లు సమాచారం సి.రామచంద్రయ్య టీడీపీలోను, వంశీకృష్ణ జనసేనలోను కొద్దినెలల కితం అనుహ్య పరిణామాల్లో చేరారు.వారిపై వైకాంగ్రెస్ పార్టీ ఎంఎల్‌సీలు అనర్హత చర్యలు తీసుకోవాలని మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేసారు.దానిపై వారికి చైర్మన్ పలు పర్యాయాలు నోటీసులు జారీ చేసారు.ఆఖరి అవకాశంగా మంగళవారం ఎంఎల్‌సీలు ఇద్దరు విచారణ హాజరుకు కావాలని ఆదేశించారు.వారు విచారణకు రాని పక్షంలో తుది నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేసారు.తాము ఎంత మాత్రం రాజ్యంగ విరుద్దంగా



సి.రామచంద్రయ్య, వంశీకృష్ణ

వేటు వేసారు.అయితే ఎంఎల్‌సీలు సీ,రామచంద్రయ్య,వంశీ కృష్ణలుశాసనమండలి చైర్మన్ అనర్హత పిటిషన్‌పై నోటీసులు ఇచ్చిన స్పందించలేదు.

వ్యవహరించలేదని,తాము ఈ అంశంపై గడువు కోరుతున్నట్లు మండలి చైర్మన్‌తో వ్యాఖ్యానించినట్లు సమాచారం.
ఇప్పటికే శాసనసభలో నలుగురు వైకాంగ్రెస్, నలుగురు టీడీపీ ఎంఎల్ఏలపై స్పీకరు తమ్మినేని సీతారామ్ అనర్హత

# మహిళలు మహారాణులు

**మానవ సమాజంలో మహిళల పాత్ర మహోన్నతమైనది. తల్లిగా, గృహిణిగా కూతురుగా మహిళలు అందిస్తున్న సేవలు వెలకట్టలేనివి.** అవకాశాలు కల్పిస్తే అద్భుతాలు సృష్టించగలరు. నేడు మహిళలు ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో కీలక భూమికను పోషించడమే కాకుండా, విశేషంగా రాణిస్తున్నారు. కుటుంబానికి చేయూతనందించడంతోపాటు వారు ఎంచుకున్న రంగాల్లో ప్రతిభను చాటుతూ, ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళుతున్నారు. స్వయం శక్తితో ఉపాధిని అందిపుచ్చుకుంటున్నారు. పురుషులతో సమానంగా ఉద్యోగ, ఉపాధి రంగాల్లోనూ పోటీ పడుతున్నారు. నిన్నటి వరకూ కేవలం ఇంటికీ, వంటింటికే పరిమితమైన మహిళలు, నేడు తనదైన ఆస్తిత్వాన్ని చాటుకుంటూ, అన్నింటిలో తామూ సగమని నిరూపించుకుంటున్నారు. మహిళలు అన్ని రంగాలలో దూసుకుపోతున్నారని చెప్పుకునేందుకు గొప్పగా ఉన్నా, నిత్యం అత్యాచారాలకు, గృహహింసకు, వివక్షకు గురవుతూ ఉండటం బాధాకరం. వేధింపులు, హేళనలు, అవమానాలు నేడు మహిళలు ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలు. మహిళలు తెగువ చూపించడమే వీటన్నిటికి పరిష్కారం. ఎవరిపైనా ఆధారపడకుండా తననుతాను రక్షించుకునే శక్తిని పొందాలి. స్త్రీల వదనంపైన ఎప్పుడూ చిరునవ్వులు విరబూయాలంటే, సామాజికంగా, ఆర్థికంగా మహిళలకు పురుషులతో సమానంగా తగిన ప్రాధాన్యత కల్పించాలి. మనకు ఎన్నో చట్టాలున్నాయి. కానీ, వాటిని అమలు పరచడంలో అధికారుల లోపం కనబడడంతో నిత్యం మహిళలపై అకృత్యాలు జరుగుతున్నాయి. మన పాలకులు చెబుతున్నవి ఆచారణలో జరగడం లేదు. ఇప్పటికైనా మహిళలకు మరింత భద్రత కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉంది. తల్లి గర్భంలో ఉన్నప్పటినుంచి జీవితము ముగిసేవరకు ఎన్ని కష్టాలు ఎదుర్కొన్నా, తన పైనే ఆధారపడి జీవిస్తున్న పురుషుడిని కంటికి రెప్పలా కాపాడుకుంటూ రావడం నిజంగా పురుషుల అదృష్టం. అందుకే ఆమెను త్యాగమూర్తి అన్నారు. లాలించే తల్లిగా, ప్రేమను పంచే అర్థాంగిగా నేటి సమాజానికి స్ఫూర్తి. రేపటి సమాజానికి వెలుగు మహిళ. ప్రపంచంలో ముందుకు వెళుతూ అభివృద్ధిలో, ఆధునిక జీవనపథంలో దూసుకుపోతూ మగవాళ్ళకు తీసిపోమంది. ఎన్ని అడ్డంకులు ఎదురైనా వాటిని అధికమిస్తూ నిరాశను దరజేరనీయక, మొక్కవోని ఆత్మ విశ్వాసమే ఆలంబనగా మహిళలు ప్రగతిపథంలో పయనించడం శుభపరిణామం. ఇలాగే నిత్యం తమ హక్కులను నిలబెట్టుకోవడం కోసం నిరంతర పోరాటం జరుపుతూనే ఉండాలి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలు అన్ని రంగాలలో పురుషులకు ధీటుగా సమైక్య శక్తులుగా, సాహస మూర్తులుగా ఉద్యమించాలని కోరుకుంటూ..



- కాయల నాగేంద్ర,

# ఆర్థిక వృద్ధిలో మహిళలు

అంతర్జాతీయ మహిళా వారోత్సవాల సందర్భంగా..

**మహిళా సాధికారత లేకుండా దేశ శ్రేయస్సుని ఊహించలేం అది సాధించాలంటే.. విధానాల్లో మార్పులతో పాటు సామాజిక చైతన్యం, కుటుంబ ప్రోత్సాహం ఎంతో అవసరం.**



ప్రపంచ జనాభాలో సగం మంది మహిళలే. అదే మన దేశానికి వస్తే ప్రతి 100 మంది పురుషులకు 1020 మంది మహిళలు ఉన్నారంటోంది తాజా ఆర్థిక సర్వే. అందుకని దేశ జీడిపిలోనూ వీరి వాటా ఎక్కువే అనుకుంటే మాత్రం మీరు పొరపడినట్లే. ఎలాగంటారా? ప్రపంచ బ్యాంకు నివేదిక ప్రకారం స్వాతంత్ర్యం వచ్చినప్పుడు 9 శాతంగా ఉన్న మహిళా అక్షరాస్యత ఇప్పుడు 77 శాతానికి చేరింది. ఎంతోమంది ఆడపిల్లలు ఉన్నతంగా చదివినా.. సంప్రదాయాలు, కట్టుబాట్లు.. వంటి వాటి కారణంగా ఉపాధికోసం గడప దాటడం లేదు. దీనికి పని వాతావరణంలో సమస్యలు, వేతనాల్లో వ్యత్యాసాలు, లైంగిక వేధింపులు.. వంటి మరెన్నో అంశాలు తోడై వారిని ఆర్థిక సాధికారత దిశగా అడుగు వేయనీయడం లేదు. అలాగని వారు ఏ పనీ చేయరనుకునేరు.. ఇంటి పట్టునే ఉండి ఇల్లాళ్ల చేసే శ్రమకి లెక్క కట్టడం, విలువ చెప్పడం కష్టమే. దీంతో పడ్డ కష్టానికి ప్రతిఫలంగా ఆదాయం అందుకోలేకపోవడం, ఇతరత్రా మరెన్నో కారణాలు.. దేశ జీడిపిలో మహిళల భాగస్వామ్యాన్ని తక్కువగా చూపిస్తున్నాయి. మరోపక్క అభివృద్ధి చెందిన దేశాల జీడిపిలో మగువల వాటా చాలా ఎక్కువగా ఉంది. 2015 నాటి లెక్కల్నే పోల్చి చూసుకుంటే చైనా, తూర్పు ఐరోపా, మధ్య ఆసియాలో అత్యధికంగా జీడిపిల్లో స్త్రీల వాటా 41 శాతం ఉంటే, ఉత్తర అమెరికాలో 40 శతం వాటా వీరిదే. మొత్తంగా ప్రపంచ జీడిపి సగటుని లెక్కించినా 37 శాతం మహిళల నుంచే వస్తోంది. కానీ, భారత్ విషయానికి వస్తే అది 17-18 శాతంగానే ఉంది.

**అది సరిపోదు...** గతంతో పోలిస్తే కార్పొరేట్ బోర్డు రూముల్లో లింగ వైవిధ్యాన్ని సాధించగలిగాం. ప్రపంచవ్యాప్తంగా ఉన్న స్టార్టప్‌ల పరంగా భారతదేశం మూడో అతిపెద్ద ఎకోసిస్టమ్‌ని కలిగి ఉంది. వీటిల్లో పదిశాతం స్టార్టప్‌లకు మహిళలే యవస్థాపకులుగా ఉన్నారు. ప్రస్తుతం, భారతదేశంలో ఉత్పాదక శక్తి ఉన్న స్త్రీలు 43.2 కోట్లు ఉండగా, వీరిలో 34.3. కోట్ల మంది అసంఘటిత రంగంలో ఉపాధి పొందుతున్నారు. వ్యవసాయేతర ప్రతి ఐదు వ్యాపారాల్లో ఒకటి ఆడవారే నడుపుతున్నారు. స్వయం ఉపాధికోసం తీసుకునే ముద్రా రుణ గ్రహీతల్లో 70 శాతం మంది మహిళలే. ఆ మధ్య 250 భారతీయ కంపెనీల్లో చేసిన అధ్యయనం ప్రకారం చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజింగ్ డైరెక్టర్ హోదాల్లో నిలదొక్కుకుంటోన్న మహిళల వాటా 55 శాతం పెరిగిందట. అయినప్పటికీ ఈ వాటా ఇంకా పెరగాలి. స్త్రీల ఆర్థిక భాగస్వామ్యం, అవకాశాలకు సంబంధించి వరల్డ్ ఎకనామిక్ ఫోరం ఓ నివేదిక ఇచ్చింది. అందులో 146 దేశాలకు ర్యాంకులు ఇవ్వగా భారత్‌ది 142వ స్థానం. దీన్నిబట్టి మన దేశ మహిళలు ఆర్థిక పురోగతి సాధించడంలో ఇంకా వెనుకబడే ఉన్నారని తెలుస్తోంది.

**ప్రోత్సాహమిస్తేనే...**

మహిళలకు ఆర్థిక స్థిరత్వం చేకూరినప్పుడే వారు తమ హక్కులు,సౌకర్యాలను సాధించుకోగలరు. ఆరోగ్యం, పౌష్టికాహారం, మాతృత్వం, పిల్లల చదువు వంటి అంశాలపై ఎక్కువ పట్టు నిలుపుకోగలుగుతారు. మహిళలకు సమానావకాశాలు లభిస్తే 2025కల్లా భారత జిడిపికి అదనంగా రూ.63.8లక్షల కోట్ల సంపద చేకూరుతుందంటోంది మెకిన్సే గ్లోబల్ ఇన్‌స్టిట్యూట్-2021 నివేది. మెంటార్‌షిప్,లీడర్‌షిప్ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌లను నిర్వహించడం, నెట్‌వర్కింగ్,సపోర్టింగ్ గ్రూపుల ఏర్పాటు, ఫ్లెక్సిబుల్ వర్క్‌పాలసీలను అమలుచేయడం వంటివాటి ద్వారా దేశ ఆర్థిక వనయవస్థలో స్త్రీల భాగస్వామ్యాన్ని మరింతగా పెంచగలం. ❐

# ఆత్మవిశ్వాసంతో కమాండో ప్రియాంక



**టక్..టక్..టక్! ఆఫీసర్‌గదిలోంచి 'లోపలికి రమ్మ'న్న ఆదేశం వినిపించింది. ఆ వచ్చిన కమాండో 'ఓ అమ్మాయి వచ్చింది. ఏం చేయమంటారు?' అనడిగాడు. ఆశ్చర్యపోయిన ఆఫీసర్ 'అమ్మాయా?** పరీక్ష దేనికో తెలుసా' అన్న ప్రశ్నకు అవునన్న సమాధానం రావడంతో తనని తీసుకురా అన్నారు. ఆ వచ్చిన యువతి ప్రియాంక పన్వర్. యుపిలో స్పెషల్ పోలీస్ ఆపరేషన్స్ టీమ్‌లో తొలి మహిళా కమాండర్. సర్ నేనూ కమాండోని అవుతా. నేను రెజ్లర్‌ని కూడా స్పోర్ట్స్ దుస్తుల్లో ఉత్సాహంగా, ఆత్మవిశ్వాసంతో కనిపిస్తోన్న ఆమెను చూసి ఆ ఐపిఎస్ ఆఫీసర్ అసిమ్ అరుణ్ ఆశ్చర్యపోయారు. ఇంతకీ విషయం ఏమిటంటే.. ఉత్తర్‌ప్రదేశ్‌లో తీవ్రవాద, మావోయిస్టు కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడానికి అక్కడి ప్రభుత్వం స్థానికంగా స్పెషల్ పోలీస్ ఆపరేషన్స్ టీమ్ (స్పాట్)ని ఏర్పాటు చేసింది. దీనిలో కమాండోల ఎంపికే కాదు శిక్షణా చాలా కఠినంగా ఉంటుంది. వేలమంది ప్రయత్నిస్తే పదుల సంఖ్యలో ఎంపికవుతారంటే అదెంత కష్టంగా ఉంటుందో ఊహించొచ్చు. ఆసక్తి ఉన్నవారు పరీక్షలకు హాజరవ్వమని పోలీసు స్టేషన్లన్నింటికీ కబురు అందింది. అయితే, దానిలో పురుషులకు మాత్రమే అర్హులుగా ప్రకటించారు. అలాంటిది ఒక యువతి ధైర్యంగా చేరతాననడం చూసి 'మన అమ్మాయిల సత్తాని తక్కువ అంచనా వేశానే' అని అప్పటి యాంటీ టెర్రరిజం స్క్వాడ్ చీఫ్ అసిమ్ అరుణ్ భావించారట. వెంటనే 'తననీ పాల్గొననీ' అని ఆదేశాలిచ్చారట. ఆ పరీక్షల్లో నెగ్గడమే కాదు.ఆయుధాలు, మెడరన్ టెక్నాలజీపై శిక్షణ పూర్తిచేసుకుని, కఠినమైన ఆపరేషన్లలోనూ పాల్గొన్నారు ప్రియాంక.

ఆ రాష్ట్ర వ్యాప్తంగా అయిదు టీమ్‌లు ఇప్పుడు వివిధ జిల్లాల్లో సేవలు అందిస్తున్నాయి.ప్రియాంక స్ఫూర్తితో ఎంతోమంది యువతులు కమాండోలుగా మారారట. రిస్క్ కచ్చితత్వం, ధైర్యం.. ఏదైనా కానివ్వండి అమ్మాయిలూ ఎవరికీ తీసిపోరు. అందుకు ప్రియాంకనే ఉదాహరణ అంటూ ఈమె గురించి 'ఎక్స్' (గతంలో ట్విటర్) వేదికగా పంచుకున్నారు అసిమ్. అదిచూసినవారంతా ఆమె ధైర్యాన్ని పొగుడుతున్నాడు. తన స్ఫూర్తితో నచ్చిన రంగంలో మనమూ దూసుకెళదామా మరి. ❐

# అప్పడాల వ్యాపారంతో 1600 కోట్లు !

**ఏడుగురు మహిళలు.. రూ.80 అప్పుతో ప్రారంభించిన** వ్యాపకం ఏం సాధించగలదో ఊహించగలరా? రూ.1600 కోట్ల వ్యాపారంతోపాటు.. 45 వేలమంది ఆడవాళ్లకు ఉపాధి. ఎన్నో తరాల్లో స్ఫూర్తినింపిన ఈ లిజ్జత్ పాపడ్' విజయం.. రాబోయే తరాలకూ అదే ధైర్యాన్ని నింపుతుందని కచ్చితంగాచెప్పొచ్చు... ఇప్పటిమాట కాదు. 62 ఏళ్ల క్రితం.. వ్యాపారం చేస్తామంటే ఆడవాళ్లని నమ్మి అప్పు ఇచ్చేదెవరు? ముంబయిలో ఉంటున్న గుజరాతీ మహిళలు





జస్వంతీబెన్ పోపట్, ఆమె స్నేహితురాళ్లకూ ఇదే కష్టం వచ్చింది. కుటుంబానికి అండగా ఉండటం కోసం, అప్పడాల వ్యాపారం చేయాలన్న వీళ్ల తపన అర్థం చేసుకుని ఓ సామాజిక కార్యకర్త మంచి మనసుతో రూ.80 అప్పుగా ఇచ్చారు. మీ వ్యాపారంలో నాణ్యత అనే మాటకి ఎప్పటికీ విలువనివ్వండి అని ఆయన అన్న మాటలు వాళ్ల మనసులో నాటుకుపోయాయి. మొదటి సారి నాలుగు ప్యాకెట్లు తయారు చేసి దగ్గర్లోని మార్కెట్లో అమ్మగానే ఆ ఏడుగురికీ వాళ్లు చేస్తున్న పనిపై నమ్మకం వచ్చింది. వ్యాపారం పెరిగాక, చుట్టుపక్కల మహిళలకూ ఉపాధినిచ్చారు. క్రమంగా ఇదో మహిళా సహకార సంఘంగా మారింది. అంటే సంస్థ లాభాల్లో అక్కడ పనిచేసే మహిళలందరికీ వాటా ఉంటుందన్నమాట.ఈ ప్రయోగం ఫలించి లిజ్జత్ పేరు దేశమంతా మారుమోగింది. దీనికి తోడు కుర్రమ్.. కుర్రమ్ అనే జింగిల్ దూరదర్శన్‌లో వినిపించడం మొదలుపెట్టాక ఈ ఉత్పత్తి ఇంటింటి బ్రాండ్‌గా మారిపోయింది. 80 బ్రాంచీలతో.. 15 దేశాల్లో విస్తరించిన ఈ అప్పడాల వ్యాపారం 45 వేలమంది మహిళలకు ఉపాధి చూపించింది. రూ.1600 కోట్ల వ్యాపారం చేస్తోంది. ఇంతకీ 'లిజ్జత్' అంటే.. గుజరాతీలో రుచి అని అర్థం. బ్రాండ్ పేరుకోసం పోటీ పెట్టినప్పుడు ఈ పేరుని సూచించి రూ.5 బహుమతి పొందిందో అమ్మాయి. ❐

# కివీతో ప్రయోజనాలెన్నో..

**ఇది విదేశీ పండు అయినా ఇప్పుడు మనదగ్గరా ఎక్కువగానే పండిస్తున్నారు. ఇందులో ఉండే విటమిన్లు, ఖనిజాలు ఆరోగ్యానికి ఎతో మేలు అంటున్నారు నిపుణులు.అవేంటో చూసేద్దాం.**



✦. కివీలోని ఒమేగా 3 ఫ్యాటీ యాసిడ్స్, విటమిన్-బి 6 పుష్కలంగా ఉన్నాయి. వీటిని రోజూ అరటి, స్ట్రాబెర్రీ వంటి పండ్లతో కలిపి ఉదయం లేదా సాయంత్రం తినడంవల్ల శరీరంలో రోగనిరోధక శక్తి పెరుగుతుంది.

✦. పండ్లు అంటేనే పిల్లలు తినడానికి ఇష్టపడరు. అందుకే వీటిని అనినన రకాల ఫ్రూట్స్‌తో కలిపి సలాడ్స్‌గా లేదా ఐస్‌క్రీమ్‌గా మార్చి వాళ్లకి ఇవ్వండి. ఇష్టపడి తింటారు. ఇది మెదడు చురుకుగా పనిచేసేలా చేస్తుంది.

✦ వయసు పైబడే కొద్దీ కొందరిలో ఎముకల పనితీరు, కంటి చూపు మందగిస్తుంది. కివీని రోజూ తీసుకోవడం వల్ల దీనిలో ఉండే కాల్షియం, ఫాస్ఫరస్ ఎముకలను బలపరుస్తాయి. విటమిన్-ఎ కంటిచూపును మెరుగుపరుస్తుంది.

✦. కొంతమందిలో అలసట లేదా ఒత్తిడి కారణంగా నిద్రలేమి కనిపిస్తుంటుంది. కివీ తింటే సెరటోనిన్ హార్మోన్ ఉత్పత్తి పెరిగి ప్రశాంతమైన నిద్ర పడుతుంది.

✦. కివీలోని విటమిన్-సి, యాంటీ ఆక్సిడెంట్లు ఆస్తమా ఉన్నవారిలో శ్వాసకోశ సమస్యలను తగ్గిస్తాయి. ఇందులోని పొటాషియం రక్తపోటు స్థాయులను తగ్గించడంలో సాయపడుతుంది. ❐

# ముక్కలు సమంగా సులువుగా..



ఈ మధ్య కాలంలో అవకాడో గురించిన ప్రచారం ఎక్కువడంతో వాటిని కొంచెం తరుచుగానే తింటున్నాం. మధ్య ఉన్న గింజను తీసేసి, సమంగా, సులువుగా ముక్కలు కోయాలంటే వకాడో స్లైసర్ కొనేయండి. క్షణాల్లో పనైతుంది. అలాగే స్ట్రాబెర్రీ ముక్కలు కోసే సాధనం కూడా బాగా ఉపయోగపడుతుంది. సలాడ్స్‌లో వేసేందుకు.. ఎంచక్కా సన్నటి స్లైసుల్లా కోసి పెడుతుంది పరికరం. ❐



# ఫ్లవర్‌వాజుల్లో పూలు..

**ఇంటి అలంకరణలో భాగంగా అక్కడక్కడా ఫ్లవర్‌వాజ్‌లు అవర్చడం మామూలే. కొంతమంది వీటిలో కృత్రిమ పూలకు బదులు అసలైన పూలనే ఉంచుతుంటారు. కానీ, వీటి విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోకపోతే అవి తక్కువ సమయంలోనే వాడిపోతాయి. అలా జరగకుండ ఆ ఫ్లవర్‌వాజుల్లో అమర్చిన పూలు రోజంతా తాజాగా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి.**



★ రోజుపూలు కొనడానికి వెళ్లినప్పుడు పూల రెక్కలన్నీ ఒక్కచోట కలిసే కాడ భాగాన్ని పరిశీలించండి. దాన్ని నొక్కినప్పుడు అది మరీ మెత్తగా అనిపిస్తే ఆ పూలు పాతవని అర్థం. అలాకాకుండా కాస్త మెత్తగా, కాస్త గట్టిగా అనిపిస్తే అవి తాజా పూలని అర్థం. అలాంటి వాటిని ఎంచుకుంటే రెండు రోజుల పాటు తాజాగా ఉంటాయి.

★ అలాగే ఎక్కువ రకాల పువ్వులు తీసుకున్నప్పుడు వేటికవి విడివిడిగా ప్యాక్ చేయించుకోవాలి. అలా చేస్తే ఇంటికి చేరుకున్న తర్వాత వాటిని సులువుగా విడదీసుకోవచ్చు. పువ్వులు కూడా నలిగిపోకుండా ఉంటాయి.

★. ఫ్లవర్ వాజు పీళ్లలో ఉంచే పువ్వులకు కాండం ఎంతవరకు నీటిలో మునుగుతుందో చూసుకుని దాని కింద ఉండే ఆకులు తీసేయాలి. ఇలా చేయడం వల్ల నీళ్లు శుభ్రంగా ఉంటాయి. అలాగే పువ్వులూ ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి.

★ మీరు తీసుకువచ్చిన పువ్వుల కాండాలు కూడా సరిచూసుకోవాలి. అవి విరిగి ఉన్నా.. లేక చివర్లు ఎండిపోయినట్టు ఉన్నా.. వాటిని కట్ చేయాలి. కత్తిరించిన తర్వాత వాటిని ఫ్లవర్‌వాజ్‌లో పెట్టేంత వరకూ నీటిలో ఉంచాలి.

★ ఫ్లవర్‌వాజ్‌లు కూడా శుభ్రంగా ఉంటేనే పూలు ఎక్కువ సమయం తాజాగా ఉంటాయి. అందుకే సబ్బు, వేడినీళ్లను ఉపయోగించి ఫ్లవర్‌వాజ్‌లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలి.

★ వాడిపోయిన పేరేకల్ని తొలగించాలి. ఫ్లవర్‌వాజ్‌లో ఉండే నీళ్లు ఏ మాత్రం జిగురుగా అనిపించినా వెంటనే మార్చేయాలి.



★ నేరుగా ఎండ పడే చోట అధిక ఉష్ణోగ్రత ఉండే చోట ఫ్లవర్‌వాజులు ఉంచినా అందులో అమర్చిన పూలు త్వరగా వాడిపోతాయి. కాబట్టి చల్లటి ప్రదేశాల్లోనే ఫ్లవర్‌వాజులు ఏర్పాటు చేయాలి. ❐

# విద్యా దాత్రి సరస్వతి

ఆధ్యాత్మికం

**విద్యా దాత్రి సరస్వతి దోర్భిర్యుక్తా చతుర్భిః** స్ఫటికమణిని భైరక్షమాలాందధానా హస్తేనైకేన పద్మం. అన్నారు వీణాపాటణి నాలుగు చేతుల్లో ధరించే వీణ, పుస్తకం, అక్షమాల, పద్మం సైతం మనకు జ్ఞానబోధ చేయగలవు. సరస్వతి వీణ పేరు కచ్ఛపి. అది సృజనాత్మకత, కళలు భావాలు భావోద్వేగాలకు ప్రతీక పుస్తకాలు, నాలుగు వేదాలకు సంకేతం. అవి సార్వత్రిక, దైవిక, శాశ్వత, అనువర్తనీయ జాడాలను సూచిస్తూ అడుగడుగునా మార్గనిర్దేశం చేస్తాయి. అక్షమాల లేదా స్ఫటికమాల ధ్యానాన్ని సూచిస్తుంది. స్వీయ అంతర్దర్శనానికి దారితీసి తద్వారా విచక్షణ కలిగిస్తుంది. అమ్మ చేతిలోని పద్మం దైవత్వాన్ని సూచిస్తుంది. సమస్త విద్యలూ ప్రాప్తింపచేస్తుంది. అమ్మ హంసవాహిని, స్వభావరీత్యా హంస నీటిని వేరుచేసి స్వచ్ఛమైన పాలను గ్రహిస్తుంది. అలాగే బుద్ధిమంతులు చుట్టూ ఉన్న విషయాల్లోంచి మంచిని మాత్రమే గ్రహించాలి. పవినరత మాఘ మాసంలో శుద్ధపంచమిన అమ్మ అవతరించిందని వేదోక్తి. అందుకే ఆ రోజు తెలుపు లేదా పసుపు దుస్తులు ధరించి పూజపీఠంపై పుస్తకాలనుంచాలి. వాటిని అమ్మగా భావించి జ్ఞానప్రాప్తికై షోడశోపచార పూజ చేయాలి. తెల్లటి పూలు, శ్రీగంధంతో ఆర్చించి క్షీరాన్నం, రేగుపళ్లు, చెరుకురసాలను నివేదించాలి. మేధ, ఆలోచన, ప్రతిభ ధారణ, ప్రజ్ఞ, స్ఫురణ శక్తుల స్వరూపమే వాగ్దేవి. అందుకే అమ్మ సన్నధిలో అక్షరాభ్యాసం చేయిస్తారు. బెంగాల్లో సరస్వతీ పూజను ఘనంగా నిర్వహిస్తారు.



# మొటిమలా.. ఇవొద్దు !



అందమైన ముఖానికి చిన్న మొటిమ చాలదూ.. కళతప్పడానికి? పైగా నొప్పి. పోనీ వచ్చింది వచ్చినట్టు పోతుందా అంటే అదీ ఉండదు. మచ్చను మిగులుస్తుంది. వచ్చాక క్రీములు రాయడం కంటే రాకుండా చూసుకుంటే మంచిది. డెయిరీ ఉత్పత్తులకు దూరంగా ఉండాలి. వీటిల్లోని ప్రొటీన్స్, ఫ్యాట్ యాక్నేకి కారణమవుతాయి.పాటు లేకుండా ఉండేలమనిపిస్తే సోయా, బాదం, ఓట్ మిల్క్, యోగర్ట్ వంటివి ప్రయత్నిస్తే మేలు.

❖ అమ్మాయిలు, తీపి పదార్థాలను విడదీయలేం కదూ! కానీ స్వీట్లు, పేస్ట్రీలతో అదనపు కొవ్వులు వచ్చి చేరతాయి. అంతేనా.. వీటిల్లో చక్కెర ఇన్‌ఫ్లమేషన్‌కు కారణమై మరిన్ని మొటిమలు వచ్చేలా చేయగలదు. కాబట్టి, తీపికి కళ్లెం వేయాలి. బదులుగా బెల్లంతో చేసినవి తీసుకోండి. కొద్ది మొత్తంలో డార్క్ చాక్లెట్ వరకూ తినొచ్చు.

❖ మాంసప్రియులా? దాన్నీ వీలైనంత తక్కువ తినాల్సిందే! మాంసంలో అమైనో యాసిడ్లు అధికంగా ఉంటాయి. ఇవీ మొటిమలకు కారణమయ్యేవే. కావాలంటే మష్రూమ్, చేపలు ఎక్కువ తీసుకోవచ్చు. ఇంకా ఎ,సి,ఇ విటమిన్లు ఎక్కువగా లభించే యాపిల్, బొప్పాయి, సిట్రస్ ఫలాలకు అధికా ప్రాధాన్యమివ్వాలి. అలాగని జ్యూసులు కాదు, నేరుగా పండ్లనే తింటే మేలు. అలాగే స్ట్రాబెర్రీ, ఎండిన బెర్రీ ఫలాలను రోజువారీ ఆహారంలో చేర్చుకుంటే చర్మానికి కావాల్సిన యాంటీ ఆక్సిడెంట్లు అందుతాయి. ❐

## రేపటి ధర్మశాల టెస్టు:
# టీమ్‌ఇండియా, ఇంగ్లండ్‌కు ప్రత్యేకం




**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** భారత్-ఇంగ్లాండ్ ధర్మశాల టెస్టు ఇరు జట్లకు ముఖ్యంగా ప్లేయర్లు అశ్విన్, జానీ బెయిర్‌స్టోకు ప్రత్యేకం కానుంది. ఈ ఇద్దరికీ ఈ టెస్టు తమ తమ కెరీర్‌లో 100వ మ్యాచ్ కానుంది. భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది. భారత్ జట్టులో రోహిత్ శర్మ (కెప్టెన్), జస్ప్రీత్ బుమ్రా (వైస్ కెప్టెన్), యశస్వి జైశ్వాల్, శుభ్‌మన్ గిల్, రజత్ పటిదార్, సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, కేఎస్ భరత్, దేవదత్ పడిక్కల్, రవిచంద్రన్ అశ్విన్, రవీంద్ర జడేజా, అక్షర్ పటేల్, కుల్‌దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ముఖేశ్ కుమార్, ఆకాశ్ దీప్‌లు ఉన్నారు. ఈ క్రమంలో అశ్విన్ మాట్లాడుతూ 100వ టెస్టు నాకే కాదు, మా ఫ్యామిలీకి ఎంతో స్పెషల్ అన్నారు. తన తల్లిదండ్రులు, భార్య, పిల్లలు కూడా ఈ మ్యాచ్ కోసం ఎంతో ఇంట్రెస్టింగ్‌గా ఎదురు చూస్తున్నారని చెప్పారు. తన జర్నీలో కుటుంబీకుల కష్టం ఎంతో ఉంటుందని, క్రికెట్‌లో తాను ఏం చేశానో తన తండ్రి ఇప్పటికీ 40 మందికి జవాబివ్వగలరని ఎమోషనల్ అయ్యాడు. కాగా టీమ్ ఇండియా కెప్టెన్ రోహితశర్మ ఇంగ్లాండ్‌తో జరగనున్న ఐదో టెస్టు వేదిక ధర్మశాలకు హాలీవుడ్ హీరో లెవెల్‌లో ఎంట్రీ ఇచ్చాడు. గుజరాత్ జామ్‌నగర్‌లో ప్రముఖ వ్యాపారవేత్త ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత్ అంబానీ, రాధికా మర్చంట్ ప్రీ వెడ్డింగ్ ఈవెంట్‌కు హాజరైన రోహిత్, మంగళవారం హెలికాప్టర్‌లో ధర్మశాలకు చేరుకున్నాడు. రోహిత్ ఎంట్రీతో స్థానికులు థ్రిల్లింగ్‌గా ఫీలయ్యారు. అక్కడ నుండి కెప్టెన్ వెళుతుండగా రోహిత్ సర్ ఆల్ ద బెస్ట్ అంటూ ఫ్యాన్స్ విషెస్ చెప్పారు. అయితే టీమ్ మేట్స్‌తో కలిసి రోహిత్ కూడా ఆదివారమే ధర్మశాలకు వెళ్లాల్సి ఉంది. కానీ అంబానీ కుమారుడి ప్రీ వెడ్డింగ్ వేడుకకు వెళ్లడం వలన రోహిత్ మంగళవారం జట్టుతో కలిశాడు. ఇక భారత్-ఇంగ్లాండ్ మధ్య ఆఖరి టెస్టు ఈ నెల 7వ తేదీన ప్రారంభం కానుంది. ఇక ఇంగ్లాండ్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌ను ఒక మ్యాచ్ మిగిలి ఉండగానే భారత్ చేజిక్కించుకుంది. హైదరాబాద్‌లో జరిగిన తొలి టెస్టులో టీమ్‌ఇండియా ఓడినప్పటికీ, తర్వాత మ్యాచ్‌ల్లో పుంజుకుంది. వరుసగా విశాఖపట్నం, రాజ్‌కోట్, రాంచీ టెస్టుల్లో నెగ్గి హ్యాట్రిక్ కొట్టింది.

## రసవత్తర పోరులో
# రంజీ ఫైనల్ చేరేదెవరు?



**హైదరాబాద్, మార్చి 5, ప్రభాతవార్త:** విదర్భ-మధ్యప్రదేశ్ మధ్య నాగ్‌పూర్ వేదికగా జరుగుతున్న రంజీ ట్రోఫీ తొలి సెమీస్ పోరు రసవత్తరంగా సాగుతోంది. నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి విదర్భ విజయానికి 4 వికెట్ల దూరంలో ఉండగా, మధ్యప్రదేశ్ 93 పరుగులు చేయాల్సి ఉంది. మరో రోజు ఆట మిగిలి ఉన్న ఈ మ్యాచ్‌లో ఏ జట్టును గెలుపు వరించేనన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 321 పరుగుల లక్ష్య ఛేదనలో భాగంగా నాలుగో రోజు ఆట ముగిసే సమయానికి మధ్యప్రదేశ్ 228 పరుగులకు 6 కీలక వికెట్లు కోల్పోయింది. నాగపూర్‌లోని విదర్భ క్రికెట్ అసోసియేషన్ గ్రౌండ్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో తొలి ఇన్నింగ్స్‌లో విదర్భ 170 పరుగులకు ఆలౌట్ అవగా మధ్యప్రదేశ్ 252 పరుగులు చేసింది. 82 పరుగుల తొలి ఇన్నింగ్స్ లోటుతో రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చిన విదర్భ 402 పరుగుల భారీ స్కోర్ సాధించింది. యశ్ రాథోడ్ (141), ఆకాశ్ వాడ్కర్ (77), అమన్ మోఖాడె (59)లు రాణించారు. ఫలితంగా విదర్భ, మధ్యప్రదేశ్ ఎదుట 321 పరుగుల లక్ష్యాన్ని నిలిచింది. భారీ ఛేదనలో భాగంగా బ్యాటింగ్ ఆరంభించిన మధ్యప్రదేశ్‌కు ఆరో ఓవర్లలోనే తొలి షాక్ తాకింది. హిమాన్షు మంత్రి (8) త్వరగానే ఔటయ్యాడు. కానీ రెండో వికెట్‌కు యశ్ దూబే (94), హర్ష్ గాలి (67)లు రెండో వికెట్‌కు 106 పరుగులు జోడించారు. ఈ జోడీని యశ్ ఠాకూర్ విడదీశాడు. ఆ తర్వాత వచ్చిన ఆటగాళ్లలో ఒక్కరు కూడా 20 పరుగులు కూడా చేయ లేదు. సాగర్ సోలాంకి (12), శుభ్‌మన్ ఎస్ శర్మ (6), వెంకటేశ్ అయ్యర్ (19)లు విఫలమయ్యారు. నాలుగో రోజు ఆట మరో మూడు ఓవర్లలో ముగుస్తుందనగా 94 పరుగులు చేసి సెంచరీ దిశగా సాగుతున్న యశ్ దూబేను సర్వతె ఔట్ చేయడంతో మధ్యప్రదేశ్ ఆరో వికెట్ కోల్పోయింది. ఇక ఆ జట్టులో మిగిలింది టెయిల్‌ఎండర్లే. ఈ నాలుగు వికెట్లను ఎంత త్వరగా తీయగలిగితే విదర్భకు అంత మంచిది. రంజీ రెండో సెమీలో తమిళనాడును ఓడించిన ముంబై ఇప్పటికే ఫైనల్ చేరిన విషయం విదితమే.

## సిక్సర్ క్యాచ్‌పట్టిన
# పాక్ బాల్ బాయ్!



**కరాచి:** పాకిస్థాన్ సూపర్‌లీగ్‌లో బాల్‌బాయ్ సెన్సేషనల్ క్యాచ్ పట్టాడు. బౌండరీ రోప్ ఆవతల డైవ్‌చేస్తూ ప్రొఫెషనలఖ్ క్రికెటర్ రీతిలో అద్భుతంగా బంతిని ఒడిసిపట్టాడు. ఆ క్యాచ్‌ను చూసి ఫిదా అయిన స్టార్‌క్రికెటర్ కొలిన్‌మన్రో బాల్‌బాయ్‌ను హగ్‌చేసుకుని మెచ్చుకున్నాడు. ఇస్లామాబాద్ యునైటెడ్ వర్సెస్ పెషావర్ జల్మీ మ్యాచ్‌లో ఈఘటన చోటుచేసుకుంది. పెషావర్ జల్మి ఇన్నింగ్స్‌లో రుమ్మన్ రయీస్ 19వ ఓవర్ బౌలింగ్‌చేసాడు. స్లోగా వచ్చిన ఐదో బంతిని ఆరిఫ్ యాకూబ్ డీప్ బ్యాక్‌వర్డ్ స్క్వేర్‌లెగ్ మీదుగా సిక్సర్‌గా మలిచాడు. అదేప్లేస్‌లో మన్రో ఫీల్డింగ్‌చేసాడు. బంతిని ఆపడానికిప్రయత్నించాడు. కానీ అందనంత ఎత్తులో వెళ్లింది. మరోవైపు మన్రోకు సమాంతరంగా బాల్‌బాయ్‌కూడా క్యాచ్‌కు ట్రైచేసాడు. డైవ్‌చేస్తూ క్యాచ్‌పట్టాడు. ఎంతో ఆనందంతో మునిగిపోయిన ఆ కుర్రాడితోకలిసి మన్రోకూడా సంబరాలుచేసాడు. దీనికి సంబంధించిన విడియోఎ ఇపుడు నెట్టింట్లో వైరల్ అయింది. బాల్‌బాయ్ ట్యలెంట్‌ను ప్రోత్సహించినమన్రోను నెటిజన్లు ప్రశంసిస్తున్నారు.




## మసాలా టీపై మనసుపారేసుకున్న ఎలీసాపెర్రీ!

**బెంగళూరు:** భారతీయ వంటకాల రుచికి ఫిదా కాని విదేశీయులు ఎవ్వరూ ఉండరు. ఇక్కడి బిర్యానీ, చాయ్ ఏదైనాసరే లొట్టలేసుకుని మరీ లాగించేస్తారు. ఇక క్రికెటర్లు అయితే ఇండియన్‌ఫుడ్‌ను మరీ ఇష్టంగా తింటారు. భారతీయ టీ రుచికి ఫిదా అయిన వారి జాబితాలో ఆర్సీబీ ఆల్‌రౌండర్ ఎలీసా పెర్రీకూడా చేరింద.ఇ చిన్న స్వామి స్టేడియంలో గ్లాస్‌బ్రేకింగ్ ఇన్నింగ్స్ ఆడిన పెర్రీకి ఇష్టమైన భారతీయ తేనీరు మసాలా చాయ్ అంటే పడిచచ్చిపోతోంది. ఈ స్టార్ ఆల్‌రౌండర్‌మసాలా టీపై మనసుపడింది. ఈ అంశాన్ని ఆర్సీబీ కెప్టెన్ స్మృతి మంధాన వెల్లడించింది. యూపీ వారియర్స్‌పై 23 పరుగుల విజయం తర్వాత మంధాన పెర్రీతో ముచ్చటించింది. ఆ సందర్భంగా పెర్రీమసాలా చాయ్‌తాగడనికి మంచి టైమ్ ఏదీ అంటూ మంధానను అడిగింది. నువ్వు 12 కప్పుల మసాలా చాయ్ తాగుతావేమో. భారతీయులు ఉదయం 9.30, సాయంత్రం 4 గంటలకు ఒకసారి మసాలాటీ తాగుతారు. రోజుకు రెండుకప్పులు సరిపోతుంది. కానీ నువ్వేమో 12 కప్పులు స్వాహాచేస్తున్నావ్.చలికిపై అన్ని కప్పులు మసాలా చాయ్ తాగబాకు ప్లీజ్ అంటూ మంధాన చెప్పింది. దాంతో పెర్రీసైతం ఒకే అన్నట్లు నవ్వేసింది.ఆమె కొట్టిన సిక్సర్ ప్లేయర్ ఆఫ్‌ది సిరీస్‌కు ఇచ్చే కారు అద్దాన్ని పగులగొట్టింది.



## రెండోరౌండ్‌కు దూసుకువెళ్లిన
# భారత్ బ్యాడ్మింటన్ స్టార్లు!

**ప్యారిస్:** ఫ్రెంచ్ ఓపెన్ సూపర్ 750 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్‌లో భారత పురుషులజోడీ సాత్విక్ చిరాగ్‌లతోపాటు మహిళల ద్వయం ట్రీసా జాలీ గాయత్రి గోపీచంద్‌ల జోడీ రెండో రౌండ్‌కు దూసుకువెళ్లింది. ప్యారిస్ వేదికగా జరుగుతున్న ఈ సూపర్750 ఛాంపియన్‌షిప్‌లో తొలిరౌండ్‌లో పురుషుల సోడీ మలేసియా ప్లేయర్లను ఓడించింది.

మహిళా జోడీ భారత్‌కే చెందిన క్రాస్టో, పొన్నప్పలనే ఓడించింది. పురుషుల డబుల్స్‌లో వరల్డ్‌నంబర్‌వన్ జోడీ చిరాగ్ సాత్విక్‌లు తొలిరౌండ్‌లో 21-13, 24-22 తేడాతోమలేసియాకు చెందినమ్యాన్‌వీ చోంగ్ కైవున్ టీలను ఓడించింది. గత ఎనిమిది మ్యాచ్‌లలో మలేసియా ఆటగాళ్లతో చిరాగ్ సాత్విక్‌లకు ఇది ఐదో గెలుపు. ఇకట్రీసా గాయత్రి ద్వయం 16-21, 21-19, 21-17 తేడాతో తనీషా క్రాస్టో పొన్నప్పలను ఓడించింది. తొలిరౌండ్‌లో ఓడిన ట్రీసాగాయత్రిలు తర్వాత రెండు రౌండ్లలో పుంజుకుని విజయం సాధించింది. సింగిల్స్ ఈవెంట్స్‌లో భారత్ తరపున లక్ష్యసేన్, ప్రియాన్షుఉ రజావత్‌లు తొలిరౌండ్ ఆడనున్నారు.

## అండర్-13లో చెలరేగుతున్న
# రొనాల్డో జూనియర్!

**లిస్బేన్:** స్టార్ ఫుట్‌బాలర్ క్రిస్టియానో రొనాల్డో తన ఆటతో కోట్లాదిమంది అభిమానులను సంపాదించుకుంటే ఆతడి కుమారుడు క్రిస్టియానో జూనియర్‌కూడా సాకర్ ఆటలో ఆరితేరాడు. క్రిస్టియానో జూనియర్ ఆల్‌నస్రీ క్లబ్ తరపున తొలి టైటిల్ గెలిచాడు. ఆల్‌నస్రీజట్టు అండర్13 క్లబ్ ట్రోఫీ గెలవడంలో కీలకపాత్రపోషించాడు. దాంతో రొనాల్డో పుత్రోత్సాహంతో పొంగిపోతున్నాడు. అభిమానులు కూడా తండ్రీ కొడుకులు ఒకే క్లబ్‌తరపున ఇరగదీస్తున్నారు అంటూ కామెంట్లు పెడుతున్నారు. తండ్రి లాగానే క్రిస్టియానో జూనియర్ కూడా ఏడో నంబర్ జెర్సీతో ఆడాడు. అండర్13 జట్టులో కీలక ఆటగాడిగా ఎదిగాడు. ఈ మధ్యే ఒహద్‌జ ట్టుతో జరిగిన మ్యాచ్‌లోక్రిస్టియానో అదరగొట్టాడు. దాంతో అల్‌నస్రీక్లబ్ 4-1తో గెలుపొంది అండర్ 13 టైటిల్ విజేతగా వచ్చింది. ప్రపంచంలోని మేటి సాకర్ ఆటగాడయిన రొనాల్డోకు ఈమధ్య భారీ షాక్ తగిలింది.మైదానంలో అసభ్యంగా ప్రవర్తించినందుకుగాను ఆతడిపై ఒక మ్యాచ్ నిషేధం పడింది. అంతేకాకుండా రెండు లక్షల జరిమానా కూడా చెల్లించనున్నాడు. సౌదీ అరేబియా లీగ్‌లోభాగంగా ఫిబ్రవరి 25న ఆల్‌నస్రీ ఆల్‌షాబాద్‌జ ట్లు తలపడ్డాయి. మ్యాచ్‌సమయంలో కొందరు మెస్సీ మెస్సీ అంటూ నినాదాలుచేసారు. కోపంతో ఊగిపోయిన రొనాల్డో వారివైపు తన పురుషాంగంచూపిస్తూ మీరు ఏమీ పీకలేరనే అర్థం వచ్చేటట్లు ఫోజులిచ్చాడు. దీనితో ఆల్‌షాదాబ్‌క్లబ్ ఆతడిపై సౌదీ లీగ్‌క్రమశిక్షణ, ఎథిక్స్‌కమిటీకి ఫిర్యాదుచేసింది. రొనాల్డోపై ఒకమ్యాచ్ నిషేధంతోపాటు పదివే లసౌదీ రియాల్స్‌ను జరిమానాగా విధించింది. అలాగే అల్‌షాబాద్‌జట్టుకు 20 వేల సౌదీ రియాల్స్ చెల్లించాల్సిందిగా రొనాల్డోను ఆదేశించింది.

# చైనా రక్షణ బడ్జెట్ రూ.18.66 లక్షల కోట్లు

**బీజింగ్, మార్చి 5:** చైనా తమ రక్షణ బడ్జెట్‌ను వార్షిక ప్రాతిపదికన 7.2 శాతం నుంచి 232 బిలియన్ డాలర్లకు చేర్చింది. తైవాన్‌తో ఘర్షణ వాతావరణం, భారత సరిహద్దుల్లో ఉద్రిక్తతలు, దక్షిణ చైనా సముద్రంలో ప్రతికూల పరిస్థితుల నేపథ్యంలో రక్షణ శాఖకు కేటాయింపులు పెంచడం విశేషం. క్రితం యేడాది చైనా ఈ రంగానికి 225 బిలియన్ డాలర్లు అంటే దాదాపు రూ.18.66 లక్షల కోట్లు కేటాయించింది. భౌగోళిక విస్తరణ కాంక్షతో దురాక్రమణలకు పాల్పడుతున్న చైనా పలు పొరుగు దేశాలతో సరిహద్దు వివాదాలు ఎదుర్కొంటున్న విషయం విదితమే. మరోవైపు ప్రస్తుతం స్వతంత్రంగా ఉన్న తైవాన్‌ను తమ భూభాగంలో కలిపేసుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. అందుకోసం సైనిక చర్యకైనా సిద్ధమంటూ పలుసార్లు స్పష్టమైన సంకేతాలిచ్చింది. దక్షిణ చైనా సముద్ర జలాల్లో మెజారిటీ వాటా తమదేనని వాదిస్తోంది. ఫిలిప్పీన్స్, వియత్నాం, మలేషియా, బ్రూనై, తైవాన్ దీన్ని తోసిపుచ్చుతున్నాయి. దీనిపై ఇటీవల ఫిలిప్పీన్స్, చైనా మధ్య ఉద్రిక్తతలు కూడా చెలరేగాయి. ప్రపంచంలో రక్షణ రంగానికి అత్యధిక కేటాయింపులు చేస్తున్న దేశంగా అమెరికా కొనసాగుతోంది. ఈ యేడాది అగ్రరాజ్యం 840 బిలియన్ డాలర్లు కేటాయించింది. తర్వాత స్థానం చైనాదే. భారత్ ఇటీవల ప్రవేశపెట్టిన తాత్కాలిక బడ్జెట్‌లో రక్షణ శాఖకు రూ.6,21,541 కోట్లు కేటాయించింది. ఈ యేడాది చైనా ఆర్థిక వృద్ధి లక్ష్యాన్ని ఐదు శాతంగా నిర్దేశిస్తున్నట్లు ప్రీమియర్ లీ కియాంగ్ వెల్లడించారుఅందుకు ఊతమిచ్చేలా ప్రభుత్వ వ్యయాలు ఉంటాయని స్పష్టం చేశారు. మూలధన ఖర్చుల కోసం 2024 సహా వచ్చే కొన్నేళ్ల పాటు యేటా దీర్ఘకాల ప్రత్యేక ప్రభుత్వ బాండ్ల ద్వారా 139 బిలియన్ డాలర్లు సమీకరిస్తామని చెప్పారు.



దాదాపు మూడు వేల మంది 'నేషనల్ పీపుల్స్ కాంగ్రెస్' ప్రతినిధులు, 2వేల మంది అడ్వైజరీ బాడీ సభ్యులనుద్దేశించి ఆయన ప్రసంగించారు. నేషనల్ కాంగ్రెస్ సమావేశాలు యేటా వారం పాటు జరుగుతాయి. దీంట్లో చైనా కమ్యూనిస్టు పార్టీ తమ విధానాలు, లక్ష్యాలను తెలియచేస్తుంది.

# వాణిజ్యం

# మస్క్‌ను దాటేసిన బెజోస్

**వాషింగ్టన్, మార్చి 5:** టెస్లా అధినేత ఎలాన్ మస్క్ ప్రపంచ కుబేరుల జాబితాలో తొలి స్థానాన్ని కోల్పోయారు. దాన్ని అమెజాన్ వ్యవస్థాపకుడు జెఫ్ బెజోస్ దక్కించుకున్నారు. గత తొమ్మిది నెలలుగా సంపన్నుల జాబితాలో మస్క్ మొదటి స్థానంలో ఉన్నారు. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్ ఇండెక్స్ తాజా నివేదిక ప్రకారం జెఫ్ బెజోస్ సంపద విలువ 200 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇక మస్క్ సంపద 198 బిలియన్ డాలర్లుగా పేర్కొంది. మూడో స్థానంలో ఫ్రెంచ్ వ్యాపారవేత్త బెర్నార్డ్ ఆర్నాల్ట్, నాలుగులో మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ్, ఐదులో బిల్ గేట్స్ ఉన్నారు. గతేడాది మస్క్ 31 బిలియన్ డాలర్ల సంపదను కోల్పోగా, అదే సమయంలో బెజోస్ సంపద విలువ 23 బిలియన్ డాలర్లు పెరిగింది. మరోవైపు టెస్లా షేర్ల విలువ 2021తర్వాత 50శాతం మేర తగ్గింది. షాంఘైలోని ఫ్యాక్టరీ ఆశించిన స్థాయిలో ఎగుమతులు చేయలేకపోవడంతో సోమవారం మరోసారి కంపెనీ షేర్లు నష్టాలను చవిచూశాయి. గత నెలలో టెస్లా బోర్డు డైరెక్టర్లు నిర్ణయించిన 55 బిలియన్ డాలర్ల భారీ వేతన ప్యాకేజీ అందుకునేందుకు మస్క్ అనర్హుడని డెలావేర్ కోర్టు ఆదేశాలిచ్చింది. ఇది ఆయన సంపద విలువ తగ్గ డానికి మరో కారణ మని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. అమెజాన్‌లో 9శాతం వాటా బెజోస్ సొంతం. గత నెలలో ఆయన 8.5 బిలియన్ డాలర్ల విలువ కలిగిన 50 మిలియన్ షేర్లను అమ్మేశారు. కరోనా సమయం నుంచి ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారి సంఖ్య క్రమంగా పెరుగుతోంది. దీంతో అప్పటి నుంచి అమెజాన్ క్రమంగా వృద్ధిని సాధిస్తోంది. ఈ జాబితాలో భారతీయ బిలియనీర్ ముఖేష్ అంబానీ 115 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో, 104 బిలియన్ డాలర్లతో గౌతమ్ అదానీ 12వ స్థానంలో ఉన్నారు.



# నష్టాల్లో ముగిసిన స్టాక్ సూచీలు



**ముంబై, మార్చి 5:** దేశీయ స్టాక్ సూచీలు మంగళవారం లాభాల్లో ముగిసాయి. ఉదయం ఒడుదుడుకుల్లో ప్రారంభమైన సూచీలు, చివరికి అదే ధోరణిని కనబరచాయి. ప్రధాన సూచీలు నష్టాల్లో ముగియగా, ఐటి, ఎఫ్ఎంసిజి కంపెనీల షేర్లు మార్కెట్లను కిందకు లాగాయి. ఇదే క్రమంలో ఆటో, రియాల్టీ స్టాక్స్ ర్యాలీని కొనసాగించాయి. చివరికి సెన్సెక్స్ 195 పాయింట్లు క్షీణించి 73,677 పాయింట్లకు చేరగా, నిఫ్టీ 49 పాయింట్లు నష్టపోయి 22,356 పాయింట్ల వద్ద నిలిచింది. ఇదే క్రమంలో నిఫ్టీ బ్యాంకు సూచి మాత్రం 125 పాయింట్ల పురోగతితో పాజిటివ్ క్లోజ్ నమోదు చేయగా, నిఫ్టీ మిడ్‌క్యాప్‌సూచి స్వల్పంగా 134 పాయింట్లను కోల్పోయింది. మార్కెట్లు ముగిసే సమయానికి కీలక సూచీలు మంగళవారం తమ నష్టాలను తగ్గించుకున్నాయి. ఎన్ఎస్ఇలో టాటా మోటార్స్, ఎయిర్‌టెల్, బజాజ్ ఆటో, ఎస్‌బిఐ, ఒఎన్‌జిసి, సన్‌ఫార్మా, కోల్ ఇండియా, ఎన్‌టిపిసి, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐషర్ మోటార్స్, బిపిసిఎల్, మారుతి సుజుకి, ఇండస్ ఇండ్ బ్యాంకు, సిప్లా, టైటాన్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, అదానీ ఎంటర్ ప్రైజెస్, అపోలో హాస్పిటల్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, దివీస్ ల్యాబ్ కంపెనీల షేర్లు లాభాల్లో ముగిసాయి. ఇదేక్రమంలో బజాజ్ ఫిన్‌సర్వ్, బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, నెస్లే ఇండియా, టిసిఎస్, ఎస్‌బిఐ లైఫ్, ఎల్‌టిఐఎమ్, విప్రో, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్స్, హిందుస్థాన్ యూనిలీవర్, టెక్ మహీంద్రా, ఎల్‌టి, టాటా స్టీల్, ఐటిసి, రిలయన్స్ ఇండస్ట్రీస్, కోటాక్ మహీంద్రా బ్యాంకు, హీరో మోటార్స్, ఏసియన్ పెయింట్స్, యాక్సిస్ బ్యాంకు వంటిషేర్లు నష్టాల్లో ముగిసాయి.

# స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా ఐబిఎం..

**ముంబై, మార్చి 5:** కరోనా తర్వాత ఉద్యోగుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైంది. ఉద్యోగం ఎప్పుడు ఊడుతుందో తెలియని సందిగ్ధంలో కొనసాగుతు న్నారు. అంతర్జాతీయ దిగ్గజ సంస్థల నుంచి స్టార్టప్స్ వరకు పలు సంస్థలు సిబ్బందికి ఉద్వాసన పలికి ఖర్చులు మిగుల్చుకోవాలని చూస్తున్నాయి. తాజాగా ఐబిఎం ఓ కొత్త కాన్సెప్ట్‌తో ముందుకొచ్చింది. ఐబిఎం తీసుకున్న నిర్ణయం ఇప్పుడు ఐటి రంగంలో సంచలనంగా మారింది. భవిష్యత్తులో గొప్ప మార్పుకు ఇది నాందిగా భావిస్తున్నారు. ఉద్యోగుల తొలగింపులపై ఇష్టారీతిగా వ్యవహరించకుండా, స్వచ్ఛంద లేఆఫ్స్ దిశగా సిబ్బందిని ప్రోత్సహిసోంది. కంపెనీ ప్రకటించనున్న మరో రౌండ్ లేఆఫ్స్‌కు బాధితులను ఇదే పద్ధతిలో సెలక్ట్ చేస్తోంది. ఈ తొలగింపుల వల్ల యూరప్ ఉద్యోగులు ప్రభావితం అవుతారని తెలుస్తోంది. గతనెలలో నాలుగు త్రైమాసిక ఫలితాల సమయంలో కంపెనీ లేఆఫ్స్ ప్రకటించింది. ఇది కేవలం ఆర్థికపరమైన నిర్ణయంగానే కాకుండా వనరుల సమతుల్యతగా చూడాలని పేర్కొంది. ఐబిఎం సిఎఫ్ఒ జేమ్స్ కవనాగ్ మాట్లాడుతూ, 2024 చివరి నాటికి మూడు బిలియన్ డాలర్ల వార్షిక సేవింగ్స్ కంపెనీ లక్ష్యమని తెలిపారు. ఈ కోతల్లో 80శాతం ఎంటర్‌ప్రైజ్ ఆపరేషన్స్ అండ్ సపోర్ట్ మరియు క్యు2సి మిషన్లతో పాటు ఫైనాన్స్ అండ్ ఆపరేషన్స్ విభాగాల్లో ఉండనున్నట్లు నివేదికలు చెబుతున్నాయి. దాదాపు 50శాతం వర్క్‌ఫోర్స్ తగ్గింపు లక్ష్యంతో యూరప్ అంతటా పలు స్థాయిల్లో సిబ్బందిని ఐబిఎం నిర్ణయం ప్రభావితం చేయనుంది. తొలగింపుల విషయంలో మొదట స్వచ్ఛందంగా ముందుకొచ్చే వారిని పరిగణనలోకి తీసుకోవాలని కంపెనీ భావిస్తోంది. ఏఐ సహా హైబ్రిడ్ క్లౌడ్ విభాగాల్లో సిబ్బందిని సమలేఖనం చేసే దిశగా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు సంస్థ తెలిపింది.




# ఇకపై చాట్‌జిపిటిలో సమాధానాలూ వినొచ్చు!

**ముంబై, మార్చి 5:** ప్రముఖ కృత్రిమ మేధ చాట్‌బాట్ చాట్‌జిపిటి ప్లాట్‌ఫామ్‌లో ఓపెన్‌ఏఐ మరో ఫీచర్‌ను ప్రవేశపెట్టింది. 'రీడ్ ఏ లౌడ్' పేరిట వచ్చిన ఈ ఫీచర్ సమాధానాలను బయటకు పెద్దగా చదువుతుంది. ఫోన్ చూసి టెక్స్ట్ చదవలేని పరిస్థితిలో ఉన్నప్పుడు ఇది ఉపయోగకరంగా ఉంటుంది.వెబ్ వెర్షన్‌తో పాటు ఐఒఎస్, ఆండ్రాయిడ్ యాప్స్‌లోనూ ఇది అందుబాటులోకి వచ్చింది. 'రీడ్ ఏ లౌడ్' ఫీచర్ జిపిటి-4, జిపిటి-3.5 మోడళ్లలోనూ పనిచేస్తుంది. మొత్తం 37 భాషల్లోని టెక్స్ట్‌ను ఇది చదవగలదు. భాషను తనకు తానే గుర్తించగలుగుతుంది. మొబైల్ యాప్‌లలో టెక్స్ట్‌పై క్లిక్ చేసి పట్టుకుంటే ఆప్షన్స్‌లో 'రీడ్ ఏ లౌడ్' ఆప్షన్ కనిపిస్తుంది. దాన్ని ఎంపిక చేసుకుంటే ఫీచర్ యాక్టివేట్ అవుతుంది. వెబ్‌వెర్షన్‌లో చాట్‌జిపిటి ఇచ్చే సమాధానం కింద స్పీకర్ గుర్తు కనిపిస్తుంది. దానిపై క్లిక్ చేస్తే సరిపోతుంది. చాట్‌జిపిటి వాడుకను మరింత సులభంగా మార్చడంలో భాగంగా ఓపెన్‌ఏఐ అనేక ఫీచర్లను తీసుకొస్తోంది. ఇప్పటికే వాయిస్‌తో కమాండ్లను ఇచ్చే ఆప్షన్‌ను ప్రవేశపెట్టిన విషయం విదితమే. తాజాగా వచ్చిన 'రీడ్ ఏ లౌడ్'తో వాటిని వినవచ్చు. ఇతర ఏఐ మోడళ్లు కూడా క్రమంగా ఈ తరహా ఫీచర్లను తీసుకొస్తున్నాయి.



# ప్లాటినం ఇండస్ట్రీస్ లిస్టింగ్ భేష్

**ముంబై, మార్చి 5:** బిఎస్ఇలో కంపెనీ షేర్లు బలమైన ఆరంభాన్ని నమోదు చేశాయి. ఈ క్రమంలో ఒక్కో షేర్ 33శాతం కంటే ఎక్కువ ప్రీమియంరేటు రూ.228 వద్ద జాబితా అయ్యి మొదటి రోజే పెట్టుబడిదారులకు సూపర్ లాభాలను అందించింది. అలాగే ఎన్ఎస్ఇలో 31 శాతం కంటే ఎక్కువ ప్రీమియంతో రూ.225 వద్ద జాబితా చేయపడ్డాయి. ఇష్యూ సమయంలో కంపెనీ దరఖాస్తుదారులకు షేర్లను గరిష్ట ప్రైస్ బ్యాండ్ ధర రూ.171 వద్ద విక్రయించింది. మార్కెట్‌లో అద్భుతమైన లిస్టింగ్ తర్వాత ప్లాటినం ఇండస్ట్రీస్ షేర్లలో మరింత పెరుగుదల కనిపించింది. లిస్టింగ్ తర్వాత బిఎస్ఇలో షేర్లు 3శాతం కంటే ఎక్కువ పెరిగి రూ.237కి చేరుకున్నాయి. ఎన్ఎస్ఇలో కూడా 3శాతం కంటే ఎక్కువ పెరుగుదలతో రూ.233 వద్ద కొనసాగుతున్నాయి. ఇన్వెస్టర్ల కోసం లాట్ పరిమాణాన్ని కంపెనీ 87షేర్లుగా నిర్ణయించింది. ఈ క్రమంలో ఒక లాట్ కొనుగోలుకు వాస్తవానికి రిటైల్ పెట్టుబడిదారులు ఏకంగా రూ.14,877 పెట్టుబడిగా పెట్టారు. ప్లాటినం ఇండస్ట్రీస్ ఐపిఒ మొత్తం 98.99 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. కంపెనీ ఐపిఒలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 50.92 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ కేటగిరీ 141.79 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్‌కోటా 151 సార్లు సబ్‌స్క్రైబ్ చేయబడింది. ప్లాటినం ఇండస్ట్రీస్ పబ్లిక్ ఇష్యూ మొత్తం పరిమాణం 235.32 కోట్ల రూపాయలు విజయవంతంగా మంగళవారం పూర్తైంది.




Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.